# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 336 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, గురువారం 22-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




వాలంటీర్లతో జగన్ మన కొంపముంచేశారు: వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



విజయుడుపై దాడి చేయలేదు.. మేం అన్నదమ్ముల్లా ఉంటాం: ఎంపీ మల్లు రవి

## జెరా గ్లోబల్ సీఈఓ యుకియో కానితో మంత్రి లోకేశ్ భేటీ



❖మంత్రి లోకేష్ దావోస్ లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. పెట్టుబడులే లక్ష్యంగా లోకేష్ పర్యటన కొనసాగుతోంది.

❖తాజాగా జపాన్ కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈఓ యుకియో కానితో లోకేష్ భేటీ అయ్యారు. మిగతా 2లో

కూటమి ప్రభుత్వ వ్యాపార వేగం కళ్లారా చూడాలని సూచన

దావోస్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడో రోజు పర్యటన అత్యంత బిజీగా సాగింది.

ఆయన జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా చిట్‌చాట్ నిర్వహించారు.

ఏపీ అభివృద్ధిపై తన దార్శనికతను పంచుకుంటూ, పెట్టుబడిదారులకు ఆహ్వానం పలికారు.

నాయకత్వంలో చిత్తశుద్ధి, నిరంతర కృషి ఉంటే ఏదైనా సాధ్యమని చంద్రబాబు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రదేశమని సీఎం చంద్రబాబు అన్నారు.

తమ ప్రభుత్వం పరిశ్రమల ఫ్రెండ్లీ' విధానాలను అవలంభిస్తోందని, పారిశ్రామికవేత్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేస్తున్నామని అన్నారు.

గత కొద్ది నెలల్లోనే రాష్ట్రానికి రూ.లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు.

పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను మించిన

# గమ్యస్థానం లేదు

పరిశ్రమల ఫ్రెండ్లీ గవర్నమెంట్ మాది

దావోస్ లో చంద్రబాబు టీమ్ బిజీ బిజీ

ఒక్కసారి ఏపీకి వచ్చి చూడాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు




దావోస్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడో రోజు పర్యటన అత్యంత బిజీగా సాగింది. ఆయన జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

## క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారు



▶▶సంక్రాంతి పండుగను అడ్డంపెట్టుకుని విచ్చలవిడిగా వ్యవహరించారన్న కల్యాణి

▶▶మహిళలు బట్టలు విప్పి నాట్యాలు చేయాలంటూ కూటమి నేతలు బూతులు మాట్లాడారని ఆరోపణ

▶▶ప్రభుత్వం ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని మండిపాటు మిగతా 2లో

## ఇరాన్ నామరూపాలు లేకుండా చేస్తా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న వైరం మరోసారి పతాక స్థాయికి చేరింది.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న వైరం మరోసారి పతాక స్థాయికి చేరింది. తన ప్రాణాలకు ముప్పు తలపెట్టాలని చూస్తే ఇరాన్ ను మిగతా 2లో

## నాసా నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సునీతా విలి

భారత సంతతికి చెందిన ప్రసిద్ధ అంతరిక్ష యాత్రికురాలు సునీతా విలియమ్స్ నాసా నుండి రిటైర్ అవ్వడం ద్వారా అంతరిక్ష విజ్ఞానంలో ఒక చారిత్రక అధ్యాయం ముగిసింది.



భారత సంతతికి చెందిన ప్రసిద్ధ అంతరిక్ష యాత్రికురాలు సునీతా విలియమ్స్ నాసా నుండి రిటైర్ అవ్వడం ద్వారా అంతరిక్ష విజ్ఞానంలో ఒక చారిత్రక అధ్యాయం ముగిసింది. మిగతా 2లో

## అమెరికా చరిత్రలోనే అత్యంత అవినీతిపరుడైన అధ్యక్షుడు

రౌడీలా ప్రవర్తిస్తున్నాడంటూ ట్రంప్ పై మండిపడ్డ యూకే ఎంపీ

బహుమతులు ఇస్తూ పొగుడుతుంటే ఆయన అహం శాంతిస్తుందని ఎద్దేవా




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై యూకే పార్లమెంట్ సభ్యుడు ఎడ్ డేవీ తీవ్రంగా మండిపడ్డారు. మిగతా 2లో

## హరీష్ ఫోనే వాడలేదు.. విచారణ ఏంటి?



❄తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

❄ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో ఇంకెన్నాళ్లీ డ్రామాలు అంటూ ప్రశ్నించారు.

❄కర్ర విరగదు.. పాము చావదన్నట్లుగా ఫోన్ ట్యాపింగ్ కేసు సాగుతోందని ఎద్దేవా చేశారు.

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో ఇంకెన్నాళ్లీ డ్రామాలు మిగతా 2లో

కాలుష్య రహితం.. పర్యావరణ హితం

దేశంలోనే తొలి నెట్ జీరో

గ్రీన్ ఫీల్డ్ నగరంగా ఫ్యూచర్ సిటీ

దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు

ఇప్పటికే మరుబెని, సెమ్ కార్ప్‌ల భాగస్వామ్యం

యూఏఈ మంత్రికి వివరించిన సీఎం..

కలిసి పనిచేస్తామన్న అల్‌మార్రీ

పలు సంస్థల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి భేటీ

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీపై సౌదీ సంస్థ 'ఎక్స్‌పర్టైజ్' ఆసక్తి

ఏఐ రంగంలో తెలంగాణతో రాయల్ ఫిలిప్స్ భాగస్వామ్యం

వివిధ రంగాల్లో కలిసి పనిచేసేందుకు గూగుల్ సంసిద్ధత

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది."తెలంగాణ రైజింగ్ 2047" విజన్‌తో అగ్రరాజ్యాల ప్రతినిధులు, అంతర్జాతీయ సంస్థల సీఈఓలతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. గూగుల్ నుంచి యూఏఈ ప్రభుత్వం వరకు అందరి చూపు ఇప్పుడు తెలంగాణ వైపే ఉంది.

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

# మార్చడమే లక్ష్యం

యూఏఈ ప్రభుత్వం: భారత్ 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణంలో పెట్టుబడులు.

రాయల్ ఫిలిప్స్: హైదరాబాద్ ఏఐ సిటీలో 'నాలెడ్జ్ హబ్' ఏర్పాటు.

ఎక్స్‌పర్ టైజ్ (Expertise): స్కిల్ యూనివర్సిటీతో చేతులు కలిపిన సౌదీ దిగ్గజం.

యూనీలీవర్ (Unilever): గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖత.

గూగుల్ (Google): సైబర్ సెక్యూరిటీ, అగ్రికల్చర్, క్లైమేట్ చేంజ్ రంగాల్లో భాగస్వామ్యం. యూఏఈ ప్రభుత్వం: భారత్ 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణంలో పెట్టుబడులు. రాయల్ ఫిలిప్స్: హైదరాబాద్ ఏఐ సిటీలో 'నాలెడ్జ్ హబ్' ఏర్పాటు. ఎక్స్‌పర్ టైజ్ (Expertise): స్కిల్ యూనివర్సిటీతో చేతులు కలిపిన



సౌదీ దిగ్గజం. మిగతా 2లో

## ఎంఐఎం పార్టీ ఎట్టిపరిస్థితుల్లో బీజేపీ పార్టీతో పొత్తు పెట్టుకోదు



⌘ఇటీవల మహారాష్ట్రలో ఓ మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్థానం కోసం బీజేపీ, ఎంఐఎం పార్టీలు కలవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

⌘సముద్రం లోని రెండు చివరలు ఎప్పటికీ కలవవు అని తెలిపారు.

⌘కొద్దిరోజుల క్రితం మహారాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం జరిగింది.

ఇటీవల మహారాష్ట్రలో ఓ మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్థానం కోసం బీజేపీ, ఎంఐఎం పార్టీలు కలవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. అయితే ఆ ఘటనపై తాజాగా అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఎంఐఎం పార్టీ ఎట్టిపరిస్థితుల్లో బీజేపీ పార్టీతో మిగతా 2లో

## ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపే చూస్తున్నారు.
# కేడర్ అంతా.. తప్పనిసరిగా ప్రజల్లో ఉండాలి

వస్తున్నా.. ఇకపై ప్రజల్లోనే ఉంటా...

ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర

ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఏలూరు నియోజకవర్గ పార్టీ కేడర్ తో సమావేశం అయ్యారు

ఈ సమావేశంలో జగన్ సంచలన ప్రకటన చేశారు.ఇక నుండి ప్రతివారం ఒక్కో నియోజకవర్గంలో కార్యకర్తలతో భేటీ అవుతానని చెప్పారు.



ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఏలూరు నియోజకవర్గ పార్టీ కేడర్ తో సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో జగన్ సంచలన ప్రకటన చేశారు.ఇక నుండి ప్రతివారం ఒక్కో నియోజకవర్గంలో కార్యకర్తలతో మిగతా 2లో

## గవర్నర్ల కోసం ప్రత్యేక చట్టాలేవి లేవు: స్టాలిన్



తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, డీఎంకే ప్రభుత్వం మధ్య మరోసారి వైరం ముదిరిన సంగతి తెలిసిందే.

ఉదయం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తనను అవమానించారని అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేసిన సంగతి తెలిసిందే

తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, డీఎంకే ప్రభుత్వం మధ్య మరోసారి మిగతా 2లో

## సభకు రాని సభ్యులు
# వేతనాలు తీసుకుంటున్నారు

'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాలి

స్పీకర్ల మహాసభలో అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు

సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదు

సభకు రాని సభ్యులు వేతనాలు.. జీత భత్యాలు తీసుకుంటున్నారని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు



సభకు రాని సభ్యులు వేతనాలు.. జీత భత్యాలు తీసుకుంటున్నారని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ఉత్తరప్రదేశ్ లో జరుగుతున్న మిగతా 2లో

అఖండ భూమి

గురువారం 22-01-2026

## ఇరాన్ నామరూపాలు లేకుండా చేస్తా

భూస్థాపితం చేస్తానంటూ ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు.ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో డొనాల్డ్ ట్రంప్ తనపై జరుగుతున్న హత్యాయత్నపు కుట్రల గురించి మాట్లాడుతూ ఇరాన్ పై విరుచుకుపడ్డారు. "ఒకవేళ ఇరాన్ నన్ను చంపడానికి ప్రయత్నిస్తే, నేను ఈ భూమిపై ఇరాన్ అనే దేశం పేరు లేకుండా తుడిచేస్తాను" అని ట్రంప్ హెచ్చరించారు. తన హత్యకు ఇరాన్ గనుక కుట్ర పన్నితే, ఆ దేశం ఎదుర్కోబోయే విధ్వంసాన్ని ఎవరూ ఊహించలేరని ఆయన స్పష్టం చేశారు.కొన్ని రోజుల క్రితం ఇరాన్ ప్రభుత్వ అధికారిక మీడియా నేరుగా ట్రంప్‌ను టార్గెట్ చేస్తూ ఒక సందేశాన్ని ప్రసారం చేసింది. 2024లో ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం ఫోటోను చూపిస్తూ, "ఈసారి లక్ష్యం తప్పదు.. బుల్లెట్ నేరుగా తల లోపలికి దూసుకుపోతుంది" అనే హెచ్చరికను ఇరాన్ మీడియా పంపించింది. భవిష్యత్తులో ట్రంప్‌పై ఇరాన్ మళ్లీ దాడి చేసే అవకాశం ఉందని అమెరికా నిఘా సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ప్రదర్శనకారులను ఉరిశిక్షలు వేయబోమని ఇరాన్ ప్రభుత్వం హామీ ఇవ్వడంతో, ఆ దేశంపై సైనిక దాడి చేసే ప్లాన్‌ను ట్రంప్ ప్రస్తుతానికి వాయిదా వేశారు. అయితే తాజా హెచ్చరికలతో పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చినట్లు కనిపిస్తున్నాయి.అమెరికా తన దేశంలో అధికార మార్పిడి కోసం ప్రయత్నిస్తోందని ఇరాన్ బలంగా నమ్ముతోంది. ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీపై అమెరికా దాడికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని ఇరాన్ ఆర్మీ హెచ్చరించింది. ఇరాన్ సైనిక ప్రతినిధి జనరల్ అబోల్ ఫజల్ శేఖర్చి మాట్లాడుతూ.. "ఖమేనీపై దాడికి ప్రయత్నిస్తే ట్రంప్ చేతులు నరికేస్తాం, అమెరికాపై యుద్ధం ప్రకటిస్తాం" అని ప్రతిజ్ఞ చేశారు.

## నాసా నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సునీతా విలియమ్స్

దాదాపు 27 సంవత్సరాల పాటు అమెరికాకు చెందిన పరిశోధనా సంస్థ నాసాలో పనిచేసిన తరువాత, ఆమె అంతరిక్ష కెరీర్ ముగించారు. ఈ కీలక నిర్ణయం తరువాత, నాసాలో పనిచేస్తున్న సమయంలో ఆమెకు ఎంత జీతం వచ్చేది, పదవీ విరమణ తరువాత ఎంత పెన్షన్ వస్తుంది. నాసా నుండి ఆమెకు ఎలాంటి సౌకర్యాలు లభిస్తాయో తెలుసుకునేందుకు అందరికీ ఆసక్తి ఉంటుంది.సునీతా విలియమ్స్ నాసాలో అత్యంత అనుభవజ్ఞులైన వ్యోమగాములలో ఒకరిగా పరిగణిస్తారు. ఆమె అనేకసార్లు ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ ను సందర్శించారు. ఎక్కువ కాలం అంతరిక్షంలో ఉంటూ ముఖ్యమైన పరిశోధనలు, సాంకేతిక బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల, ఆమె ఈ సహచర వ్యోమగామితో ఒకరితో కలిసి మిషన్ పై వెళ్లారు. ఇది సాంకేతిక కారణాల వల్ల నిర్ణీత సమయం కంటే చాలా ఎక్కువ కాలం కొనసాగింది. ఈ సమయంలో ఆమె దాదాపు 9 నెలల పాటు [illegible] లో ఉండవలసి వచ్చింది. ఇది ఆమె కెరీర్ లో అత్యంత సవాలుగా, గుర్తుండిపోయే మిషన్లలో ఒకటిగా చెప్పవచ్చు.

## అమెరికా చరిత్రలోనే అత్యంత అవినీతిపరుడైన అధ్యక్షుడు

గ్రీన్ లాండ్ విషయంలో ట్రంప్ వైఖరిని తప్పుబడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'ట్రంప్.. అమెరికా అధ్యక్షుడిలా కాదు అంతర్జాతీయ రౌడీలా, గ్యాంగ్ స్టర్ లా ప్రవర్తిస్తున్నారు. తాను కోరుకున్నది ఏదైనా సరే బలప్రయోగంతో లాక్కోవాలని చూస్తున్నారు. అమెరికా చరిత్రలోనే ట్రంప్ అత్యంత అవినీతిపరుడైన అధ్యక్షుడు' అంటూ యూకే పార్లమెంట్ లో వ్యాఖ్యానించారు.ట్రంప్ అహాన్ని శాంతింపజేయాలంటే ముందుగా ఆయనకు ఖరీదైన బహుమతులు ఇవ్వాలని, ఎంతసేపూ ఆయనను పొగడాలని అన్నారు. ప్రపంచంలో అందరూ తనను పొగడాలని భావిస్తున్నాడంటూ ఎద్దేవా చేశారు. ప్రైవేట్ జెట్ ల వంటి ఖరీదైన కానుకలిస్తూ, ఆయన క్రిప్టో ఖాతాలో బిలియన్ల కొద్దీ పెట్టుబడులు పెడితే ట్రంప్ సానుకూలంగా ఉంటారని విమర్శించారు.

## హరీష్ ఫోనే వాడలేదు.. విచారణ ఏంటి?

అంటూ ప్రశ్నించారు. కర్ర విరగదు.. పాము చావదన్నట్లుగా ఫోన్ ట్యాపింగ్ కేసు సాగుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను వెంటనే అరెస్ట్ చేయాలి అని సవాల్ విసిరారు.కేంద్రమంత్రి బండి సంజయ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'ఢిల్లీకి, ఫాంహౌస్‌కు మధ్య ఇంకా డీల్ కుదరలేదా?.. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులైన తండ్రీ కొడుకులను ఎందుకు విచారించడం లేదు. దీనికి కారకులైన ఒక్క నాయకుడినైనా అరెస్ట్ చేశారా?. తన ఫోన్ కూడా ట్యాప్ చేశారంటూ హరీష్ రావు గతంలో చెప్పారు కదా?. చాలా రోజులు హరీష్ రావు ఫోన్ కూడా మాట్లాడని విషయం మీకు తెలియదా?. కర్ర విరగదు.. పాము చావదన్నట్లుగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు. రెండేళ్లుగా సాగుతున్న విచారణలో కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేకపోయారు.కేసీఆర్ సర్కార్ మాదిరిగానే ప్రజా సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకు ఫోన్ ట్యాపింగ్ కేసును వాడుకుంటున్నారు.

## ఎంఐఎం పార్టీ ఎట్టిపరిస్థితుల్లో బీజేపీ పార్టీతో పొత్తు పెట్టుకోదు

పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. సముద్రం లోని రెండు దీవులు ఎప్పటికీ కలవవు అని తెలిపారు.కొద్దిరోజుల క్రితం మహారాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం జరిగింది. అక్కడి అకోట్ మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం కోసం బద్ధశత్రువులైన బీజేపీ, ఎంఐఎం పార్టీలు పొత్తుపెట్టుకున్నాయి. అధికారం కోసం ఉప్పునిప్పులా ఉన్న రెండు పార్టీలు కలవడమేంటని ముక్కున వేలేసుకున్నారు. అయితే దీనిని ఆరాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఖండించారు. అది తనకు తెలియకుండా జరిగిందని అలా పొత్తు పెట్టుకున్న నాయకులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.తాజాగా ఈ అంశంపై అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. "అకోట్‌లో ఎంఐఎం కార్పొరేటర్లు బుద్ధిగా గెలిచారు.

## జెరా గ్లోబల్ సీఈఓ యుకియో కానితో మంత్రి లోకేశ్ భేటీ

మంత్రి లోకేష్ దావోస్ లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. పెట్టుబడులే లక్ష్యంగా లోకేష్ పర్యటన కొనసాగుతోంది. తాజాగా జపాన్ కు చెందిన ప్రముఖ రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈఓ యుకియో కానితో లోకేష్ భేటీ అయ్యారు.గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని యుకియో కానిని కోరారు. జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లో-కార్బన్ అమ్మోనియా సరఫరాకు రాష్ట్రంలోని మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకుని సమీపంలోని గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని అడిగారు. అంతే కాకుండా ఆరెంజవతీతీంజుడ్ సంస్థతోనూ లోకేష్ చర్చలు జరిపారు. దీంతో విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్ 1 బీచ్ పార్క్ లో జీసీసీ పార్క్ అభివృద్ధి చేయడానికి, లాజిస్టిక్ పార్కును అభివృద్ధి చేయడానికి రాబోయే ఐదేళ్లలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆరెంజవతీతీంజుడ్ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించింది.

## క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మండిపడ్డారు. సంక్రాంతి పండుగను అడ్డుపెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా కోడి పందాలు, క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. ఇది పాలనా వైఫల్యానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. మహిళల బట్టలు విప్పి నాట్యాలు చేయాలంటూ కూటమి నేతలు బాహాటంగా మాట్లాడుతున్నా, వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని హోంమంత్రి అనితను ప్రశ్నించారు. సదరోత్పపై నిందితులను ఉరితీసే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు.కూటమి నేతలకు ఒక న్యాయం, వైసీపీ నేతలకు మరో న్యాయం అంటూ వరుదు కల్యాణి నిలదీశారు. కూటమి పాలన అంటే క్యాసినో పాలనగా మారిపోయిందని, రికార్డింగ్ డ్యాన్సులకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు.

## వాలంటీర్లతో జగన్ మన కొంపముంచేశారు: వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

వాలంటీర్ల వ్యవస్థ వల్లని కర్నూలు జిల్లా మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వ్యాఖ్యానించారు.ఈసారి వైసీపీ అధికారంలోకి వస్తే వాలంటీర్లను తీసుకోమని ఆయన స్పష్టం చేశారు. జగన్ వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి తమ కొంప ముంచారని ఆయన ఆరోపించారు. వాలంటీర్ల వల్లే తాము ప్రజలకు దగ్గరకాలేకపోయామన్నారు. ప్రజలకు సరైన న్యాయం చేయలేకపోయామని చెప్పారు.వాలంటీర్ల వ్యవస్థను పక్కన పెడితే తప్ప పార్టీ నేతలు, కార్యకర్తలకు న్యాయం జరగదన్నారు. నేతలు, కార్యకర్తలు ఉంటే పార్టీ ఉంటుందని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థ లేకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండోసారి కూడా అధికారంలోకి వచ్చేదని బాలనాగిరెడ్డి పేర్కొన్నారు.

## విజయుడుపై దాడి చేయలేదు.. మేం అన్నదమ్ముల్లా ఉంటాం: ఎంపీ మల్లు రవి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడుపై దాడి చేసినట్టు వస్తున్న వార్తలపై ఎంపీ మల్లు రవి స్పందించారు. అలంపూర్ లో కొన్ని శంకుస్థాపనలు జరిగే సమయంలో తాను, ఎమ్మెల్యే విజయుడు కలిసి కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు.ఎస్పీఎం ద్వారా ఓ ఐదు గ్రామాలను దత్తత తీసుకుని ఆ గ్రామాల్లోని స్కూళ్లలో సైన్స్ ల్యాబ్స్, ఫ్రీ ఆర్మీ ట్రైనింగ్, ఆడపిల్లలకు సైకిళ్లు అందించామని అన్నారు. తామిద్దరం కలిసి ఆ కార్యక్రమాలను ఉదయం 11గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించామన్నారు. తాము అలంపూర్ లో తిరిగేటప్పుడు కానీ బయట కానీ అన్నదమ్ముల్లా ఉంటున్నామన్నారు. తామిద్దరం కూడా షెడ్యూల్ కులాల నుండి గెలిచామని అని చెప్పారు.తాను కాంగ్రెస్ నుండి గెలిస్తే, విజయుడు బీఆర్ఎస్ నుండి గెలిచారన్నారు. ప్రజాస్వామ్యంలో ఒకే పార్టీ నుండి గెలవాలని లేదన్నారు. ప్రజలు ఎవరిని గెలిపిస్తే వాళ్లు గెలుస్తారని చెప్పారు. తాను ఏ కార్యక్రమానికి వెళ్లి విజయుడు కూడా వస్తాడని చెప్పారు.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం

యూనీలీవర్ **(Unilever)**: గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖత.

ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి యూఏఈ దసరా!

భారతదేశంలోనే మొట్టమొదటి నెట్-జీరో గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ప్రభుత్వం నిర్మిస్తున్న లిలి'ఫ్యూచర్ సిటీ'లిలిపై యూఏఈ ప్రభుత్వం ప్రత్యేక ఆసక్తి కనబరిచింది.జాయింట్ టాస్క్ ఫోర్స్: యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రి సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

లక్ష్యం: 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

గూగుల్‌తో సరికొత్త ప్రస్థానం

గూగుల్ ఏషియా పసిఫిక్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో జరిగిన సమావేశం అత్యంత కీలకంగా సాగింది.

ట్రాఫిక్ కంట్రోల్, సైబర్ సెక్యూరిటీ, అగ్రికల్చర్‌లో ఏఐ వినియోగంపై గూగుల్ తెలంగాణకు పూర్తి సహకారం అందించనుంది.

హైదరాబాద్?లో గూగుల్ తన తొలి స్టార్టప్ హబ్?ను ఏర్పాటు చేయడం పట్ల సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

స్కిల్ యూనివర్సిటీకి 'సౌదీ' అండ

సౌదీ అరేబియాకు చెందిన పారిశ్రామిక దిగ్గజం 'ఎక్స్‌పర్ టైజ్' యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది.

ఉద్యోగ అవకాశాలు: ఏటా సుమారు 5,000 మంది నైపుణ్యం కలిగిన యువతను రిక్రూట్ చేసుకుంటామని ఆ సంస్థ సీఈఓ మహమ్మద్ ఆసిఫ్ హామీ ఇచ్చారు.

పెట్రోకెమికల్స్, స్టీల్, పవర్ రంగాల్లో శిక్షణ ఇచ్చి గ్లోబల్ లెవల్‌లో యువతకు ఉద్యోగాలు కల్పించడమే ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశం.

హెల్త్ టెక్ హబ్‌గా హైదరాబాద్.. ఫిలిప్స్ రాక!

ప్రముఖ హెల్త్ టెక్ కంపెనీ రాయల్ ఫిలిప్స్ హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది.

లైఫ్ సైన్సెస్ పాలసీ: తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 'నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-30' పెట్టుబడిదారులను విశేషంగా ఆకర్షిస్తోంది.

2030 నాటికి 250 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీని నిర్మించే దిశగా ఈ అడుగులు పడుతున్నాయి.

దేశంలోనే తొలి కాలుష్య రహిత, పర్యావరణ హిత (నెట్ జీరో గ్రీన్‌ఫీల్డ్) స్మార్ట్ సిటీగా తెలంగాణలో రూపుదిద్దుకోనున్న 'భారత్? ఫ్యూచర్? సిటీ' అభివృద్ధి ప్రాజెక్టు ప్రత్యేకతలను దావోస్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. 30 వేల ఎకరాల్లో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే మరుబెని, సెమ్ కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వామ్యం కావడం గురించి తెలియజేయడంతో పాటు, రిలయన్స్ గ్రూప్ (వంతారా) ఏర్పాటు చేస్తున్న జంతు ప్రదర్శనశాల ప్రత్యేకతలను వివరించారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం తొలిరోజు వరుస భేటీలు నిర్వహించింది. అంతర్జాతీయంగా పేరొందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులతో రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మరోవైపు యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతో కూడా ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఫ్యూచర్ సిటీ గురించి చెప్పారు. ఈ భేటీల్లో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను సీఎం ఈ సందర్భంగా వివరించారు.

ఫ్యూచర్ సిటీపై యూఏఈ ఆసక్తి

భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో తెలంగాణతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్? తెలిపారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుకు తమ ప్రభుత్వం ఆసక్తితో ఉందన్నారు. ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు రెండు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్ కఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్‌తో తెలంగాణ కలిసి పనిచేసి గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యంపై సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్‌పరైచవతీతీచటజ్' ఆసక్తి చూపింది.

# పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను మించిన గమ్యస్థానం లేదు

ఏపీ అభివృద్ధిపై తన దార్శనికతను పంచుకుంటూ, పెట్టుబడిదారులకు ఆహ్వానం పలికారు. నాయకత్వంలో చిత్తశుద్ధి, నిరంతర కృషి ఉంటే ఏదైనా సాధ్యమని చంద్రబాబు అన్నారు. అంకితభావంతో పనిచేస్తే అసాధ్యమైనది ఏదీ లేదని పేర్కొన్నారు. మన ఆలోచనలు గొప్పగా ఉన్నప్పుడే ఫలితాలు కూడా అదే స్థాయిలో ఉంటాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో తాము అనుసరిస్తున్న వేగవంతమైన నిర్ణయాలు, పారదర్శకతను సీఎం చంద్రబాబు వివరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రదేశమని సీఎం చంద్రబాబు అన్నారు. తమ ప్రభుత్వం పరిశ్రమల ఫ్రెండ్లీ' విధానాలను అవలంభిస్తోందని, పారిశ్రామికవేత్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేస్తున్నామని అన్నారు. గత కొద్ది నెలల్లోనే రాష్ట్రానికి రూ.లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. ఇక నూతనంగా నిర్మించబోయే రాజధాని అమరావతి నిర్మాణంపై చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమరావతిని కేవలం ఒక నగరంలా కాకుండా, ప్రపంచం గర్వించేలా అద్భుతమైన ప్రణాళికతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూనే, పచ్చదనం, నీటి వనరుల కలయికతో 'గ్రీన్-బ్లూ' సిటీ గా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అమరావతి రాబోయే తరాలకు ఒక మోడల్ సిటీగా, భవిష్యత్తు అవసరాలను తీర్చే విజ్ఞాన నగరంగా మారుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు పలు అంతర్జాతీయ సంస్థల సీఈఓలతో సమావేశమయ్యారు. ఐటీ, ఏఐ , క్వాంటం టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను వారికి వివరించారు. డ్రోన్ టెక్నాలజీ హబ్‌గా ఏపీని మార్చే దిశగా సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు.ఆంధ్రప్రదేశ్‌ను మించిన ఉత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలు స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను, పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో తాము పాటిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలను చూసిన తర్వాతే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంగళవారం సీఐఐ నిర్వహించిన "ఇండియా ఎట్ ది సెంటర్: ది జాగ్రఫీ ఆఫ్ గ్రోత్ - ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్" అనే సెషన్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కేవలం పెట్టుబడుల గమ్యస్థానం మాత్రమే కాదని, అది ఒక వ్యూహాత్మక ప్రయోజనం (స్ట్రాటజిక్ అడ్వాంటేజ్) అని పారిశ్రామిక దిగ్గజాలకు చెప్పినట్లు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. "భారత్?లోకి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో దాదాపు నాలుగో వంతు వాటాతో, మా వ్యాపార నిర్వహణ వేగం ఏపీని ఒక ప్రధాన పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టింది. దీర్ఘకాలిక వృద్ధి కోసం మాతో భాగస్వాములు కావాలని ప్రపంచ పరిశ్రమలను ఆహ్వానిస్తున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని అధికారిక విడుదల వెల్లడించింది. ఈ సెషన్?లో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఫ్యూయల్, డిజిటల్ ఇన్? ఫ్రాస్ట్రక్చ ర్, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో ఉన్న అపారమైన పెట్టుబడి అవకా శాలపై చర్చ జరిగింది.వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, పెట్టుబడి అవకాశాలను చంద్రబాబు నాయుడు విస్తృతంగా వివరిం చారు. గ్రీన్ అమ్మోనియా, గూగుల్ పెట్టుబడులు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ గురించి పారిశ్రామిక వేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, విమానా శ్రయాలు, హైవే కనెక్టివిటీ వంటి అంశాలపై తాము ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సంకీర్ణ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు. వ్యవసాయ, వైద్య రంగాల్లో డ్రోన్?లను వినియోగించ నున్నట్లు, 2026 నాటికి ఆంధ్రప్రదేశ్ నుంచి డ్రోన్ అంబులెన్స్‌ను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 1,054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, పోర్టులు, విమానాశ్రయాలే తమ బలం అని సీఎం పేర్కొన్నారు. రాబోయే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

# ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపే చూస్తున్నారు. కేడర్ అంతా.. తప్పనిసరిగా ప్రజల్లో ఉండాలి

భేటీ అవుతానని చెప్పారు. ఏడాదిన్నర తరవాత పాదయాత్ర మొదలుపెడతానని అన్నారు. దాదాపు ఏడాదిన్నర పాటు ప్రజల్లోనే ఉంటాని స్పష్టం చేశారు. మరోవైపు జగన్ పార్టీ గొడవల్లో తీవ్రగాయాలపాలై నడవలేని స్థితిలో ఉన్న తేలుకట్ట గ్రామానికి చెందిన చల్లా నాగరాజును జగన్ పరామర్శించారు.పనిచేయలేని స్థితిలో ఉన్న నాగరాజు కుటుంబం ఇబ్బంది పడుతోందని ఆయన దృష్టికి తీసుకువెళ్లగా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చాడు. అంతే కాకుండా పల్నాడు జిల్లా గురజాలనియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త సాల్మన్ మరణించగా అతడి కుటుంబం కూడా వైసీపీ కార్యాలయంలో జగన్ కు కలిసింది. వారికి సైతం అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రపై కీలక ప్రకటన చేశారు. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కూటమి పాలన ఏంటో ప్రజలకు పూర్తిగా అర్థమైంది. ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపే చూస్తున్నారు. కేడర్ అంతా.. తప్పనిసరిగా ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ఏలూరు నియోజకవర్గ కేడర్?తో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశానికి జయ ప్రకాశ్?, కారుమూరి సునీల్?, కార్యకర్తలు హాజరయ్యారు. నియోజకవర్గంలోని సమస్యలు తెలుసుకోవడంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ఆయన చర్చించి కేడర్?కు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఏ ఒక్క వర్గానికి ఏ మేలు చేయని ప్రభుత్వం ఇది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తోడుగా వైఎస్సార్‌సీపీ ఉంటుంది. విద్యార్థులు, రైతులు, యువత, అక్కచెల్లెమ్మలు ఏ వర్గానికి కష్టం వచ్చినా నిలబడుతున్నాం. జెండా పట్టుకుని వారి తరపున పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగించాలి. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రతి ఇంట్లో ఇప్పుడు అదే చర్చ జరుగుతోంది. జగన్ ఉంటే, ఎలా మేలు జరిగేదన్నది ఆలోచిస్తున్నారు. ప్రభుత్వానికి మిగిలింది ఇంకా మూడేళ్లు మాత్రమే. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతాను. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటాను.

ప్రశ్నిస్తే కేసులు పెడతారా?..

ఇక ప్రతి వారం ఒక్కో నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అవుతాను. అందులో ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలుపెడతాను. దాదాపు ఏడాదిన్నర పాటు నేను ప్రజల్లోనే, ప్రజలతోనే ఉంటాను. ఈరోజు పరిపాలన చాలా అన్యాయంగా జరుగుతోంది. రెడ్?బుక్? రాజ్యాంగంతో ఎక్కడైనా, ఎవరినైనా, ఏమైనా చేయొచ్చు అన్న కండకావరంతో వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు పాలనంతా అబద్దాలు మోసాలే.. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారు. పోలీస్? వ్యవస్థను కూడా దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చిందిజగన్ ఉన్నప్పుడే బాగుండేది, ఆయన ప్రతి నెలా బటన్? నొక్కేవాడు. చెప్పింది చేసే వాడు. మాట నిలబెట్టుకునేవాడు. అన్నీ ఇచ్చేవాడు అని ప్రజలంతా, ప్రతి ఇంట్లో అనుకుంటున్నారు. మన ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్? కష్టాలున్నా ప్రజలను ఇబ్బందిపెట్టలేదు. ఏ ఒక్క పథకం ఆపలేదు. ప్రజలకు చెప్పింది ప్రతిదీ చేసి చూపాం. మాట నిలబెట్టుకున్నాం. ప్రజలంతా అన్ని వాస్తవాలు గుర్తించారు. చంద్రబాబు మాదిరిగా అబద్ధాలు చెప్పడం, మోసాలు చేసే వారు ఉండరని అంతా గుర్తించారు. మరోవైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూల్స్? పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూల్స్, ప్రైవేటు పాఠశాలతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్? అయింది.నాడు మన హయాంలో గవర్నమెంట్? స్కూల్లో దాదాపు 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు కేవలం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు. ఇక, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎనిమిది క్వార్టర్లు పెండింగ్‌లో పెట్టారు.

# సభకు రాని సభ్యులు వేతనాలు తీసుకుంటున్నారు

అఖిలభారతీయ అసెంబ్లీ స్పీకర్ల 86వ మహాసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల పట్ల శాసనసభ జవాబుదారీతనం అనే అంశంపై స్పీకర్ ప్రసగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొందరు చట్టసభలకు ఎన్నికైన సభ్యులు అసలు సభకు రారని పేర్కొన్నారు. కానీ జీతభత్యాలు మాత్రం ఎలాంటి మొహమాటం లేకుండా తీసుకుంటారని విమర్శించారు. అటువంటి అనైతిక ప్రవర్తనను ఎలా సమర్థించగలమని ప్రశ్నించారు. అనైతిక ప్రవర్తన వల్ల ప్రజల దృష్టిలో ప్రజాప్రతినిధులు చులకన కాకుండా ఉంటారా అని అడిగారు. అటువంటి సభ్యుల వ్యవహార శైలిని నిషేధించే నిబంధనలేవీ లేవన్నారు. చట్టసభ సభ్యులకు కూడా నోవర్క్- నోపే నిబంధన తీసుకురావాలని అభిప్రాయపడ్డారు.సభకు రాని సభ్యులను రైట్ టు రీకాల్ చేసేలా చట్టాలను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏపీలో కొందరు ఎమ్మెల్యేలు ఎన్నికైనప్పటి నుంచి అసెంబ్లీకి రావట్లేదన్నారు. ఇంకొందరు ఎమ్మెల్యేలు ఒక్క చర్చలో కూడా పాల్గొనలేదని తెలిపారు. సభకు రాని సభ్యులు కూడా వేతనాలు, భత్యాలు తీసుకుంటున్నారని చెప్పారు. అటువంటి వారిని చూసినప్పుడు మనసుకు వేదన కలుగుతోందన్నారు.వైసీపీ ఎమ్మెల్యేలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి హాజరు కాని ఎమ్మెల్యేలకు 'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన స్పీకర్ల మహాసభలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల పట్ల శాసన వ్యవస్థకు ఉన్న జవాబుదారీతనం అంశంపై అయ్యన్నపాత్రుడు కీలక ప్రసంగం చేశారు.ఎమ్మెల్యేలు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులని, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం వారి ప్రాథమిక బాధ్యత అని స్పీకర్ గుర్తు చేశారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకుని పంపిన ప్రతినిధులు సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని స్పష్టంగా చెప్పారు. శాసనసభ కార్యకలాపాల్లో పాల్గొన్నప్పుడే ప్రజల సమస్యలు చర్చకు వస్తాయని అన్నారు. ఈ అంశంపై లోక్?సభ స్పీకర్?తో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అయ్యన్నపాత్రుడు కోరారు. శాసనసభ వ్యవస్థను మరింత బాధ్యతాయుతంగా మార్చాలంటే ఇలాంటి సంస్కరణలు తప్పనిసరిగా అవసరమని అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్యేల హాజరు తప్పనిసరిగా ఉండేలా 'నో వర్క్.. నో పే' విధానం అమలైతే, శాసనసభ పనితీరు మెరుగుపడుతుందని, ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని స్పీకర్ పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కవిత లేవనెత్తిన ప్రశ్నలకు, ఆమె చేసిన ఆరోపణలకు బీఆర్ఎస్ నాయకులు సమాధానం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం 30 శాతం అధిక కేటాయింపులతో టెండర్లను అప్పగించిందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టులు పొందిన వ్యక్తులు ఇప్పుడు వారికి చెడ్డవారయ్యారా అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్) పాలసీపై కూడా బీఆర్ఎస్ నాయకులు ఇలాగే ఆరోపణలు చేశారని, అసెంబ్లీలో చర్చకు అవకాశం ఇస్తే బహిష్కరించి వెళ్లిపోయారని ఆయన విమర్శించారు.తెలంగాణకు నిధుల కేటాయింపులో అన్యాయం జరుగుతోంది, కేంద్రాన్ని అడుగుదామంటే రమ్మంటే ప్రతిపక్ష నేతలెవ్వరూ ముందుకురారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.అలాంటి ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు సింగరేణిపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆరచవతీతీచస్ నేతలు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎలాంటి ఎంక్వైరీకైనా తాము సిద్ధంగా ఉన్నామని, దీనిపై విచారణ చేయాలని సీఎంను కోరుతామన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని, ఆ రెండూ కలిసే తాము సేఫ్ గా ఉంటామని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. అందుకే కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారన్నారు. తీరా సీబీఐ విచారణకు ఇస్తే.. కిషన్ రెడ్డి, హరీష్ రావు కలిసి సింగరేణి అంశాన్ని తెరపైకి తెచ్చారన్నారు.

# గవర్నర్ల కోసం ప్రత్యేక చట్టాలేవి లేవు: స్టాలిన్

వైరం ముదిరిన సంగతి తెలిసిందే. ఉదయం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తనను అవమానించారని అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ స్పందించారు. గవర్నర్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఒక రాష్ట్రానికి గవర్నర్‌గా ఉన్న వ్యక్తి అలా వ్యవహరించడం సరికాదని అన్నారు. స్టాలిన్ మాట్లాడుతూ " సభనుంచి గవర్నర్ వాకౌట్ చేయడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలకు భంగం కలిగించడమే. గవర్నర్ తన అభిప్రాయాలను పంచుకునేలా, ఏదైనా చెప్పేలా ఉండే చట్టాలేవి లేవు. వాస్తవానికి ప్రభుత్వం తీసుకునే ఏ చర్యలకైనా గవర్నర్ మద్దతు ప్రకటించాలి కాని =చీరవి అలా చేయడం లేదు" అని స్టాలిన్ అన్నారు.రాష్ట్ర గవర్నర్ ఉద్దేశపూర్వకంగానే ఇలా ప్రవర్తిస్తుని ఇటువంటి చర్యలు చేయడం వల్ల సభను అవమానపరుస్తున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. అయితే ఈ రోజు ఉదయం సభను వాకౌట్ చేసిన గవర్నర్ అనంతరం అసెంబ్లీ వెలుపల మీడియాతో మాట్లాడారు. జతీయ గీతానికి తగిన గౌరవం ఇవ్వలేదని తాను చదవాల్సిన ప్రసంగంలో అనేక తప్పులున్నాయని, తన మైక్ ఆఫ్ చేశారని ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు.అయితే గతంలోనూ తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీరు వివాదాస్పదమైంది. ప్రభుత్వం రూపొందించన ప్రసంగం కాకుండా తన స్వంత ప్రసంగాన్ని చదివారు. ఈ వివాదం అప్పట్లో దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాశంమైంది.కలిసే ఉన్నారంటూ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనే ఎందుకు విచారణ చేపట్టారని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇప్పట్లో తుది దశకు చేరుతుందని తాను అనుకోవడంలేదని ఆమె చెప్పారు. విచారణ వల్ల తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందని భావించటంలేదని కవిత అన్నారు.పొలిటికల్ పవర్ బలహీన వర్గాలకు వచ్చినప్పుడే ఆ సమాజం బాగుపడుతుందన్నారు కవిత. చాలామంది ఎన్నికల్లో పోటీచేస్తామని అడుగుతున్నారని.. కానీ జాగృతి పూర్తిస్థాయి రాజకీయ పార్టీ కాలేదని వెల్లడించారు. యువత, మహిళలు ఎక్కడ పోటీచేసినా జాగృతి మద్దతిస్తుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ నేతలు బీసీలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళుతోందని విమర్శించారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. పీవీ.నరసింహారావు పేరు ఏదో ఒక జిల్లాకు పెట్టాలని కూడా కవిత కోరారు.కొత్త జిల్లాల ఏర్పాటుతో ఉద్యోగులు, యువతకు నష్టం జరిగిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం ఓపెన్ కోటాను నాన్ లోకల్‌గా మార్చడంతో రాష్ట్ర యువతకు నష్టం జరుగుతోందని తెలిపారు. జాగృతి తరఫున అధ్యయనం చేస్తున్నామని.. జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తే నివేదిక ఇస్తామని తెలిపారు. కొత్త పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని.. జీహెచచవతీతీచంసీ ఎన్నికల నాటికి ప్రక్రియ పూర్తవుతుందో లేదో చూడాలని కవిత అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద కూడా అడ్డంకులు సృష్టించే అవకాశం లేకపోలేదని తెలిపారు. పార్టీకి ఇంకా ఏ పేరు అనుకోలేదని.. తెలంగాణ రాష్ట్ర జాగృతి సమితి అని కొందరు సూచించారన్నారు.

## మహిళలను డిజిటల్ శక్తివంతులను చెయ్యాలి



**జి.మాడుగుల. జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** మహిళలను డిజిటల్ గా శక్తివంతులను చేయడంమే ఈ-నారి యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ఏపీవో భద్రరావు తెలిపారు. జి.మాడుగులలోని వెలుగు కార్యాలయంలో ఈ--నారి శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు, సీసీలు, ఈ - నారిలు పాల్గొని శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ఏపీఓ భద్రరావు మాట్లాడుతూ, ఈ--నారి కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం మహిళలను డిజిటల్?గా శక్తివంతులను చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రుణాలు, ఆర్థిక లావాదేవీలపై ఆన్?లైన్ అవగాహన పెంపొందించడం అని తెలిపారు. మహిళలు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని తమ స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించుకోవడానికి ఈ--నారి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. శిక్షణలో భాగంగా ఈ--నారి యాప్ వినియోగ విధానం, సభ్యుల వివరాల నమోదు, లావాదేవీల నిర్వహణ, నివేదికల తయారీ వంటి అంశాలపై వివరమైన అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో మహిళలకు ఈ సమాచారం చేరవేయడంలో వీవోఏలు, సీసీలు కీలక పాత్ర పోషించాలని ఏపీఓ సూచించారు. సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని ప్రతిభ



**యర్రగొండపాలెం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ఎర్రగొండపాలెం మండల స్థాయిలో స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో నిర్వహించిన లినా ఓటు-నా భారతదేశం **(My Vote-My India)** అనే అంశంపై ఎర్రగొండపాలెం బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థినీ వి.దివ్య 2 వ స్థానం లో నిలిచిందని బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప ఒక ప్రకటనలో తెలిపారు.. విద్యార్థులలో ఓటు విలువ,దేశం పట్ల భక్తి, గౌరవం,విద్యార్థుల భాద్యతలను తెలియజేయడానికి వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు కుల్లాయప్ప తెలిపారు.. ఈ వ్యాస రచన పోటీకి మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.. మండల స్థాయిలో ద్వితీయ స్థానం లో నిలిచిన విద్యార్థినీ దివ్యకు ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారులు ఆంజినేయులు, మల్లునాయకు సర్టిఫికేట్, మెమెంటో తో సత్కరించారు..విద్యార్థిని దివ్యను బ్రిలియంట్ హైస్కూలు,ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## సంత మార్కెట్ లో రైతు బజార్ వద్దు



కోడుమూరు. కోడుమూరు పాత బస్ స్టాండ్ సమీపంలో ఉన్న సంత మార్కెట్ లో రైతు బజార్ పెట్టవద్దని పేర్కొంటూ కోడుమూరు కు చెందిన పలువురు కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న గారికి వినతి పత్రం సమర్పించారు. బుధవారం కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వారు సర్పంచును కలిసి ఈ మేరకు గ్రామ పంచాయతీ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. కోడుమూరు మండలం లో సంత మార్కెట్ తప్ప ఎక్కడ కూడా ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రైవేటు కార్యక్రమాలు, సభలు, సమావేశాలు, కోడుమూరు తిరునాల మహోత్సవాలు నిర్వహించేందుకు అనువైన స్థలము లేదని పేర్కొన్నారు. అలాంటి స్థలము ను రైతు బజార్ కు అప్పగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాబట్టి ప్రభుత్వం వేరే ఇతర ప్రాంతాన్ని రైతు బజార్ కు తీసుకోవాలని కోరారు. ఎన్నో ఏళ్ళుగా కోడుమూరు కు ఉన్న ఈ ఒక్క ప్రాంగణాన్ని రైతు బజార్ కు అప్పగిస్తే ప్రజల తరపున పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కోడుమూరు శ్రీ చౌడేశ్వరి దేవి తిరునాల క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల కమిటీ సభ్యులు నర్రా నాగేశ్వర రావు, లాయర్ ప్రభాకర్, డాక్టర్ షకీర్,ఏకాంబరం, బలరాం , దయాకర్, ఆకుల నాగరాజు, రాఘవేంద్ర, ఈరన్న, గోవింద్, వెంకటేశ్వర్లు తదితరులు వినతి పత్రం సమర్పించారు.

## తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఆహ్వానం పలికిన చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 21: అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్:** దేవాదాయ ధర్మాదాయ శాఖ తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటి కొండ గ్రామంలో వెంకటగిరి శిఖరమున వెలసి వేంచేసియున్న కలియుగ దైవం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 66వ బ్రహ్మోత్సవాల కు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను జగ్గంపేట మండలం ఇర్రిపాక శివకేశ్వర ఆలయం వద్ద ఆహ్వానం పలికిన దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, జగ్గంపేట రావులమ్మ నగర్ లో టిడిపి కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఆహ్వాన పత్రం నుంచి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన చైర్మన్ అచ్చన్న దొర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారి సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి పదం నడిపిస్తున్నామని ఆలయ పునర్నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం వారిని కోరడం జరిగిందని అన్నారు. జనవరి 23వ తేదీ శుక్రవారం నుండి జనవరి 27వ తేదీ మంగళవారం వరకు అంగరంగ వైభవంగా తంటికొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని గిరి ప్రదక్షణ, శ్రీ లక్ష్మీనరసింహ సహిత మహా సుదర్శన హోమం, చక్రస్నానం, మహా పూర్ణాహుతి, శ్రీ స్వామి వారి తెప్పోత్సవం, శ్రీ స్వామివారి గరుడ సేవ, గ్రామోత్సవం ఘనంగా నిర్వహించి బ్రహ్మోత్సవాల జరిగిన ప్రతిరోజు బదిరెడ్డి నరసయ్య దొర వెంకయ్యమ్మ దంపతులచే వారి కుమారుడు సీతారామయ్య వారి జ్ఞాపకార్థం మహా అన్నదానం నిర్వహించబడుతుందని కావున భక్తులందరూ ఈ కార్యక్రమాలను కలున్నార వీక్షించి వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలకు పాత్రులవుతారని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తంటికొండ దేవస్థానం బోర్డు సభ్యులు చింతల నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చల్ల ఉదయ బాబు నాయుడు, దేవస్థానం బోర్డు సభ్యులు సుంకర వీరమణి చంటి, దేవస్థానం గుమస్తా నారా రామారావు(చిన్న) ఆలయ అర్చకులు పణి, అన్నదానం సూపర్వైజర్ పసల వంశీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యానాదుల కులదేవత శ్రీ కోట సత్తెమ్మ తల్లి అమ్మవారి సంబరానికి రూ. 10వేలు విరాళం ఇచ్చిన డాక్టర్ చల్లా



**ఆలమూరు, జనవరి 21(అఖండ భూమి న్యూస్):**మండల కేంద్రం ఆలమూరులోని కండ్రిగ పేటలో వెలసి ఉన్న యానాదుల కులదేవత శ్రీ కోట సత్తెమ్మ తల్లి అమ్మవారి సంబరం వచ్చేనెల ఫిబ్రవరి 5 తేదీన అత్యంత ఘనంగా జరుగును. అనంతరం ఆరో తేదీన భారీ అన్న సమారాధన జరుగును. శ్రీ కోట సత్తెమ్మ తల్లి అమ్మవారి సంబరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్? చల్లా ప్రభాకర్ రావు ఆలమూరులోని వారి స్వగృహంలో రూ. 10 వేలు విరాళం యానాదుల సంఘ సభ్యులకు బుధవారం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ యానాదుల కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి శ్రీ కోట సత్తెమ్మ తల్లి అమ్మవారి సంబరం చేయడం చాలా ఆనందంగా ఉందని అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుచున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు గ్రామ మాజీ సర్పంచ్ గంధం బంగారుబాబు, యానాదుల సంఘం ప్రెసిడెంట్ ఆకుల యేసు రాజు, వైస్ ప్రెసిడెంట్ కొమరగిరి సురేష్, ట్రెజరర్ రాచూరి మరిడియ్య, సంఘ సభ్యులు గంధం శివయ్య, మర్రి సత్యనారాయణ, మర్రి ముసలయ్య, మర్రి చిన్న, గొలుసుల శివయ్య, రాచూరి కృష్ణమూర్తి, మర్రి రామ తాతయ్య, గంధం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జీడీపీ పెంచేందుకు చర్యలు తీసుకుంటాం..

**రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తాం:సంయుక్త కలెక్టర్, ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్..**



**అనంతపురం, (ఏబీ నెట్వర్క్ )జనవరి 21 (అఖండ భూమి న్యూస్):-** అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా సి.విష్ణు చరణ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా కూడా బాధ్యతలను స్వీకరించారు. బుధవారం జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్, ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ నుంచి నూతన సంయుక్త కలెక్టర్ గా, ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా సి.విష్ణు చరణ్ బాధ్యతలు స్వీకరించారు.- ఈ సందర్భంగా మీడియాతో నూతన జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ తాను 2019 బ్యాచ్ ఐఏఎస్ ఆఫీసర్? అని, తాజాగా జరిగిన బదిలీలలో భాగంగా అనంతపురం జిల్లాకి జాయింట్ కలెక్టర్?గా నియమించడం జరిగిందన్నారు. దీనికంటే ముందు తాను చిత్తూరు జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేశానని, తరువాత వెస్ట్ గోదావరి జిల్లాలో నర్సాపురం సబ్ డివిజన్?కి సబ్ కలెక్టర్?గా, ఐటిడిఏ పార్వతీపురం ప్రాజెక్ట్ అధికారిగా పని చేశానన్నారు. అనంతరం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్?గా పని చేశానని, తదనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ సెక్రటరీ కూడా పని చేశానని తెలిపారు. ఈరోజు అనంతపురం జిల్లాకి జాయింట్ కలెక్టర్?గా బాధ్యతలు తీసుకున్నానన్నారు. ప్రతి మూడు నెలలకి ఒకసారి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కలెక్టర్స్ కాన్ఫరెన్స్ పెడుతున్నారని, ప్రతి జిల్లా అభివృద్ధికి కావలసిన అంశాలపై, ఉన్నాయనీ, పురోగతిపై వివరించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జీడిపి పెంచడం అన్నది ప్రతి జిల్లాకి సీయం గారు చాలా ప్రత్యేకంగా తీసుకున్న ఒక అంశం అన్నారు. ఏ విధంగా అయితే మన జిల్లాకి జీడిపి పెంచగలమో దాని ప్రకారం అన్ని సెక్టర్స్ లో కూడా.. ప్రైమరీ, సెకండరీ, అన్ని సెక్టర్స్ లో కూడా ఏ విధంగా అయితే మనం పెంచగలమో అవన్నీ కూడా ప్రయత్నిస్తామన్నారు. రెవెన్యూ సమస్యలు అన్నవి ఎప్పుడూ వస్తూనే ఉంటాయని, ఏదైతే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో అవన్నీ కూడా త్వరితగతిన పిజిఆర్?ఎస్ లో వచ్చిన గ్రీవెన్స్ కానీ, రెగ్యులర్?గా వస్తున్న గ్రీవెన్స్ కానీ ఏవైనా సరే నిబంధనల ప్రకారం అన్ని కూడా పరిష్కారం చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రతి పిజిఆర్?ఎస్ లో, రాష్ట్ర స్థాయిలో ఒక 70 నుంచి 80 శాతం గ్రీవెన్స్ అన్నీ కూడా రెవెన్యూ పైన వస్తున్నాయని చెప్పడం జరిగిందని, మన జిల్లాలో పరిస్థితి ఏంటనేది ఒకసారి సమీక్ష చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారం చేయగలమో అప్పుడే చాలా వరకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రీవెన్స్?ని కూడా చాలా జాగ్రత్తగా నిబంధనల ప్రకారం పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ డ్యూటీ చార్ట్ ఉంటుంది, ప్రతి ఒక్కరు చేయవలసిన పనులు ఉంటాయని, ఎవరి పనులు వాళ్ళు సక్రమంగా చేస్తూ ఉంటే సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి ఒక్కరిని మోటివేట్ చేస్తూ, స్ఫూర్తిని ఇస్తూ వాళ్ళకి ఏదైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేస్తామన్నారు. అంతకుముందు కలెక్టరేట్ కు చేరుకున్న నూతన సంయుక్త కలెక్టర్ సి.విష్ణు చరణ్ గారికి డిఆర? ఎ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు యోగేశ్వరి దేవి, రియాజుద్దీన్, వసంతలత, ఎండోమెంట్ ఏసీ మల్లికార్జున ప్రసాద్, తదితరులు పూలమొక్కలు అందించి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ కేశవ నాయుడు, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఎస్డీసి ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, డిఎస? వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, నాగరాజు, ల్యాండ్ రిఫామ్స్ స్పెషల్ తహసీల్దార్ వేణుగోపాల్, కలెక్టరేట్ అధికారులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి.శబరి రైల్వే పనుల ప్రతిపాధనలను ఆమోదించండి

**దక్షిణ మధ్య రైల్వే జోనల్ యూజర్స్ కన్స్ ల్టేటివ్ కమిటీ మెంబర్.... ఎ.వెంకటరంగయ్య.**



**నందికొట్కూరు జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు - గుంతకల్లు మధ్య రైల్వే మార్గం డబ్లింగ్, విద్యుదీకరణ పనులు, నల్లమల అరణ్యంలోని దిగువమెట్ట వద్ద నూతన స్వరంగం ( బొగధ) నిర్మాణం పనులను రియర్ విండో బోగి ద్వారా బుధవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజీవ్ కుమార్ శ్రీ వాత్సవ్, గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ సుధీష్ణసేన్ తదితర రైల్వే అన్ని విభాగాల ఉన్నతాధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా బుధవారం ఉదయం నంద్యాల రైల్వే స్టేషన్ తనిఖీ చేస్తున్న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజీవ్ కుమార్ శ్రీవాత్సవ్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా రైల్వే పనులు ప్రతిపాధనల వినతి పత్రాన్ని జోనల్ రైల్వే యూజర్స్ కన్స్ ల్టేటివ్ మెంబర్ ఎ. వెంకటరంగయ్య అందజేశారు. సందర్భంగా జెడ్ ఆర్ సి సి మెంబర్ ఎ. వెంకటరంగయ్య మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ పరిధిలోని రైల్వే ప్రయాణీకుల సౌకర్యాలు, రైలు సేవలను మెరుగుపరచడానికి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా తాను మీకు ప్రతిపాదనలు అందజేస్తున్నాం అన్నారు. గుంతకల్లు - విజయవాడ మధ్య పగటిపూట ఇంటర్?సిటీ ఎక్స్?ప్రెస్ ప్రతిపాదన చేస్తున్నామని, ప్రస్తుతం గుంతకల్లు, నంద్యాల నుంచి విజయవాడకు పగటిపూట రైళ్లు లేవనీ, రాష్ట్ర రాజధాని అమరావతికి విజయవాడ ప్రవేశ ద్వారమని. చాలా మంది రాజధానిలో తమ పని కోసం ఒకరోజు పర్యటన చేసి అదే సాయంత్రం తిరిగి రావడానికి ఇష్టపడతారని, ప్రజలు సాధారణంగా నల్లమల ఘాట్ సెక్షన్ ద్వారా రోడ్డు ప్రయాణానికి దూరంగా ఉంటారని. రైల్వే ప్రయాణికుల సురక్షితమైన, నమ్మదగిన ప్రయాణ మార్గం అన్నారు. బేతంచెర్ల స్టేషన్ (గుంతకల్ డివిజన్) వద్ద ఆపడానికి అభ్యర్థన చేస్తున్నామని, కోవిడ్ కు ముందు, ప్రశాంతి ఎక్స్?ప్రెస్, అమరావతి ఎక్స్?ప్రెస్?లు బేతంచెర్లలో షెడ్యూల్ ప్రకారం స్టాప్?లను కలిగి ఉండేవని. కోవిడ్ తరువాత, ఈ స్టాప్?లను తొలగించారనీ. బేతంచెర్లలో సుమారు లక్ష జనాభా ఉందని, భారతదేశం అంతటా నాపరాతి, గ్రానైట్ స్లాబ్?లలో దాని ప్రధాన వ్యాపారానికి ప్రసిద్ధి చెందిందని. పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ మరో మూడు సిమెంట్ ఫ్యాక్టరీలకు దగ్గరగా భేతంచెర్ల రైల్వే స్టేషన్ ఉందన్నారు. ఈ రైలు స్టాప్?లను పునరుద్ధరించడం స్థానిక ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని. స్టేషన్ అభివృద్ధి అవసరం రెండవ ప్లాట్ ఫారం, ప్రయాణీకుల షెల్టర్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం సౌలభ్యం, భద్రతను మెరుగుపరుస్తుందన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వస్తున్న మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థుల నుండి భారీ డిమాండ్ ఉన్నందున పాణ్యం రైల్వే స్టేషన్?లో అన్ని ప్యాసింజర్, ఎక్స్?ప్రెస్ రైళ్లను ఆపాలని అభ్యర్థన చేస్తున్నాం అన్నారు. నంద్యాల - తిరుపతి రైల్వే మార్గంలో పగటిపూట ఎక్స్?ప్రెస్ రైలు ప్రతిపాదన చేస్తున్నామని, నంద్యాల నుంచి తిరుపతికీ పగటిపూట రైలు కనెక్టివిటీ లేదని, ప్రస్తుతం, ఈ ప్రాంతాల నుండి పగటిపూట ఎక్స్?ప్రెస్ రైళ్లు లేవన్నారు. నంద్యాల నుండి తిరుపతి వరకు. ప్రజలు రాత్రిపూట రైలులో ప్రయాణించవలసి వస్తుందని, లేదా రోడ్డు రవాణాపై ఆధారపడవలసి వస్తుందని, ఇది తక్కువ సురక్షితమైనదని, ఎక్కువ అలసట కలిగించేదని. ముఖ్యమైన పుణ్య క్షేత్రం, ఆధ్యాత్మిక రాజధానిగా, పర్యాటక యాత్రా స్థలం - తిరుపతి అని, భారతదేశంలో అత్యధికంగా సందర్శించే క్షేత్రాలలో తిరుపతి ఒకటని ఆయన వివరించారు. నంద్యాల, కర్నూలు సమీప ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తిరుపతికి క్రమం తప్పకుండా ప్రయాణిస్తారనిప్రత్యేక పగటిపూట రైలు యాత్రికులకు అనుకూలమైనసురక్షితమైన ప్రయాణాన్ని రైలుఅందిస్తుందన్నారు. పర్యాటకంగా, ఆర్థిక వ్యవస్థకు మద్దతు, మెరుగైన రైలు కనెక్టివిటీ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందనీ, తిరుపతి - నంద్యాలలోని హోటళ్ళు, రవాణా నిర్వాహకులు చిన్న వ్యాపారాలకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.కోయిలకుంట్ల స్టేషన్ (గుంతకల్ డివిజన్)లో లిఫ్ట్, ప్రాథమిక సౌకర్యాల కోసం యాక్సెసిబిలిటీ సమస్యలు స్టేషన్ ప్రధాన రహదారి నుండి ఎత్తులో ఉందనీ. వృద్ధులైన ప్రయాణీకులు, పిల్లలు సామాను మోసుకెళ్ళే వ్యక్తులు స్టేషన్ వరకు ఎక్కడం చాలా కష్టంగా ఉంటుందన్నారు. లిఫ్ట్ యాక్సెస్?ను సులభతరం చేస్తుందనీ, ప్రయాణీకులకు మరింత అనుకూలంగా ఉంటుందన్నారు.ప్రయాణీకుల సౌకర్యాలు ప్రస్తుతం స్టేషన్?లో సరైన తాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు లేవన్నారు. ప్రయాణీకుల సౌకర్యం కొరకు ఈ ప్రాథమిక సౌకర్యాలను అందించడం చాలా ముఖ్యం అన్నారు.

### నంద్యాల స్టేషన్ అభివృద్ధికి ప్రతిపాదన చేస్తున్నామని,

స్టేషన్?లో మినరల్ వాటర్ ప్లాంట్ - ప్లాట్?ఫారమ్ వద్ద వేచి ఉన్న ప్రయాణీకులకు సురక్షితమైన, శుభ్రమైన తాగునీటిని సులభంగా పొందలేకున్నారని. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణీకులకు మెరుగైన సేవ లభిస్తుందన్నారు.నంద్యాల రైల్వే స్టేషన్ లో టాయిలెట్ల పునరుద్ధరణ ఉన్న టాయిలెట్లు పాతవి, ప్రయాణీకులకు అనుకూలంగా లేవనీ. పరిశుభ్రతను కాపాడుకోవడానికి, ప్రయాణికులకు పరిశుభ్రమైన వాతావరణాన్నిఅందించడానికి పునరుద్ధరణ అవసరమన్నారు. ప్రస్తుతం నడుస్తున్న డెమో రైళ్లు 3. నంద్యాల - రేణిగుంట మధ్య ఉన్న డెమో రైలు (నంద్యాల-రేణిగుంట)లోని టాయిలెట్లలో టాయిలెట్ సౌకర్యాలు లేవనీ. ప్రయాణం చాలా దూరం ఉండటం వల్ల, ప్రయాణీకులు, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటారనీ. ప్రయాణీకుల సౌలభ్యం కోసం ఈ రైళ్లలో టాయిలెట్లు ఏర్పాటు చేయాలనీ వెంకటరంగయ్య కోరారు. నంద్యాల ప్లాట్?ఫారమ్ 4ఒ5 మంజూరును ఇంతకు ముందే ఎందుకు తొలగించారనీ, నంద్యాల-కర్నూలు, సి నంద్యాల-రేణిగుంట రైళు రెండూ ఒకే ప్లాట్?ఫారమ్?పై ఉంచబడినప్పటికీ, రైళ్ల నిర్వహణకు ఇది ఒక పెద్ద స్టేషన్ కాబట్టి ప్లాట్?ఫారమ్ 4ఒ5ను నంద్యాలలో చేర్చాలని అభ్యర్థించారు. రెండు రైళ్లు ఒకే ప్లాట్?ఫారమ్?పై ఉండటంతో ప్రయాణికులు గందరగోళానికి గురవుతున్నారనీ ఆయన వివరించారు. ప్రయాణీకులకు గందరగోళాన్ని తొలగించడానికి, డబ్లింగ్ పనులలో భాగంగా ప్లాట్?ఫారమ్ 4 ఒ 5 ను నిర్మించాలని అభ్యర్థిస్తున్నాం అన్నారు. నూనెపల్లి వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి ఆర?బిని అందించండనీ, ఇది గతంలో మంజూరు చేయబడిందనీ అయినప్పటికీ పురోగతి సాధించలేదన్నారు, ఇది సాధారణ ప్రజల నుండి భారీ డిమాండ్ ఉందన్నారు. ప్రొవిడే ఎస్కేలేటర్స్ ఇన్ నంద్యాల రైల్వే స్టేషన్ కావాలని. నంద్యాల వద్ద రైళ్ల పార్కింగ్ కోసం స్థిరమైన లైన్లను నిర్మించాలని, ఈ స్టేషన్?ను గూడ్స్ డీలింగ్ స్టేషన్?గా కాకుండా కోచింగ్ స్టేషన్?గా మార్చాలని, మొత్తం గూడ్స్ కార్యకలాపాలను నందిపల్లికి మార్చాలని అభ్యర్థిస్తున్నాం అన్నారు. ఇటీవల తొలగించబడిన దుకాణాలకు దయచేసి వాణిజ్య సముదాయాన్ని నిర్మించి వారికే ఇవ్వాలని, ఎందుకంటే చాలా మంది విక్రేతలు నిరుద్యోగులుగఉన్నారన్నారు. మానంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరి ప్రతిపాదనలకు నైరుతి రైల్వేలు, దక్షిణ రైల్వేలు పరస్పరం అంగీకరించిన విధంగా, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ ఆమోదం కోసం ఇప్పటికే పంపిన రైల్వే బోర్డు ఆమోదం కోసం వేచి ఉన్న ప్రతిపాదనలు ఈ విధంగా ఉన్నాయని, రైలు నంబర్: 17215/17216 పొడిగింపు ప్రతిపాదన, మచిలీపట్నం -ధర్మవరం - హిందూపురం వరకు పొడిగింపు చేయాలని, ప్రపోసల్ ఫర్ ఎక్సటెన్షన్ అండ్ చేంజ్ అఫ్ టర్మినాల్ అఫ్ ట్రైన్ చీశీ: 17261/17262 గుంటూరు నుంచి తిరుపతి, గుంటూరు ఎక్స్ప్రెస్ టూ మచిలీపట్నం తిరుచిరాపల్లి, మచిలీపట్నం బైఇంటిగ్రాటింగ్ విత్ ట్రైన్ చీశీ: మచిలీపట్నం -విశాఖపట్నం, మచిలీపట్నం. థిస్ ప్రపోసల్ విల్ గీవ్ కనెక్టివిటీ ఫర్ అరుణాచలం పిలగ్రీమ్స్ అఫ్ ఆంధ్ర అండ్ రాయలసీమ రీజిన్స్ అన్నారు. రైలు నంబర్: 16219/16220 పొడిగింపు ప్రతిపాదన చేస్తున్నామని, చామరజంగార్- తిరుపతి - చామరాజానగర్ అప్ టూ నంద్యాల యాజ్ థెర్ ఐస్ నో ట్రైన్ టూవార్డ్స్ మైసూర్ ఫ్రొం నంద్యాల అండ్ కడప డిస్ట్రిక్ట్స్ అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరి, జెడ్ ఆర్ సి సి మెంబర్ గా మా పార్లమెంట్ పరిధిలోనీ రైలు ప్రతిపాదనలు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గా ఆమోదం చేయగలరనీ కోరుకుంటున్నామని వెంకటరంగయ్య విన్నవించారు.

# అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదు




**నువ్వు ఊగి,ఊగి మాట్లాడితే ఇక్కడ భయపడడానికి ఎవరు లేరు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు**

**రౌడీ రాజకీయ సంస్కృతిని అవలంబిస్తున్న వైసీపీ**

**వైపాలెం అభివృద్ధి విక్రమార్కుడు ఎరిక్షన్ బాబే**

**ఐ టీడీపి అసెంబ్లీ ప్రెసిడెంట్ ఐటీ,తెలుగు ప్రొపెషనల్స్ వింగ్ అధ్యక్షుడు కందుల. మల్లిఖార్జునరెడ్డి**

**యర్రగొండపాలెం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నియోజకవర్గాన్ని అభివృద్ధిని చూసి ఓర్వలేక కడుపు మంటతో వైసీపీ నాయకులు ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కాని విధంగా మాట్లాడుతున్నారని ఐ టీడీపి అసెంబ్లీ ప్రెసిడెంట్ యర్రగొండపాలెం నియోజకవర్గ ఐటీ,తెలుగు ప్రొపెషనల్స్ వింగ్ అధ్యక్షుడు కందుల మల్లిఖార్జునరెడ్డి అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వైసిపి విభాగ అధ్యక్షుడు దొండేటి నాగేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి మా ఇన్చార్జి, టిడిపి నాయకులు మీద ఊగి,ఊగి నోటికొచ్చినట్టుగా టిడిపి నాయకుల్ని యర్రగొండపాలెం కూడా తిరగనియ్యమంటూ నోటికి వచ్చినట్టుగా మాట్లాడు ఆ మాటలని ఖండిస్తూ నాగేశ్వర్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు ఊగి ఊగి మాట్లాడితే ఇక్కడ భయపడే వాళ్ళు ఎవరు లేరని హెచ్చరించారు.వైసీపీ ఐదేళ్లలో చేయలేని పనులు ఎరిక్షన్ బాబు కేవలం 18 నెలల్లోనే చేసి ప్రజల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చు కుంటున్నాను ఆయన అన్నారు. ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధమని దొండేటి నాగేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో కూడా ప్రజల సమస్యలపై ఎరిక్షన్ బాబు నిరంతరం పోరాటం చేశారని గుర్తు చేశారు.అవినీతి అని మాట్లాడుతున్నావు మీ హయాంలో దోచుకోవటం దాచుకోవటమే కాబట్టి అవినీతి గురించి మాట్లాడటం తప్ప మీకేం పని ఉంది అంటూ హితోపలికారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే అవినీతి పై చర్చకు నేను సిద్ధం నువ్వు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. అవగాహన లోపంతో మీ ఎమ్మెల్యే దగ్గర మెప్పు పొందాలని ఉద్దేశంతో నోటికొచ్చినట్టు మాట్లాడితే తర్వాత నువ్వు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. వెలుగొండ ప్రాజెక్టు ను ఉండనే లేకుండానే జాతికా అంకితం చేసిన చరిత్ర మీది. మళ్లీ ప్రాజెక్టు గురించి ఇన్చార్జి మాట్లాడడం లేదని మీరే అంటారు.ఈరోజు చూసుకుంటే మా మంత్రి నిమ్మల రామానాయుడు వెలుగొండ ప్రాజెక్టును తరగతుల పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు.గత ఎన్నికలకు మూడు నెలల ముందు వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జిగా వచ్చిన చంద్రశేఖర్ ఏ అధికారంతో ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొన్నారో చెప్పాలన్నారు. ఇప్పుడు ఆయన ప్రోటోకాల్ గురించి మాట్లాడటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ నాయకులు మా టిడిపి నాయకుల, ఎరిక్షన్ బాబుపై అవాకులు,చవాకులు పేలుతున్నారని, రోడ్డు మీద కూడా తిరగరాని మాట్లాడుతున్నారు. కొంచెం ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే బాగుంటుంది. మీ వల్ల ఏమీ కాదు మేము తెలుసుకుంటే మీరు రోడ్డు మీది కూడా రావాలంటే భయపడాల్సిన పరిస్థితి వస్తుందని హుకుం చేశారు.నోరు అదుపులో పెట్టు కోవాలని హితవు పలికారు. టీడీపీ క్రమశిక్షణ గల పార్టీ అని, అందువల్లే పార్టీ లైన్ దాటడం లేదని తెలిపారు. ప్రోటోకాల్ విషయంలో ఎరిక్షన్ బాబు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వద్ద సమాధానం లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. నియోజకవర్గాన్ని గతంలో ఎవరూ చేయనంతగా ఎరిక్షన్ బాబు అభివృద్ధి చేస్తు న్నారని తెలిపారు. మంత్రులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నిధులు మంజూరు చేయిస్తున్నారన్నారు. గ్రామాల్లో సమస్యలన్నీ పరిష్కారమవుతున్నాయన్నారు. ఎరిక్షన్ బాబు నిత్యం అభివృద్ధి గురించి ఆలోచిస్తుంటే, వైసీపీ కుటిల రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి మరోసారి కుర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని కందుల మల్లిఖార్జునరెడ్డి తెలిపారు.

# ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన ఇంటి స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గం..బైరెడ్డి

భూ కబ్జాదారులపై సీఎం చంద్రబాబుకు పిర్యాదు....

– మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.....



**నందికొట్కూరు జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఇంటి స్థలాలు ఇచ్చిందని, ఆ స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని వికలాంగులకు న్యాయం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ సమస్య తీసుకొని వెలుతానని, వికలాంగులకు న్యాయం జరిగేందుకు తాను అండగా ఉంటానని, భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం నంద్యాల జిల్లా నందికొట్కూరులోని బైరెడ్డి నివాసం లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2004 వ సంవత్సరంలో నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో సర్వే నెంబర్ 229ఎ, 229బి లో 12 ఎకరాల 5 సెంట్ల స్థలాన్ని తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నేను వికలాంగులకు ఇంటి స్థలాలకు కేటాయించడం జరిగిందనీ. 450 ప్లాట్లను పంపిణీ చేశామన్నారు. నా హయం తర్వాత ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చిన వికలాంగుల ను ఎవ్వరూ కదిలించలేదన్నారు. దివ్యాంగులకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్న మేము వీరు భవిష్యత్తు బాగు పడితే ఒక 4000 మందికి నివాసం ఏర్పాటు చేసిన వారమౌతమని అనుకున్నాం అన్నారు. అయితే ఇప్పుడు ఒక దేవాదాయ శాఖ వారు ఒక బోర్డును వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాల్లో బోర్డు ఏర్పాటు చేశారని, అక్కడి భూమిలో గల స్థలాన్ని చదను చేయించి ఒక టీడీపీ నాయకుడు కబ్జా చేయాలని ప్రయత్నం చేయడం చూస్తే వీరి ఆగడాలకు అంతులేకుండా పోతున్నాయని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చాలా స్థలాలను కబ్జా చేస్తూ దౌర్జన్యాలకు పలుకుతున్న వీరిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాననీ, దేవాదాయశాఖలో కలుపుకుని ఈ వికలాంగుల స్థలాన్ని కొట్టేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని. ప్రభుత్వ కార్యాలయాల్లో తిష్టవేసి వీరి పనులు జరిపించుకోవడం చేస్తున్న వీరిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని. వికలాంగులకు జరుగుతున్న ఈ అరాచక అన్యాయాన్ని కచ్చితంగా అడ్డుకుని వీరి న్యాయం జరిగేంతవరకు పోరాటం సాగిస్తామని బైరెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. నందికొట్కూరు నియోజకర్గమే కాకుండా నంద్యాల జిల్లాలోని ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఇలా వికలాంగులకు ఒకకాలనీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నితాను కోరుతున్నానన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా వికలాంగులకు ఇంటి స్థలాలను కేటాయించడం తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నందికొట్కూరు నియోజకవర్గంలోనే జరగడం విశేషం అన్నారు. వీరికి ఇలా సాయం చేయడమే మేము చేసిన తప్పా అని కబ్జా చేస్తున్న వారిని అడుగుతున్నానని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖర్ రెడ్డి నిలధీశారు.

# పందిరి రాజు అకాల మరణం: ఆదివాసీ యువకుడి కుటుంబానికి గ్రామస్తుల ఆపన్నహస్తం




**దేవీపట్నం,జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా, రంపచోడవరం డివిజన్, దేవీపట్నం మండల పరిధిలోని పెద్దభీంపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ పరిధిలో ఉన్న పరగసానిపాడు, డి. రావిలంక, బోడిగూడెం గ్రామాలకు చెందిన యువకుడు పందిరి రాజు (30) అకాల మరణం గ్రామాలను విషాదంలో ముంచింది. ఈ నెల 5వ తేదీన ఆదివాసీ క్రికెట్ అండ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్?లో భాగంగా జనవరి 9వ తేదీన జరిగిన మ్యాచ్?లో పాల్గొన్న పందిరి రాజు, ఆట అనంతరం దాహం తీర్చుకునే క్రమంలో గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. చికిత్స అందించేలోపే ఆయన మృతి చెందడంతో క్రీడాకారులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ విషాద సంఘటనను గుర్తించి గ్రామ పెద్దలు, గ్రామస్తులు, స్నేహితులు, సహచర క్రీడాకారులు, అలాగే దేవీపట్నం పోలీస్ స్టేషన్ ఎస్?ఐ కె. షరీఫ్ ఆధ్వర్యంలోని పోలీస్ సిబ్బంది మానవీయ స్పందనతో ముందుకు వచ్చారు. పోలీస్ శాఖ తరఫున రూ. 20,000 ఆర్థిక సహాయం అందించగా, 'హెల్పింగ్ హ్యాండ్స్'గా ముందుకొచ్చిన తోటి ఆటగాళ్లు, మిత్రులు, గ్రామస్తుల సహకారంతో మొత్తం సుమారు రూ. 80,000 మేర నిధులు సమకూర్చారు. మృతుడు పందిరి రాజు భార్య భవిష్యత్తు భద్రత దృష్ట్యా ఆమె పేరిట 10 సంవత్సరాల లైఫ్ ఇన్సూరెన్స్ చేయడంతో పాటు, 18 నెలల వయస్సు గల కుమార్తె పేరిట ప్రధానమంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకం కింద రూ. 75,000లను పోస్టాఫీసులో జమ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదనంగా తక్షణ అవసరాల నిమిత్తం రూ. 5,000 నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సహాయ కార్యక్రమంలో ఆదివాసీ నెంబర్ యం. బంగారు బాబు, గ్రామ యువకులు, గ్రామస్తులు, పోలీస్ శాఖ సిబ్బంది, స్నేహితులు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. పందిరి రాజు కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలుస్తామని గ్రామస్తులు భరోసా ఇచ్చారు. ఈ సంఘటన గ్రామాల్లో ఐక్యత, మానవత్వం ఇంకా జీవించుందనే విషయాన్ని చాటిచెప్పిందని పలువురు వ్యాఖ్యానించారు.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచ ఆధిపత్యం కోసం అన్ని దేశాలను బెదిరించి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తుంది

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నాగేశ్వరరావు




**నందికొట్కూరు జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం టి గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం ఆధిపత్యం కోసం అనేక దేశాలపై యుద్ధాలు చేయడం లొంగదీసుకోవడం బెదిరించడం వెనిజులా అధ్యక్షుని అతని భార్యను అర్ధరాత్రి పూట వెనిజులా సైనికులను హత్య చేసి కిడ్నాప్ చేసి తీసుకురావడం ఇది ప్రపంచ శాంతికి భంగకరమని ఆయన తెలిపారు, ఇప్పటికే రష్యా ఉక్రెన్ మధ్య యుద్ధం కొనసాగుతుంది మరోపక్క ఇజ్రాయిల్ పాలస్తీనా భూభాగమైన గాజపై వేలాదిమంది చిన్నారులను మహిళలను హత్య చేసి భూభాగాలను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుందని వారు తెలిపారు, రష్యా నుంచి భారతదేశానికి చమురు దిగుమతి చేసుకున్నందుకు 50 శాతం పన్నులు విధించడం జరిగిందని మరో 500% పన్నులు పెంచుతామని మన ఇండియాను ట్రంపు బెదిరిస్తున్న నరేంద్ర మోడీ నోరు మెదపడం లేదని వారు ఆరోపించారు, ఇండియా నుంచి వెళ్లిన భారతీయులను అమెరికా నుండి సంకెళ్లు వేసి తీసుకొస్తున్న మోడీ స్పందించకపోవడం విచారకరమన్నారు, కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం విదేశీ పర్యటనలు చేస్తున్నారని వారు ఆరోపించారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఎస్ ఉస్మాన్ భాష, సి నాగన్న, కొంగర వెంకటేశ్వర్లు, సాజిదాబి, జయరానీ, లక్ష్మీ, గోకారి, కమల్, షేక్ హుస్సేన్, స్వామి నాయుడు, లక్ష్మన్న, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు

## ఉచిత ఈ ఏ పి సి ఈ టి కరపత్రిక ఆవిష్కరణ

విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్



**యర్రగొండపాలెం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం పట్టణమునందు విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం ఉచిత ఇఏపీ సి ఈ టి మరియు పాలీసెట్ కరపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఎంఈఓ ఆఫీస్ ఆవరణంలో మండల విద్యాధికారి ఆంజనేయులు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఆయన మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని ఇంటర్మీడియట్ పాస్ అయిన వారు సెకండియర్ చదువుతున్న వారు ఈ ఉచిత కోచింగ్ సెంటర్లో చేరి అత్యధిక సీట్లు సంపాదించుకొనుటకు ఇదే సదవకాశం అని ఆయన అన్నారు స్వచ్ఛంద సంస్థలు విద్యాప్తి కోసం పాటుపడడం చాలా ఆనందంగా ఉందని విద్య ద్వారానే సామాజిక మార్పు వస్తుందని ఎంతటి పేదవాడైన విద్య ద్వారానే ఉన్నతుడు అవ్వచ్చని ఆయన అన్నారు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నా విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ లక్ష్యాలను నెరవేర్చుకోవచ్చని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు ఈ సంస్థ గత సంవత్సరం ఉచిత కోచింగ్ సెంటర్ పెట్టి అనేక మంది విద్యార్థినీ విద్యార్థులకు సీట్లు వచ్చే విధంగా కృషి చేసిందని ఆయన అన్నారు విద్య వైద్య సామాజికపరంగా వెనుకపడ్డ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఒక లక్ష్యంతో ముందుకొచ్చిన విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ సంద్రపాటి విజయ్ కుమార్ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి ప్రజలు విద్యావేత్తలు మేధావులు మానవతవాదులంతా సహకరించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పూర్ణ కంటి తిరుమలయ్య దేవోసోత్తు మంత్రుల నాయక్ రాచుటి ప్రసాద్ ఎనుబెర అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐ పోలవరంలో మూడు రోజుల శిక్షణా శిబిరం: చెత్త నుంచే సంపద సాధనపై అధికారులకు అవగాహన



**రంపచోడవరంనియోజకవర్గం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా, రంపచోడవరం మండలం ఐ పోలవరం గ్రామపంచాయతీ ఎల్?టీసీ కేంద్రంలో వివిధ గ్రామపంచాయతీల నుంచి వచ్చిన పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఆయా మండలాలకు చెందిన డిప్యూటీ ఎంపీడీవోలు, యాక్టివ్ సీఆర్?పీలకు మూడు రోజుల పాటు సమగ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమం గృహస్థాయిలో తడి, పొడి చెత్తను వేరుచేసే విధానం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు తరలింపు, వర్మీ కంపోస్ట్ తయారీ వంటి అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కె. కోటేశ్వరరావు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా అధికారులు ప్రజలకు సరైన దిశానిర్దేశం చేసి, గ్రామాల్లో స్వచ్ఛతతో పాటు ఆదాయ వనరుల సృష్టికి తోడ్పడతారని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు వివరించారు. తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారీ ద్వారా వ్యవసాయానికి ఉపయోగకరమైన సేంద్రియ ఎరువులు ఉత్పత్తి చేయవచ్చని, దీని ద్వారా గ్రామీణ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని శిక్షణలో వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటలక్ష్మి రామకృష్ణ, అబ్జర్వర్ బళ్ళ సుబ్రహ్మణ్యం, రిసోర్స్ పర్సన్లు ఖాన్, మోహన్, ఎఫ్?టీఎస్ పంచాయతీ సెక్రటరీ మహేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. శిక్షణా శిబిరం విజయవంతంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## సంపూర్ణ అక్షరాస్యతకు ఉల్లాస్ కార్యక్రమం కీలకం

తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ



**నాతవరం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** సంపూర్ణ అక్షరాస్యత సాధించడంలో ఉల్లాస్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ అన్నారు. బుధవారం నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో ఏపీఓ దాసరి కొండాజీ ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వయోజనులకు విద్య అందించనున్న వలంటీర్లకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండవ ఛైర్మన్ కరక సత్యనారాయణతో పాటు ఎంపిడిఓ ఎంఎస్.శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై వలంటీర్లకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కరక సత్యనారాయణ మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులకు చదువు, రాయడం నేర్పడమే ఉల్లాస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వలంటీర్లు అంకితభావంతో బోధన చేయాలని ఆయన కోరారు. అక్షరాస్యత పెరగడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజం కూడా ముందుకు సాగుతుందన్నారు. దాసరి కొండాజీ మాట్లాడుతూ నాతవరం మండలంలో 150 మంది వలంటీర్ల ద్వారా సుమారు 1500 మంది వయోజన పురుషులకు అక్షరాస్యత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. చదువు నేర్పడమే కాకుండా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈసీ రాధిక, టెక్నికల్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

## గుత్తా మరణవార్త తీవ్రంగా కలచివేసింది : ప్రత్తిపాటి

ప్రజా నాయకుడికి శోకతప్త హృదయంతో ఘన నివాళి అర్పించిన ప్రత్తిపాటి.

గుత్తా అంతిమయాత్రలో పాల్గొని పార్థివదేహాన్ని ఉంచిన ట్రాక్టర్ నడిపిన మాజీమంత్రి.

వెంకటేశ్వర్లు మరణంతో కన్నీటి సంద్రమైన గోవిందాపురం గ్రామం.



**చిలకలూరిపేట జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** మాజీ ఎంపీపీ, జిల్లా టీడీపీ నాయకులు, గోవిందపురం వాస్తవ్యులు, ప్రజా నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు మరణం తీవ్రంగా కలచివేసిందని, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ.. మరణించారన్న వార్త తెలిసి ఎంతో బాధపడ్డానని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం గోవిందాపురం వెళ్లి, గుత్తా పార్థివ దేహానికి ఘన నివాళి అర్పించిన ప్రత్తిపాటి, ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. భౌతిక దేహాన్ని ఉంచిన ట్రాక్టర్ ను స్వయంగా నడిపిన ప్రత్తిపాటి.. టీడీపీ జెండాను గుత్తా భౌతిక కాయంపై ఉంచి.. కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం గుత్తా కుటుంబసభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చి. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గుత్తా మరణంతో కన్నీరుమున్నీరు అవుతున్న గ్రామస్తుల్ని ఊరడించి, ధైర్యం చెప్పారు. వెంకటేశ్వర్లు తన జీవితాన్ని ప్రజాసేవకు, గ్రామాభివృద్ధికి అంకితం చేశారని, ఆయన మనమధ్య లేరన్న వార్త జీర్ణించుకోలేకున్నానని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన మరణంతో గ్రామస్తులు, ఆయన అభిమానులు పెద్దదిక్కును కోల్పోతే, తాను పార్టీలో మంచి నాయకుడు, సహచరుడిని కోల్పోయానని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో జి.డి.సి.సి. బ్యాంకు మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, ఈవూరి బ్రహ్మానందం, మద్దిబోయిన శివ, గట్టినేని రమేష్, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటేశ్వరరావు, దగ్గుమల్లి సాంబశివరావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో అన్ని పోస్టులు పారదర్శకంగా భర్తీ చేయాలి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శికూడ రాధాకృష్ణ



**కొయ్యూరు( పాడేరు ) అల్లూరి జిల్లా జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లాలో కేజీబీవీ ఔట్సోర్సింగ్ టీచింగ్, నాన్ టీచింగ్, పోస్టులు అన్నింటిని పారదర్శకంగా భర్తీ చేయాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో రాధాకృష్ణ మాట్లాడుతూ: అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేజీబీవీ లొ ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు, ఏ నేమ్, అటెండర్, నైట్, డే వాచ్మెన్, స్వీపర్ పోస్టులు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే అని అన్నారు అయితే, అర్హులైన నిరుద్యోగులతోనే పోస్టులు భర్తీ చేయాలని, నిరుద్యోగ యువత కష్టపడి చదివి మంచి మార్కులతో పాసైనప్పటికీ, డబ్బులు లేకపోవడంతో, ఉద్యోగాలు సంపాదించ లేకపోతున్నారని, అదే పారదర్శకంగా కేజీబీవీ పోస్టులు రిక్రూట్మెంట్ జరిగితే,అర్హులైన నిరుద్యోగులతో పోస్టులు భర్తీ జరుగుతుందని, అభిప్రాయపడ్డారు గతంలో ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీ విషయంలో అనేక అవకతవకలు జరిగిందని, మా దగ్గర కొంతమంది నిరుద్యోగులు రావడంతో అనేక ఫిర్యాదులు, ఉద్యమాలతో కొన్ని పోస్టుల ఆపగలి గామని, గుర్తు చేశారు. అదేవిధంగా పాడేరు ప్రభుత్వం మెడికల్ కళాశాలలో సెక్యూరిటీ, స్వీపర్ పోస్టులకు లక్షలాది రూపాయలు వసూలు చేసి పోస్టులు నియమించారని వివిధ పత్రికల్లో కథనాలు వెలువడిన వాటిపై కనీస విచారణ చేయలేదని అన్నారు. కేజీబీవీ పోస్టులు ఆదివాసి నిరుద్యోగులతో పారదర్శకంగా చేయాలని లేనిపక్షం లో జిల్లావ్యాప్తంగా తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని రాధాకృష్ణ హెచ్చరించారు

## పావాడ అప్పలనాయుడు సేవలు చిరస్మరణీయం

సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు బాలేపల్లి వెంకటరమణ



**గొలుగొండ అనకాపల్లి జిల్లా జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ రంగ సమస్యలపై గల మెత్తుతూ వాటి పరిష్కారానికి పోరాటాలు చేసిన మహనీయుడు పావాడ అప్పలనాయుడు అని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. బుధవారం గొలుగొండ మండలం చోద్యం గ్రామంలో అప్పలనాయుడు స్తూపం వద్ద 9వ వర్ధంతి వేడుకలు పార్టీ శ్రేణులు కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీలో ఉమ్మడి విశాఖ జిల్లా సమితి సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శిగా పనిచేసిన పావడ అప్పలనాయుడు నిత్యం ప్రజా సమస్యలపై గల మెత్తుతూ పోరాడే వారిని గుర్తు చేశారు. వ్యవసాయ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికై కృషి చేసే వారిని గుర్తు చేశారు. అలాగే నిరుపేదలకు పోడు భూములు అప్పగించాలని అనేక భూపోరాటంలో పాల్గొన్నారని అలాగేఆయన ఈ ప్రాంతానికి భారత కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు వెలకట్టలేని అభిప్రాయపడ్డారు. అనంతరం మండల కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ పావడ అప్పలనాయుడు స్ఫూర్తితో వ్యవసాయ రంగ సమస్యలపై నిరంతరం పోరాటాల కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైఎస?ర్సిపి వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి సిపిఐ పార్టీ శ్రేణులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## న్యాయస్థానాన్ని అవమానించిన పోలీ సులపై చర్యలు తీసుకోవాలని

పత్తికొండలో 27వరోజూ కొనసాగిన న్యాయవాదుల ధర్నా




**పత్తికొండ అఖండ భూమి జనవరి 21:** గత నెల 24వ తేదీన పత్తికొండ కోర్టులో ఓకేసులో లొంగిపోవడానికి వచ్చిన ము ద్దాయిని కోర్టులోకి చొరబడి మెడపట్టి లాక్కొని వెళ్లి,కోర్టు ధిక్కరణకు పాల్పడి, న్యాయస్థానాన్ని అవమానించిన చిప్పగి రి,పత్తికొండ ఎస?లపై తక్షణమే చర్య లు తీసుకోవాలని సీనియర్ న్యాయవా దులు రవిప్రకాష్,ఐఏఎల్ జిల్లా అధ్యక్షు లు కృష్ణయ్య,న్యాయవాది నరసింహ య్య ఆచారిలు డిమాండ్చేశారు.బుధ వారం పత్తికొండలో న్యాయవాదులు స్థా నిక కోర్టు ప్రాంగణం నందు నిరసన ధ ర్నా చేపట్టారు.ఈసందర్భంగా సీనియ ర్ న్యాయవాదులు మాట్లాడుతూ.కోర్టు విధులకు భంగం కలిగే విధంగా న్యాయ వ్యవస్థ పై దాడిలో భాగమే లొంగి పోవ డానికి వచ్చిన ముద్దాయిని దౌర్జన్యంగా, బలవంతంగా లాకెళ్లిపోవడం సమంజ సం కాదన్నారు.కోర్టు ధిక్కరణకు పాల్ప డిన పోలీసులపై ఎలాంటి చర్యలు లేక పోవడం సిగ్గుచేటన్నారు.ఆర్టికల్ 21ని దుర్వినియోగ పరచిన పోలీస్ అధికారు లపై చర్యలకు డిమాండ్ చేశారు. కోర్టు దిక్కరణకు పాల్పడిన పోలీసులపై వెం టనే చర్యలు తీసుకోవాలని న్యాయవా దులు డిమాండ్ చేశారు.వారిపై చర్యలు తీసుకోకుంటే భవిష్యత్ కార్యాచరణలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చ రించారు.కార్యక్రమంలో సీనియర్, జూ నియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అశోకా హోమ్ అండ్ కన్సల్టెన్సీను ప్రారంభించిన ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్



**యర్రగొండపాలెం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ప్రజల సొంతింటి కలలను సాకారం చేసేందుకు ఆధునిక ఇంజనీరింగ్ టెక్నాలజీతో అశోక హోమ్స్ అండ్ కన్సల్టెన్సీ వారు ఎర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులో గల రవీందర్ ఉదయ్ హాస్పిటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై ప్రారంభించారు. ప్రొప్రైటర్ మన్యం అశోక్ వారి కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తి రెడ్డి, మండల కన్వీనర్ ముసలారెడ్డి, వైసీపీ నాయకులు జేబీవుల, కొప్పర్తి ఓబుల్ రెడ్డి, రాములు నాయక్, బివి సుబ్బారెడ్డి, ఒంగోలు సుబ్బారెడ్డి, సూరే రమేష్, కాశీం వలి, మహిళా నాయకురాలు సరళ కుమారి,జడ్పిటిసి విజయ్ భాస్కర్, సర్పంచ్ అరుణాభాయి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో ప్రతిభ చాటిన రెయిన్బో హై స్కూల్ విద్యార్థులు




**యర్రగొండపాలెం, అఖండ భూమి (జనవరి 21):** బుధవారం నాడు మై ఇండియా-మై ఓట్ ( నా భారతదేశం-నా ఓటు) అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రెయిన్బో హై స్కూల్ విద్యార్థి ఎన్ పవన్ మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు.నా భారతదేశం-నా ఓటు అనే అంశంపై నిర్వహించిన డిబేట్ పోటీలో మండల స్థాయిలో రెండవ స్థానంలో నిచిన రెయిన్బో హై స్కూల్ విద్యార్థినీ వి.నేత్రారెడ్డి,వీరికి మండల విద్యాశాఖాధికారులు పి ఆంజనేయులు,మరియు మల్లు నాయక్ బహుమతులు అందచేసి అభినందనలు తెలియజేసారు. మండల స్థాయి పోటీలలో ప్రథమ,ద్వితీయ బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ దొంతా కిరణ్ గౌడ్,సెక్రటరీఢ కరస్పాండెంట్ దొంతా కిషోర్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మహాశివరాత్రి మహోత్సవ ఏర్పాట్లపై అధికారుల సమీక్ష



**త్రిపురాంతకం, జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం గ్రామంలో గల శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానం మరియు బాలత్రిపుర సుందరిదేవి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో మహాశివరాత్రి మహోత్సవ ఏర్పాట్లపైఅధికారులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా,భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా శివరాత్రి వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు భద్రత, ట్రాఫిక్,పారిశుద్ధ్యం, తాగునీరు తదితర ఏర్పాట్లు పకడ్బందీగా అధికారులందరు సమిష్టిగా కృషి చేయాలనీ సూచించారు.

## సినీనటి అనసూయ సైబర్ క్రైం పోలీసులకు 42 మందిపై ఫిర్యాదు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 21 (అఖండ భూమి న్యూస్) :** సినీ నటి యాంకర్? అనసూయ భరద్వాజ్? హైదరాబాద్? సైబర్? క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు గతేడాది డిసెంబర్? 23 నుంచి తనపై ఆన్?లైన్? వేదికగా వేధింపులు పెరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు అశ్లీల వ్యాఖ్యలు లైంగిక దూషణలు బెదిరింపులు కొనసాగుతున్నాయని తెలిపారు క్రిమినల్? డిఫమేషన్? సెక్సువల్? హెరాస్?మెంట్? ఏఐ ఫోర్జరీ వంటి నేరాలు జరిగాయని పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు అనసూయ నుంచి వివరాలు తీసుకున్న పోలీసులు మొత్తం 42 మందిపై కేసు నమోదు చేశారు బజ్జ సంధ్యారెడ్డి ప్రియాచౌదరి గోగినేని పావని శేఖర్? బాషా రజనితోపాటుకరాటే కల్యాణి విజయలక్ష్మి టీవీ యాంకర్? రోహిత్? ఓ ఛానల్? యాంకర్?పై కేసు నమోదు చేశారు ఓ మీడియా ఇంటర్వ్యూలో తన అభిప్రాయం చెప్పిన తర్వాతే వేధింపులు మొదలయ్యాయని వెల్లడించారు.

## కూటమి ప్రభుత్వం నిధుల కేటాయింపుపై ధన్యవాదాలు తెలిపిన మైనార్టీ నాయకుడు అబ్దుల్ మజీద్

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోటే ముస్లింలకు ప్రత్యేక గుర్తింపు...



**చిలకలూరిపేట జనవరి 21 (అఖండ భూమి న్యూస్ ):** కడపలో జనవరి 23, 24, 25 తేదీలలో జాతీయ స్థాయిలో తబ్లిక్ జమాయత్ ఇస్తేమా నిర్వహణ కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోనే కూటమి ప్రభుత్వం రూ. 1.25 కోట్లు కేటాయించడం పట్ల పట్టణానికి చెందిన సీనియర్ టీడీపీ మైనార్టీ నాయకుడు యూనిట్ ఇంచార్జీ షేక్ అబ్దుల్ మజీద్ ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ 2014-2019 కాలంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో ఇదే విధంగా నిధులు విడుదల చేశారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు ముస్లింల పక్షపాతి అని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ముస్లింల మనోభావాలకు ప్రాధాన్యత నిస్తుందని వారి హక్కులను కాపాడుతుందని అన్నారు , స్వాతంత్రం వచ్చిన తర్వాత స్వర్గీయ నందమూరి తారక రామారావు, నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాతే ఉమ్మడి రాష్ట్రంలో ముస్లింలకు రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు తోపాటుగా, వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి, ఉర్దూ భాషను అధికారిక భాషగా గుర్తింపు వచ్చిందని గుర్తు చేశారు. 4 దశాబ్దాలుగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ముస్లింల మత పరమైన విశ్వాసాలకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందని కొనియాడారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు,యువనాయకులు లోకేష్ సారథ్యంలో ముస్లిం మైనార్టీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.


## మా ఇళ్ళ స్థలాలు మాకు ఇవ్వండి. అంటూ నిరసన కార్యక్రమం లేనిపక్షంలో మరణమే.. శరణం

దివ్యాశీగుల హక్కుల పోరాట సంఘ అధ్యక్షుడు ఎం. నాగన్న....



**నందికొట్కూరు జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో బుధవారం దివ్యాశీగుల హక్కుల పోరాట సంఘ అధ్యక్షుడు ఎం.నాగన్న మాట్లాడుతూ 2004 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు దయతో అప్పటి ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి సహకారంతో దాదాపు450 మంది దివ్యా శీగులకు 229 సర్వేర్ నెంబర్ లో 12.5 ఎకరాల లో మాకు ఇళ్ల స్థలాల సంబంధించిన మంజూరు పత్రాలను మాకు ఇవ్వడం జరిగింది. అయితే అధికారులు ప్లాట్లుకు సంబంధించిన లేఅవుట్ సిద్ధంగా లేనందున మేము అక్కడ ఎలాంటి ఇల్లు నిర్మాణాలు చేసుకొనలేకపోయాము. మా ప్లాట్లు మాకు చూపించమని ఉన్నతాధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లిన మాకు ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు. అయితే మేము ఈ మధ్యకాలంలో మాప్లాట్లు మాకు చూపించండి అంటూ కోర్టులో కేసు కూడా వేయడం జరిగింది. ఆ కేసు కోర్టు పరిధిలో ఉండగానే ఎండోమెంట్ సంబంధించిన అధికారులు ఈ భూమి ఎండోమెంట్ సంబంధించినది అని ఈ భూమి లో ఎండోమెంట్ బోర్డు పెట్టడం జరిగింది. ఈ భూమి దివ్యాశీగులకు మంజూరు చేసి ఉన్నారు అని మేము అడగగా కాదు ఈ భూమి ఎండోమెంట్ సంబంధించినదని అధికారులు మాకు చెబుతున్నారు. కావున మా మీద దయ ఉంచి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు అందరూ ఆలోచించి మా ఇళ్ల స్థలాలు మాకు కేటాయించి మాకు న్యాయం చేయాలని మేము కోరుచున్నాము. మాకు న్యాయం జరగని పక్షంలో మేము ప్రాణ త్యాగానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఇల్లు స్థలాలు మంజూరైన దివ్యాంగులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద బాలుడికి అండగా 'కిమ్స్' చైర్మన్ చైతన్య రాజు: మానవత్వం చాటుకున్న వైనం






**అమలాపురం ( అఖండ భూమి న్యూస్ ),జనవరి 21:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కిమ్స్ హాస్పిటల్ వైద్యం అనేది వ్యాపారం మాత్రమే కాదు, అదొక పవిత్రమైన సేవ అని అమలాపురం కిమ్స్ ( కిమ్స్ ) మెడికల్ కాలేజీ చైర్మన్ డాక్టర్ కలిదిండి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) మరోసారి నిరూపించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక నిరుపేద పేషెంట్ పట్ల ఆయన చూపిన ఉదారత కోనసీమ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**వివరాల్లోకి వెళ్తే...**

బోడసకుర్రు పల్లిపాలెం గ్రామానికి చెందిన చింతా నాగేశ్వరరావు కుమారుడు చింత యశ్వంత్ గత 45 రోజులుగా తీవ్ర అనారోగ్యంతో అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సుదీర్ఘ కాలం చికిత్స అందడంతో ఆసుపత్రి బిల్లులు ఆ పేద కుటుంబానికి భారంగా మారాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబ పరిస్థితిని గమనించిన డాక్టర్ చైతన్య రాజు మానవతా దృక్పథంతో స్పందించి హాస్పిటల్ బిల్లులో భారీ రాయితీని కల్పించారు. మెరుగైన వైద్యం అందించడమే కాకుండా, బిల్లు విషయంలో అండగా నిలవడంతో ఆ కుటుంబం ఊపిరి పీల్చుకుంది. పేషెంట్ తండ్రి భావోద్వేగం ఈ సందర్భంగా యశ్వంత్ తండ్రి చింత కనకరాజు మాట్లాడుతూ.. "మా కుమారుడిని బతికించడమే కాకుండా, మా ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని బిల్లు తగ్గించిన చైతన్య రాజు గారు మా పాలిట 'కనిపించే దేవుడు'. మా కుటుంబాన్ని ఆదుకున్న ఆయనకు పాదాభివందనాలుతెలియజేస్తున్నాం" అని భావోద్వేగానికి లోనయ్యారు. తమకు అండగా నిలిచిన కిమ్స్ చైర్మన్ డాక్టర్ చైతన్య రాజుతో పాటు, ఆసుపత్రి నిర్వహణలో కీలక పాత్ర పోషించిన రాయ్, సురేష్ కి మరియు ఈ విషయంలో తమకు ఎంతగానో సహకరించిన బిజెపి నాయకులు మోకా వెంకట సుబ్బారావు గారికి యశ్వంత్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆపదలో ఉన్న పేషెంట్లకు అండగా నిలుస్తున్న చైతన్య రాజు లాంటి వ్యక్తులు ఉండటం కోనసీమ ప్రాంతానికి గర్వకారణమని స్థానికులు కొనియాడుతున్నారు.

## 'సత్యం వాసంశెట్టి ఫౌండేషన్"కు అరుదైన గౌరవం

రాష్ట్ర గవర్నర్ "ఎట్ హోమ్" కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం



**జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం కు అరుదైన గౌరవం దక్కింది. జనవరి 26 రిపబ్లిక్ డే(గణతంత్ర దినోత్సవం) ను పురస్కరించుకొని రాష్ట్ర గవర్నర్ లోక్ భవన్లో అదే రోజు సాయంత్రం 4:30 గంటలకు నిర్వహించే ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరుకావాలని ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానం అందింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ ద్వారా వాసంశెట్టి సత్యం కు ఆహ్వానం అందింది. సమాజానికి వివిధ రూపాల్లో సామాజిక సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ఎట్ హోమ్ కార్యక్రమానికి ఆహ్వానించడం పరిపాటి. రామచంద్రపురం నియోజవర్గంలోనూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ నిర్మూలన కోసం జాబ్ మేళాలు నిర్వహించడం, మహిళా సాధికారత దిశగా పలువృత్తి నైపుణ్య శిక్షణలు ఇచ్చి ఉపాధి కల్పించడం, నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకొని చదివించడం, వృద్ధులు, వికలాంగులుకు ఆర్థిక సహాయం అందించడం, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎట్ హోం కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందుకున్న వాసంశెట్టి సత్యం ను కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అభినందించారు.

## నందికొట్కూరు గ్రామీణ మండలం లో జనవరి 24 నుండి "స్వచ్ఛ రథం " ప్రవేశ పెట్టబడుతుంది




ఎంపీడీవో నందికొట్కూరు.

**నందికొట్కూరు జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతంలో ఇంటింటి నుండి పొడి చెత్తను "స్వేచ్ఛ రథం "సేకరించడం జరుగుతుంది. పొడి చెత్తను సేకరించి,ఆ కుటుంబాలకు వస్తువులను పంపిణీ చేయడం జరుగుతుంది.అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) మాట్లాడుతూ గ్రామాల వారీగా షెడ్యూల్ ను జారీ చేస్తారు.గ్రామ పంచాయతీలు లైసెన్సులను జారీచేయడం జరుగుతుంది. అని అన్నారు.

## శివరాత్రికి సిద్ధమవుతున్న కోటప్పకొండ ప్రభలు...!







**చిలకలూరిపేట జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడంటే..చాలాచోట్ల ప్రభల సంప్రదాయం నడుస్తోంది కానీ అసలు ప్రభల తిరునాళ్లు మొదలైంది మాత్రం పల్నాడులోని కోటప్పకొండ నుంచేనని చాలామంది చెబుతుంటారు. అందుకే ఇక్కడి ప్రభల ఉత్సవాలను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందని అంటారు. సంక్రాంతి, దసరా, దీపావళి అన్నీ కలిస్తే ఆ సంబరం ఎలా ఉంటుందో ఇక్కడ శివరాత్రికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిర్వహించే ప్రభల ఉత్సవం అలా ఉంటుంది. శివరాత్రి నాడు పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని కోటప్పకొండ మీద ఉన్న మహాశివుడిని ప్రసన్నం చేసుకునేందుకు, గతంలో మొక్కుకున్న కోర్కెలు తీరితే ఆ శివుడికి భక్తిపూర్వక కృతజ్ఞతలు చెప్పుకునేందుకు ప్రజలు ప్రభలతో తరలిరావడం ఇక్కడ ఎన్నో దశాబ్దాల సంప్రదాయంగా వస్తోంది.

**పల్నాడు జిల్లా కోటప్పకొండలో ప్రభలదే వైభవం...**

కోటయ్య కొండ దిగి వస్తాడనే నమ్మకంతో ఇక్కడి ప్రజలు వందల ఏళ్లుగా ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు. శివరాత్రికి ఆలయానికి వెళ్లి త్రికూటేశ్వరుడ్ని దర్శించుకోవడానికి ఎంత ప్రాధాన్యమిస్తారో.. ప్రభల ద్వయానికీ అంతే ఆసక్తి చూపిస్తారు. నెలక్రితమే ప్రభల ద్వయానికి పనులు ప్రారంభించిన భక్తులు.. పండుగ నాటికి పూర్తి స్థాయిలో వాటిని సిద్ధం చేయనున్నారు. మహా శివరాత్రికి ప్రభల అలంకరణ కార్యక్రమం ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రత్యేకం. 8 దశాబ్దాలకు పైగా ఈ ఆచారం కొనసాగుతోంది. ముఖ్యంగా కొట్టప్పకొండకు ప్రభలను తరలించేది, ఎక్కువగా నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాల మండలాల్లోని గ్రామాల నుంచే ప్రభలు వస్తుంటాయి.

**నరసరావుపేట నుంచి...**

నరసరావుపేట మండలంలోని గురవాయపాలెం, యలమంద, నరసరావుపేట పట్టణం నుంచి మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు ప్రభలను నిర్మిస్తుంటారు.

**చిలకలూరిపేట నుంచి...**

చిలకలూరిపేట మండలం పురుషోత్తమపట్నం, అమీన్? సాహెబ్? పాలెం, కమ్మవారిపాలెం, అవిశాయపాలెం, మద్దిరాల, యడవల్లి, కోమటినేని వారిపాలెం, కేసానుపల్లి, కావూరు, గోవిందాపురం, బొప్పూడి, అప్పాపురం గ్రామాల నుంచి ప్రభలు వెళ్లడం ఆనవాయితీ నెలకొనడంతో ఆయా గ్రామాలలో ప్రభల పనుల్లో భక్తులు,గ్రామస్థులు రైతులు నిమగ్నమయ్యారు..

## సైకో పాలనలో ఎడ్ల పందేలపై కూడా ఆంక్షలు విధించారు : మాజీ మంత్రి దేవినేని

రైతులు సాగుతో పాటు, పశువుల పోషణలో కూడా ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు

పశుపోషకులకు ప్రభుత్వం అండగా నిలిచే అంశాన్ని ప్రత్తిపాటి... మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలి

వైకాపాపై దేవినేని అవిశ్రాంతంగాద పోరాడారు : ప్రత్తిపాటి

అంతరించిపోతున్న ఒంగోలు గిత్తలకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయి : చింతమనేని ప్రభాకర్

ప్రత్తిపాటి ఆధ్వర్యంలోని పోటీలు చూశాక ఎడ్లపందేలపై ఆసక్తి పెరిగింది : అరిమిల్లి రాధాకృష్ణ

గోదావరి జిల్లాల్లో సంక్రాంతికి కోళ్లకు కత్తులు కడితే.. మన ప్రాంతంలో ఎడ్లకు కాడులు కడతాం : గోనుగుంట్ల కోటేశ్వరరావు







**చిలకలూరిపేట జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఎడ్ల పందేల నిర్వహణ సామాన్య విషయం కాదని, గత ఐదేళ్లు సైకో పరిపాలనలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశామని, ఆనాటి ప్రభుత్వం ఇలాంటి పందేలపై కూడా ఆంక్షలు విధించిందని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. చిలకలూరిపేటలో జరుగుతున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలకు ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ, చింతమేని ప్రభాకర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావులు తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం అందరూ కలిసి ఎడ్ల పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సాహకం, ప్రశంసాపత్రాలు అందచేశారు. అనంతరం ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు చింతమేని, అరిమిల్లి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్లను ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎడ్లపందేల నిర్వాహకులు, స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానానంతరం దేవినేని సహా ప్రముఖులు అందరూ రైతులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఒంగోలు జాతి గిత్తల పెంపకంతో పాటు.. వాటి పందేల నిర్వహణ కూడా చాలా భారంతో కూడుకున్నదని, ఎండా..వానా.. ఇతర సమస్యల్ని అధిగమిస్తూ, రైతులు ఎన్నో కష్టాలు పడుతూ ఎడ్లను పోషిస్తారని దేవినేని పేర్కొన్నారు. గతంలో ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు పశుపోషణ, పాడివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపారని దేవినేని చెప్పారు. పశుపోషకులకు ప్రభుత్వం అండగా నిలిచే అంశాన్ని పుల్లారావు .. వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని దేవినేని సూచించారు.

**వైకాపాపై దేవినేని అవిశ్రాంతంగా పోరాడారు : ప్రత్తిపాటి**

తెలుగుదేశం అధికారంలోకి రావడానికి ప్రధాన కారకులు, అవిశ్రాంతంగా వైకాపాపై పోరాటం చేసిన నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు అని ప్రత్తిపాటి తెలిపారు. జలవనరుల శాఖ మంత్రిగా రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య పరిష్కారానికి నిరంతరం దేవినేని ఉమామహేశ్వరరావు శ్రమించారని ప్రత్తిపాటి కొనియాడారు.

**ఒంగోలు జాతికి పూర్వవైభవం చింతమనేని ప్రభాకర్**

భారీ సంఖ్యలో రైతాంగాన్ని ఒకచోటికి చేర్చేది.. వారికి అంతులేని ఆనందాన్ని ఇచ్చేది ఎడ్ల బలప్రదర్శన పోటీలేనని, అంతరించిపోతున్న ఒంగోలు జాతి ఎడ్లకు పూర్వ వైభవం తీసుకొచ్చే క్రమంలో భారీ స్థాయిలో పందేలు, ఆవుల అందాల పోటీలను ప్రత్తిపాటి పుల్లారావు నేత్రత్వంలో నిర్వహించడం రైతాంగానికి ఎంతో గర్వకారణమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఎడ్ల పోటీలు ఇంకా భారీస్థాయిలో ప్రభుత్వ ప్రోత్సాహంతో జరగాలని కోరుకుంటున్నట్టు చింతమనేని ఆకాంక్షించారు. ఇక్కడికి వచ్చిన ఎడ్ల జతలను తన నియోజకవర్గానికి తీసుకొచ్చే బాధ్యత పుల్లారావు తీసుకుంటే.. తాను కూడా భారీస్థాయిలో ఎడ్ల పందేలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా చింతమనేని స్పష్టంచేశారు.

**ఎడ్లపందేలపై అమితమైన ఆసక్తి కలిగింది : అరిమిల్లి రాధాకృష్ణ**

ఎడ్ల పందేలపై నాలో ఉన్న ఆసక్తి ఈ పోటీలు చూశాక మరింత పెరిగిందని, ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహణ అమితమైన ఆసక్తి కలిగించిందని తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. రైతుల సంతోషం చూస్తుంటే, చెప్పలేని ఆనందం కలుగుతోందన్నారు. ప్రత్తిపాటి పుల్లారావు ఇలాంటి పోటీల నిర్వహణతో రైతుల అభిమానిగా మారిపోయారని రాధాకృష్ణ అభిప్రాయపడ్డారు.

**ప్రత్తిపాటి నేతృత్వంలో ఒంగోలు జాతి గిత్తల పోటీలు : గోనుగుంట్ల**

నీతికి, నిజాయితీకి మారుపేరైన మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో ఎన్టీఆర్ వర్ధంతి నాటి నుంచి యువనాయకుడు, మంత్రి లోకేశ్ జన్మదినం వరకు భారీస్థాయిలో కనీవినీ ఎరుగని రీతిలో ఒంగోలుజాతి గిత్తల బలప్రదర్శన పోటీల నిర్వహణ, ఒక పండుగను తలపిస్తోందని గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలియచేశారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ కు, ఎడ్ల పందేలకు తరలివచ్చిన రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి జిల్లాల్లో సంక్రాంతికి కోడికి కత్తి కడితే.. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఎద్దలకు కాడులు కట్టామని గోనుగుంట్ల చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వచంద్ర కార్పొరేషన్ చైర్మెన్ కొమ్మారెడ్డి పట్టాభి ,టిడిపి నేతలు, ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమిప్రభుత్వం.. రైతు పక్షపాత ప్రభుత్వం : మంత్రి సవిత

రాయలసీమ మాదిరే పల్నాడుప్రాంతాన్ని ముఖ్యమంత్రి హార్టికల్చర్ హబ్ గా మారుస్తారు : సవిత

ప్రత్తిపాటి ఆధ్వర్యంలోని ఎడ్లపందేలు చూశాక రాయలసీమప్రాంతంలో కూడా ఇంతకంటే ఘనంగా నిర్వహించాలనుకుంటున్నాం

గత ప్రభుత్వంలో పరదాలు తప్ప ఎక్కడైనా ఇలాంటి పందేలు చూశామా

అసెంబ్లీలో, బయట తామెలా ప్రవర్తించాలో తెలిపే హెడ్మాస్టర్ జీవీ ఆంజనేయులు

గత రాక్షసపాలనలో రాష్ట్రం నట్టేట మునిగితే, రైతులకు తీరని ద్రోహం జరిగింది.

వ్యవసాయ మంత్రిగా ప్రత్తిపాటి చూపిన చొరవే నేడు ఎడ్లపందేలను సంబరాల్లా నిర్వహించుకునేలా చేసింది

భవిష్యత్ లో జీవీ ఆంజనేయులు నేతృత్వంలో ఇలాంటి పోటీలు నిర్వహిస్తాం : జీడీసీసీ ఛైర్మన్ మక్కెన



**చిలకలూరిపేట జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతితో మొదలై.. యువగళం అధినేత, భావితరాల భవిష్యత్ నాయకుడు, మంత్రి లోకేశ్ జన్మదినం వరకు 6 రోజులు ఘనంగా జాతీయస్థాయి ఎడ్ల పందేలు నిర్వహణకు సిద్ధమైన ప్రజానాయకుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు మంత్రి సవిత తెలిపారు.జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలలో భాగంగా మూడోరోజు ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖల మంత్రి శ్రీమతి సవిత, ప్రభుత్వ చీఫ్ విఫ్ జీవీ.ఆంజనేయులు, జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావులు హాజరయ్యారు. పోటీలకు విచ్చేసిన మంత్రి సవితను, చీఫ్ విప్ జీవీని, జీడీసీసీ ఛైర్మన్ మల్లిఖార్జునరావులను మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎడ్లపందేల నిర్వాహకులు, రైతు సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎడ్ల పందేల్లో గెలుపొందిన ఎడ్ల విజేతలకు మంత్రి బహుమతులు , ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందచేశారు. అనంతరం వారు ఎడ్ల పందేలకు విచ్చేసిన రైతులు.. ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు.

**ఎడ్లపందేలకు రావాలని ప్రత్తిపాటి గట్టిగా చెప్పారు.**

ఎప్పుడూ చూడని ఎడ్ల పందేలను చూడటానికి గట్టిగా రావాలని ప్రత్తిపాటి తనను ఆహ్వానించారని, ఇక్కడకు వచ్చి చూశాక, మా రాయలసీమలో కూడా ఇంతకంటే ఘనంగా ఎడ్ల పందేలు నిర్వహించాలనే ఆలోచన వచ్చిందని సవిత సంతోషం వ్యక్తంచేశారు. ప్రత్తిపాటి పుల్లారావు స్వర్గీయ నందమూరి తారకరామారావు వద్ద శిష్యరికం చేశారని, అలాంటి గొప్ప నాయకుడి స్ఫూర్తితో ప్రత్తిపాటి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మనందరికీ గర్వకారణమని సవిత అభిప్రాయపడ్డారు.

**కూటమిప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోంది**

రాష్ట్రానికి రైల్ కనెక్టివిటీ, పోర్టుల కనెక్టివిటీ, ఎయిర్ పోర్టుల కనెక్టివిటీ, జాతీయ రహదారుల కనెక్టివిటీతో కూటమిప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని సవిత తెలిపారు. రాయలసీమను ముఖ్యమంత్రి చంద్రబాబు హార్టికల్చర్, ఇండస్ట్రియల్, అగ్రికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నారని ఆమె చెప్పారు. అదేవిధంగా పల్నాటి ప్రాంతాన్ని కూడా హార్టికల్చర్ హబ్ గా మారుస్తారన్నారు. కూటమిప్రభుత్వం రైతులకు ఎంతో చేస్తోందని, రైతులు ఎప్పుడు ఏ పంట ఎలా పండించాలనే దానిపై ఎప్పటికప్పుడు వారికి సమాచారం అందిస్తోందన్నారు. 2019-24లో రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమాలు ఎక్కడా జరగలేదని, పరదాలు చాటున తిరిగారని, గాల్లో పోతున్నా కింద ఉన్న చెట్లను నరికించారని సవిత ఎద్దేవాచేశారు. ఇప్పుడున్నది రైతుల పక్షపాత ప్రభుత్వమని, కాబట్టే రైతులకు సంతోషాన్నిచ్చే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కోలాహలంగా జరుగుతున్నాయని ఆమె స్పష్టంచేశారు. అసెంబ్లీలో, బయట తామెలా ప్రవర్తించాలో నిర్దేశించే హెడ్మాస్టర్. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు సవిత తెలిపారు. కూరగాయలు, పండ్లతోటల సాగును ప్రోత్సహిస్తాం : చీఫ్ విప్ జీ.వీ.ఆంజనేయులు గతంలో రాక్షసపాలనలో రాష్ట్రం నట్టేట మునిగిందని, రైతులకు తీరని ద్రోహం జరిగిందని, ఒక్క అవకాశమని నమ్మించి మోసగించిన వారిని ప్రజలు చివరకు ఇంటికి పంపారని జీవీ. ఆంజనేయులు తెలిపారు. కూటమిప్రభుత్వం తప్పకుండా 15 ఏళ్లు అధికారంలో ఉంటుందని, దానిలో ఎలాంటి సందేహం లేదని ఆయన చెప్పారు. పల్నాడు జిల్లాలో కూరగాయలు, పండ్ల తోటల సాగును ప్రోత్సహించాలని తాను, ప్రత్తిపాటి ఒక నిర్ణయానికి వచ్చామని, ఆ దిశగా రైతుల్ని ప్రోత్సహిస్తామని జీవీ తెలియచేశారు. ఈ మంచి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సూపర్ 6 నిజంగా సూపర్ హిట్ అయ్యిందని ఆయన చెప్పారు. జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేసిందని, ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు సమస్యను నాటి..నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని, ఆయన చొరవవల్లే నేడు సంబరాన్ని తలపించేలా ఎడ్ల పందేలు జరుగుతున్నాయని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. మంత్రి సవిత డైనమిక్ లీడర్ గా ప్రజల మన్ననలు పొందారని, ముఖ్యమంత్రి స్వయంగా ఆమె పనితీరును మెచ్చుకోవడం మనందరం సంతోషించాల్సిన విషయమని జీవీ తెలిపారు.

**వినుకొండలోనూ భారీస్థాయిలో ఎడ్ల పందేలు నిర్వహిస్తాం : జీడీసీసీ ఛైర్మన్ మక్కెన**

మల్లిఖార్జున రావు జాతీయస్థాయి వృషభరాజాల బలప్రదర్శన భారీ పండుగ ఏర్పాట్లను తలపిస్తోందని, ప్రత్తిపాటిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ లో జీవీ. ఆంజనేయులు నేత్రత్వంలో ఇలాంటి పోటీలే భారీస్థాయిలో నిర్వహిస్తామని జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు భవిష్యత్ లోనూ కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం పుల్లల చెరువులో ఘనంగా నిర్వహించారు




**పుల్లల చెరువు జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం మాఘ శుద్ధ విదియ, జనవరి 20న అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి ఊరిలో ఉన్న వాసవి అమ్మవారి ఆలయాలలో ఆత్మార్పణ దినోత్సవం అంగరంగ వైభవంగా జరుపబడును. ఈ సందర్భంగా పుల్లలచెరువు మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం మండపం లో శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్యుల సంఘం సభ్యులు , మహిళలు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ఆద్యంతం భక్తి, శాంతి వాతావరణంలో సాగింది. ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత చిత్రపటానికి మహిళలు పూలమాలలు వేసి, దీపారాధన నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య మహిళ ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత అమ్మవారి గ్రామోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోదండ రామాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత అమ్మవారి చిత్రపటాలను మోసుకుంటూ మహిళలు శోభాయాత్ర నిర్వహించారు.... ఈ సందర్భంగా పురోహితులు శేష భట్టారు అనంతాచార్యులు, ఆది శంకేశ్వర శర్మలు కన్యకా పరమేశ్వరి శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు ఘనంగా నిర్వహించారు. అలాగే పురోహితులు కన్యకా పరమేశ్వరి గురించి ప్రజలకు వివరించారు. విష్ణు వర్ధనుడు తన రాజ్య విస్తరణలో భాగంగా పెనుగొండకి విచ్చేయగా కుసుమ శ్రేష్ఠి ఆ రాజుకి ఆహ్వానం పలుకుతూ గొప్ప ఊరేగింపు ఏర్పాటు చేసి ఘనమైన వేదిక పై సన్మానాన్ని జరిపారు. ఇంతలో విష్ణువర్ధనుడి దృష్టి జన సమూహంలో ఉన్న వాసవిపై పడింది. తొలిచూపులోనే ఆమెను గాఢంగా ప్రేమించాడు. ఆమె లేకుండా తాను బ్రతకలేనని భావించి ఆమెను వివాహమాడ నిశ్చయించాడు. ఆమె గురించి వివరాలు తెలుసుకోమని ఒక మంత్రిని పంపాడు. విష్ణువర్ధనుడు కోరిక కుసుమ శ్రేష్ఠికి శరాఘాతం అయింది. ఆయన తన అంగీకారాన్ని తెలుపలేదు, అలా అని కాదనలేదు. దానికి కారణం ఆ రాజు అప్పటికే వివాహితుడు, వయసులో తన కూతురి కంటే చాల పెద్దవాడు, వారి కులాలలో అంతరం ఉంది. ఇవి తెల్సుకున్న ఆయన చాల ఒత్తిడి కి లోనయ్యాడు. తన కుటుంబ సభ్యులతోను, స్నేహితులతోను చర్చించగా, అందరూ ఈ విషయంలో నిర్ణయాన్ని వాసవికే వదిలేయమని సలహా ఇచ్చారు. వాసవి తను జీవితాంతం కన్యగా ఉంటానని, ప్రాపంచిక విషయాలతో తనకి సంబంధం వద్దని తన నిర్ణయాన్ని ఖచ్చితంగా చెప్పేసింది. కుసుమ శ్రేష్ఠి ఈ విషయాన్ని విష్ణువర్ధనుడికి వర్తమానాన్ని పంపాడు. దీనికి విపరీతంగా ఆగ్రహించిన ఆ రాజు తన సైన్యాన్ని పంపి బలవంతంగా అయినా వాసవిని తీసుకురమ్మని ఆజ్ఞాపించాడు. ధైర్య సాహసాలు గల వైశ్యులు సామ, దాన, భేద, దండోపాయాలతో ఆ సేనను తిప్పికొట్టారు.. ఆత్మ బలిదానం వాసవి సూచనను అనుసరించి, గోదావరి నది ఒడ్డున బ్రహ్మకుండం అనే పవిత్ర స్థలంలో రాజులుబలు 103 అగ్ని గుండాలను ఏర్పాటు చేసారు. నగరం అంతా ఆ రోజు పండుగ వాతావరణంలో ఉంది. అప్పుడు వాసవి తన 102 గోత్రాలకు సంబంధించిన జంటలను ఉద్దేశించి మీరంతా నాతో పాటు మంటలలో దూకటానికి సిద్ధంగా ఉన్నారా అని అడిగితే వారంతా మనస్ఫూర్తిగా తమ సంసిద్ధతను వ్యక్తం చేసారు. వారు వాసవిని దేవిని అంశగా అనుమానించి, తమకి నిజ రూపాన్ని చూపమని కోరారు. ఆమె నవ్వి తన నిజ స్వరూపాన్ని దేదీప్యమానమైన వెలుగుతో చూపించి నేను ఆది పరాశక్తి ఆర్యమహాదేవి యొక్క అవతారాన్ని అని చెప్పింది. ధర్మాన్ని నిల్పేందుకు, స్త్రీ గౌరవాన్ని కాపాడేందుకు, విష్ణువర్ధనుడిని అంతం చేసేందుకు, వైశ్యుల ఔదార్యాన్ని ప్రపంచానికి చాటేందుకు కలి యుగంలో జన్మించానని చెప్పింది. సతీదేవి తనకి జరిగిన అవమానానికి ప్రతిగా చితి మంటల్లో దూకినట్టుగానే నేను కూడా అగ్నిలో కి దూకి పుణ్య లోకానికి చేరుకుంటాను అని చెప్పింది. కుసుమ శ్రేష్ఠి గత జన్మలో సమాధి అనబడే గొప్ప ముని. ఆయన తన 102 గోత్రాలకు చెందిన బంధువులతో సహా మోక్షాన్ని కోరాడు. అందుకే మీ అందరిని కూడా ఆత్మ బలి దానానికి పురి కొల్పాను అని అంది. ఆమె అక్కడ చేరిన వారికి దేశ భక్తి, నిజాయితీ, సమాజ సేవ, సహనం మొదలగు వాటి గురించి వివరించింది. విష్ణువర్ధనుడు మరణం ఆమె నోటి నుండి పవిత్ర వాక్కులు వెలువడగానే దేవి మానవ రూపంలో ప్రత్యక్షం అయింది. అప్పుడు వాళ్ళంతా తమ ఇష్ట దైవాలను తల్చుకుని అగ్ని గుండంలో దూకారు. అలాగే ఈ సందర్భంగా గజ్జల్లి భాస్కర్, గజ్జల్లి శ్రీను, గోపవరపు వెంకట గురునాధం మాట్లాడుతూ ధర్మ పరిరక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత త్యాగం తరతరాలకు ఆదర్శమని ఉన్నారు... ఈ సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత త్యాగానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడం ఆనందకరమని పేర్కొంటూ, ఈ నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు గోపవరపు చెన్నకేశవులు, కసుల సత్యనారాయణ, గజులపల్లి కిష్టయ్య, గోపవరపు అనిల్ కుమార్ ,తదితరులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ కన్యకా పరమేశ్వరివాసవి మాతకు ఘన నివాళులు అర్పించారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవా..ప్రజాహిత కార్యక్రమాలు...!




ప్రజలకు అండగా ప్రత్తిపాటి నాయకత్వం

చిలకలూరిపేటకు వరం : ఎమ్మెల్యేలు కందుల, ఏలూరి

స్వప్రయోజనాలకు అతీతంగా ప్రజలకోసమే ప్రత్తిపాటి

ఇలాంటి పోటీలు నిర్వహిస్తుంటారు : ఏలూరి

రప్పారప్పా దుర్మార్గులు కావాలో, తమకు

మంచిచేసేవారు కావాలో ప్రజలే తేల్చుకోవాలి : కందుల

దక్షిణ భారతదేశం గర్వించేస్థాయిలో ప్రత్తిపాటి పోటీలు

నిర్వహిస్తున్నారు : ఏలూరి

**చిలకలూరిపేట జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి ముగిసినా చిలకలూరిపేటలో ఎడ్ల పందేల రూపంలో ఇంకా పండుగ వాతావరణం కనిపిస్తోందని, ప్రత్తిపాటి పుల్లారావు అంకితభావం, స్ఫూర్తి, నిబద్ధతతో కార్యక్రమాలు చేపడతారని, ఎడ్ల పోటీలు చూస్తుంటే ప్రత్తిపాటికి వ్యవసాయంపై ఉన్న మక్కువ స్పష్టంగా కనిపిస్తోందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలు ఏదో సందర్భాన్ని అనుసరించి ప్రజలకోసం నిర్వహిస్తుంటారని, కానీ ప్రత్తిపాటి పుల్లారావు అందుకు విరుద్ధంగా ఒంగోలు జాతి ఎడ్ల పరిరక్షణ, రైతుల సంతోషం కోసం, తెలుగురాష్ట్రాలతో పాటు యావత్ దక్షిణ భారతావనే గర్వించేస్థాయిలో నిస్వార్థంగా పోటీలు నిర్వహిస్తున్నారని సాంబశివరావు పేర్కొన్నారు. ఎడ్ల పందేల నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ రైతాంగం తరుపున ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ఆయన చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో జరుగుతున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో భాగంగా నాలుగోరోజు (బుధవారం) ఉదయం ప్రత్యేక అతిథులుగా పర్చూరు, మార్కాపురం శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణ రెడ్డిలు హాజరయ్యారు. సభా ప్రాంగణానికి విచ్చేసిన శాసనసభ్యుల్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి సాదరంగా ఆహ్వానించారు, ఎమ్మెల్యేలు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం, ఎడ్ల పందేల నిర్వాహకులు, ప్రత్తిపాటి ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఇరువురిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఎడ్ల పందేలకు విచ్చేసిన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రత్తిపాటి నాయకత్వం ప్రజలకు వరం...!**

ఒంగోలు జాతి వృషభరాజాల పోటీలే కాకుండా ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యసేవలు, ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి నాయకత్వం చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజానీకానికి వరమని కందుల నారాయణ రెడ్డి కొనియాడారు. ఒంగోలు జాతి గిత్తల పెంపకం ఎంత కష్టమో.. వాటి పోటీల నిర్వహణకూడా అంతే కష్టతరంతో కూడిందని, అలాంటి కష్టాన్ని తన ఇష్టంగా, రైతుల సంతోషంగా మార్చిన ఘనత పుల్లారావుకే దక్కుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఏం కావాలో తెలుసుకుంటూ, ఆ దిశగానే పథకాలు అమలుచేస్తోందని కందుల తెలిపారు.

**దుర్మార్గులు కావాలో.. మంచిచేసేవారు కావాలో ప్రజలే తేల్చుకోవాలి**

గతప్రభుత్వం ఏ రకంగా ప్రజల్ని దోచుకొని, రాష్ట్రాన్ని లూటీ చేద్దామా అని ఆలోచిస్తే.. ఇప్పుడు కూటమిప్రభుత్వంలో తండ్రీ కొడుకులు చంద్రబాబు, లోకేశ్ లు పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మరలా అధికారంలోకి వస్తాం..రప్పా రప్పా రాజకీయాలు చేస్తాం..అంతు చూస్తామంటూ ప్రజల్ని భయపెట్టాలనుకునే దుర్మార్గులు అవసరమో, ప్రజల మంచికోరే పాలకులు అవసరమో మీరే తేల్చుకోవాలని నారాయణ రెడ్డి సూచించారు. ప్రత్తిపాటి పుల్లారావు సలహాలు, సూచనలతోనే తన రాజకీయ జీవితం ప్రారంభమైందని, సోదరసమానులైన ప్రత్తిపాటి అంటే అమితమైన గౌరవమని నారాయణ రెడ్డి చెప్పారు.

**ప్రజల సంతోషం.. ఒంగోలు జాతి పరిరక్షణ కోసమే ఎడ్ల పందేలు : ప్రత్తిపాటి**

ప్రజల సంతోషం... ఒంగోలు జాతి గిత్తల పరిరక్షణే లక్ష్యంగా భారీస్థాయిలో ఎడ్ల పందేల నిర్వహణ తలపెట్టామని, అందరి సహకారం.. ప్రజల మద్దతుతో పోటీలు విజయవంతంగా కొనసాగుతున్నాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పోటీలకు విచ్చేస్తున్న రైతులు, ప్రజలు క్రమశిక్షణతో కార్యక్రమాన్ని విజయంతం చేయడం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు పేర్ని వీర నారాయణ, యలం సాంబశివరావు, తెల్లప్రోలు వీరయ్య చౌదరి, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, టీడీపీ నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మద్దుమాల రవి, కందిమల్ల రఘురామారావు , తుబాటి శ్రీహరి, గట్టినేని రమేష్, పిల్లి కోటేశ్వరరావు, ఇనగంటి జగదీష్, అరెకట్ల కోటేశ్వరరావు,టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల స్థాయి జాతీయ ఓటర్ల దినోత్సవ పోటీలు

తహసీల్దార్ ,యంఇఓలు



**యర్రగొండపాలెం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** జనవరి 25 వ తేదీ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ యాజమాన్యాలలోని ఉన్నత పాఠశాలలు కళాశాలల స్థాయి వారికి "మై ఇండియా - మై ఓట్ " అంశంపై క్విజ్ , వక్తృత్వం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఆంజనేయులు తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మక శక్తి వెలికి తీయటానికి , ఓటు హక్కు ఆవశ్యకత , రాజ్యాంగం విలువలపై అవగాహన కల్పించటానికి ఈపోటీలు చక్కగా ఉపయోగ పడుతాయన్నారు.ఇటువంటి పోటీలలో పాల్గొనే విద్యార్థులకు వాక్చాతుర్యం తో పాటు విషయాలపై మంచి పట్టు సాధిస్తారన్నారు. పాఠశాలస్థాయి లోనే రాజ్యాంగం పై అవగాహన వుంటే హక్కులతో పాటు బాధ్యత లు కూడా తెలుసుకుని ఉత్తమ పౌరులుగా ఎదుగుతారన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారు రేపు నియోజక వర్గ స్థాయి పోటీలలో పాల్గొని ఆతర్వాత జిల్లా పోటీలకు ఎంపిక చేయబడుతారన్నారు. మరో యంఇఓ మల్లూ నాయక్ మాట్లాడుతూ ఇవి కేవలం పోటీలుగానే చూడకూడదనీ , మంచి సమాజానికి ఉత్తమ పౌరులను తయారు చేయటానికి రాజ్యాంగం , ఓటుహక్కు అంశాలపై అవగాహనగా ఉపయోగ పడుతుందన్నారు.ముఖ్య అతిధి మండల రెవిన్యూ అధికారి మంజునాద రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు హక్కులు , బాధ్యత లు , ఓటు హక్కు ఉపయోగాలు , ఓటు హక్కు దుర్వినియోగం అయితే కలిగే ప్రమాదాలు చక్కగా మాట్లాడారని అభినందించారు.విద్యార్థులకు పాఠశాలల స్థాయిలో చక్కటి అవగాహన కలిగించారనీ ,.మంచి సమాజ నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే వుందనీ అలా పాటుపడుతున్న ఉపాధ్యాయులందరినీ అభినందించారు. క్విజ్ పోటీలో జడ్ పి హెచ్ యస్ వీరభద్రాపురం విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకోగా వ్యాసరచనలో రెయిన్ బో విద్యార్థి యన్ పవన్ మొదటి బహుమతి బ్రిలియంట్ విద్యార్థిని వి. దివ్య రెండో బహుమతిజిహెచ్ యస్ పై పాలెం విద్యార్థిని టి.నవ్యశ్రీ మూడో బహుమతి గెలుచుకున్నారు. వక్తృత్వం లో క్రిష్ణవేణి విద్యార్థిని డి. అన్నాఏంజెల్ మొదటి బహుమతి రెయిన్ బో విద్యార్థిని నేత్ర ద్వితీయ బహుమతి జడ్ పి హెచ్ యస్ విద్యార్థిని యస్ కె సుమయ మూడో బహుమతి గెలుచుకున్నారు.గెలుపొందిన వారికి టీ షర్టులు టోపీలు సర్టిఫికెట్ , మెమొంటోలం అందజేశారు.కార్యక్రమంలో యంఇఓ లతో పాటు ఎలక్షన్ ఐు విజయ భాస్కర్ రెడ్డి జడ్ పి హెచ్ యస్ వీరభద్రాపురం హెచ్ యః శ్రీ వెంకటేశ్వర్లం గారు న్యాయ నిర్ణేతలుగా నందగోపాల్, గుల్షాన్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. సి ఆర్ యం టీలు శ్రీ కోటేశ్వరరావు , శ్రీ మూర్తి , దుర్గా , ఎల్లయ్య మరియు హనుమానాయక్ లు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెం- త్రిపురాంతకం 7 కోట్ల రోడ్డు నిర్మాణ శంకుస్థాపన చేసినా ఎరిక్షన్ బాబు.



**యర్రగొండపాలెం జనవరి 21 (అఖండ భూమి న్యూస్)**: అభివృద్ధిలో మరో అడుగు ముందుకేస్తూ 7 కోట్ల రూపాయల నిధులతో మంజూరు అయిన యర్రగొండపాలెం- త్రిపురాంతకం రోడ్డు నిర్మాణ పనులను యర్రగొండపాలెం నియోజకవర్గ తేదేపా ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు,యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి,పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోట్ల గోవిందు, వేగినాటి ఆత్మానంద శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, సర్పంచ్ మూడావత్ మంత్రు నాయక్,మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్,తోట మహేష్ నాయుడు,కొత్తమాసు సుబ్రహ్మణ్యం, చేదేళ్ల నాగేశ్వరావు,పాలడుగు వెంకట కోటయ్య,మస్తాన్ వలి(మాక్స్),శనగ నారాయణ రెడ్డి,పయ్యావుల ప్రసాద్,మెడికొండ అనిల్ కుమార్,చిదేళ్ల నాగేశ్వర రావు,జనసేన నాయకులు రమేష్ కేసనపల్లి మల్లికార్జున, నెమలిపురి సురేష్, రెంటపల్లి సుబ్బారెడ్డి. మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిసిసి బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని హామాలీల డిమాండ్




**ఏలూరు జిల్లా జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా కుక్కునూరు జిసిసిలో పనిచేస్తున్నటువంటి హమాలీలకు జూన్ నుండి డిసెంబర్ వరకు పెండింగ్ లో ఉన్న బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు మండల కన్వీనర్ ఎర్రం సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు జిసిసి కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అమాలీలు ధర్నా నిర్వహించారు. లక్షల రూపాయలు కూలీ చెల్లించకపోవడంతో కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే బకాయిలు విడుదల చేయకపోతే పనులునిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పలువురు హమాలీలు పాల్గొన్నారు.

## వి.బి.జి.రాంజీ ఉపాధి హామీ పథకం వద్దు



**పత్తికొండ జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** వి.బి.జి.రాంజీ ఉపాధి హామీ పథకం వ ద్దు.2005లో వచ్చిన మహాత్మా జాతీ య ఉపాధి హామీ చట్టం కావాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంక టేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప త్తికొండ పట్టణంలోని స్థానిక కొండగిరి కాలనీలో ఇంటింటి కరపత్రాలు పంచు తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి,సిఐ టియు మండల కార్యదర్శి ఎం. రవిచం ద్ర, సీనియర్ నాయకులు రంగారెడ్డి మా ట్లాడుతూ విబి జి రాంజీ పథకాన్ని ఎన్ డి ఏ ప్రభుత్వం తీసుకురావడం వెనుక 2005లో వామ పక్షాల ఆధ్వర్యంలో ఎ న్నో పోరాటాల ఫలితంగా వచ్చిన మ హాత్మా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రూపుమాపి కొన్ని రోజుల త ర్వాత వీబి జి రాంజీ పథకాన్ని కూడా పూర్తిగా ఎత్తివేసే కుట్ర పన్నుతున్నారని దీన్ని గ్రామీణ ప్రాంతంలో ప్రతి పని చేసే ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వా రు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం మండల కార్యద ర్శి నరసన్న,విఠమతి,జిల్లా నాయకు లు దస్తగిరి,సిఐటియు మండల అధ్య క్షులు మండల అధ్యక్షులు గోపాల్, రా జుల కారన్న,తదితరులు పాల్గొని ప్రచా రం నిర్వహించారు.

## పెద్ద పులి దాడిలో చనిపోయిన ఆవుల యజమానులకు నష్టపరిహార చెక్కుల పంపిణి

అటవిక్షేత్రాధికారి ఏ.ప్రసన్న జ్యోతి



**జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం అటవీ శాఖ రేంజ్ కార్యాలయంలో అటవిక్షేత్రాధికారి ఏ.ప్రసన్న జ్యోతి పెద్ద పులి దాడి లో చనిపోయిన ఆవుల యజమానులకు నష్టపరిహారంగా తమ్మడపల్లె గ్రామానికి చెందిన ఎలకోటి శివా రెడ్డి, జంగంవారిపల్లె గ్రామానికి చెందిన రతం లక్ష్మీ నరసింహ వారికి 45,000, 40,000 నగదు చెక్ లను పంపిణీని చేయడమైనది. అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతం పెద్ద పులి సెన్సస్ జరుగుతున్నట్లు తెలిపినారు, ఈ పులులు గణనన ప్రతి 4 సంవత్సరాల కి ఒకసారి జరుగుతుంది అని ఈ గణన పూర్తి గా ఎన్ టి సి ఏ రూల్స్ ప్రకారం అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతుంది అని తెలిపినారు. మన దేశం మొత్తం లో పెద్ద పులులు మన నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ లో ఎక్కువ ఉండటం విశేషం .. మన జీవ మనుగడకు అడవులు , వన్య ప్రాణులు ఎంతగానో దోహదపడతాయి అని వివరించారు.

## ఘనంగా పండిత గానాల రామ్మూర్తి 134వ జయంతి



**జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం,అఖండ భూమి:విశ్వకర్మ ముద్దుబిడ్డ కీర్తిశేషులు బ్రహ్మశ్రీ రాహు సాహెబ్ పండిత గానాల రామ్మూర్తి134 వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎర్రగొండపాలెం మండల విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు మరియు సీనియర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ముత్తలూరి మల్లికార్జున చారి మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు విశ్వబ్రాహ్మణులను బీసీ కులంగా గుర్తించెందుకు పాటుబడిన మహానీయుడు గానాల రామ్మూర్తి అని అన్నారు.ఆయన సేవలను ఆదర్శంగా తీసుకొని సంఘ పూర్వ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జమ్మోజు వెంకటేశ్వరాచారి, ఉపాధ్యక్షులు లింగాల సత్యనారాయణాచారి రంగోజు మల్లికార్జుణాచారి, గుంటూరు సత్యనారాయణాచారి, జమ్మోజు సుబ్రహ్మణ్యం, రాచర్ల అల్లూరయ్యాచారి, లింగాల వీరనాగాచారి, బెజవాడ పరమేశ్వరాచారి, బొద్దోజు శ్రీను మరియు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయంని ఆకస్మికంగా తనిఖీ చేసిన రీజినల్ డైరెక్టర్..... జి.నాగరాజు




**నందికొట్కూరు జజనవరి 21 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మున్సిపల్ ఆఫీస్ కుఆకస్మికతనిఖీ చేసినరీజనల్ డైరెక్టర్ జి.నాగరాజు నందికొట్కూరు పట్టణానికి సంబంధించిన కంపోస్ట్ యాడ్ లోని అక్కడ వున్నా లెగసి వేస్ట్ ను పరిశీలించారు.మరియు పగిడ్యాల రోడ్డులోని శ్రీ అబూబకర్ మసీదు లైన్ లో నూతనంగా వేస్తున్నటువంటి డ్రైన్ ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ జి.వెంకట రామిరెడ్డి, డిఈ నాసిర్,టీపీవో రంగస్వామి, పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చాంబర్లో సచివాలయ సిబ్బంది అడ్మిన్స్, వార్డు ప్లానర్స్, శాంటేషన్ సెక్రెటరీ లు,అమినిటీస్,మున్సిపల్ సిబ్బందితో, సమావేశం ఏర్పాటుచేసి నందికొట్కూరు పట్టణంకు సంబంధించిన అభివృద్ధి, సమస్యలపై చర్చించడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం

ఫిబ్రవరి ఒకటో తేదీ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలి... జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఫిబ్రవరి ఒకటో తేదీన కాకినాడలో జరిగే జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట టిడిపి కార్యాలయంలో జగ్గంపేటమండల అధ్యక్షులు జీను మణిబాబు అధ్యక్షతన జరిగిన జగ్గంపేట నియోజకవర్గం టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా ఫిబ్రవరి ఒకటో తేదీన కాకినాడలో నవీన్ ప్రమాణస్వీకారం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జగ్గంపేట నుండి వేలాది మోటార్ సైకిల్, కార్లు బస్సుల్లో ర్యాలీగా వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఐదు సంవత్సరాల తర్వాత రాజకీయాలలో నేను రిటైర్ అవుదాం అనుకున్నాను. కానీ రిటైర్ అవ్వను జగ్గంపేట నియోజకవర్గం నుండి నవీన్ పోటీ చేస్తాడు నేను ఏదో ఒక నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తాను అని అన్నారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నన్ను జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి నియమితులు కావడానికి నియోజవర్గం కార్యకర్తలు అందరూ ఐ వి ఆర్ సర్వేలో సహకరించాలని జిల్లావ్యాప్తంగా అందరూ సహకరించారని కొన్ని అదృశ్య శక్తులు నన్ను అడ్డుకోవడానికి చూసిన మీ అందరి సహకారంతో నేను మళ్ళీ ఈ పదవి చేపట్టానని మన నియోజకవర్గం జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## చెట్టుపల్లి గ్రామంలో ఫిబ్రవరి 8 ఆదివారం శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల తీర్థ మహోత్సవం



**జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో ఈరోజు ఉదయం తొలిరాట వేయడం జరిగిందని గ్రామ పెద్ద గజాల సూరిబాబు తెలియజేశారు ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ అత్యంత ఇష్టంగా ఎక్కడెక్కడో ఉన్న బంధువులందరికీ పిలిచి ఈ పండుగ జరుపుకుంటారని గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ ప్రజల సహకారంతో పండుగను అత్యంత వైభవంగా జరుపుతామని పండుగ పనులలో భాగంగా ఈరోజు తొలిరాట వేయడం జరిగిందని ఈరోజు నుంచి పండగ పనులు ప్రారంభం అవుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమం గురించి పెద్దలు మాట్లాడుతూ మూడు రోజులపాటు ఈ పండుగ జరుగుతుందని ఫిబ్రవరి 7వ తారీకు శనివారం భక్తుల దర్శనార్థం అమ్మవారు ఉత్సవమూర్తులను రామాలయం ప్రాంగణంలో ఉంచుతామని 8వ తారీకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో మేళ తాళాలతో అమ్మవారి ఊరేగింపు ఉంటుందని తొమ్మిదో తారీఖు సోమవారం గ్రామంలో ఊరేగించి నిమజ్జన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఊడి చక్రవర్తి, గజాల సూరిబాబు, దండిన నానాజీ, న్నం రమణ, మోపాడ సత్యప్రసాద్, కలిమి సత్తిబాబు, ఎర్రంశెట్టి పాపారావు, మట్ట సతీష్, కరణం సంతోష్, కరణం రాంబాబు, అగ్రహారపు రమణ, రాజన్న, మా ఊరి రాజారావు, బంటు శ్రీనివాసరావు, గజాల నానాజీ, వెలం కాయల బుజ్జి, గంగల సత్య తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

గురువారం 22- 01 - 2026

# శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుల విరాళం



**శ్రీశైలం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు డి. శివకృష్ణ ఒంగోల్ వారు ఈ రోజు అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,001 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# ఘన వ్యర్థ చెత్త నిర్వహణకు గ్రామంలోని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలి

అధికారిని పి మాధురి



**(రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ సిహెచ్ రాంబాబు జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో ఘన వ్యర్థాల నిర్వహణ లక్ష్యాలు త్వరితగతిన సాధించాలని పర్యవేక్షణ అధికారిణి పి మాధురి అన్నారు. మూడు రోజుల శిక్షణా తరగతులలో భాగంగా చెరుకుపల్లి ఎల్టిసి నందు నిర్వహిస్తున్న ముగింపు శిక్షణ కార్యక్రమంలో ఆమె బుధవారం పాల్గొన్నారు. గ్రామస్థాయిలో సమర్థవంతమైన చెత్త నిర్వహణకు గ్రామంలోని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను తూచా తప్పక పాటించి లక్ష్యాలను సాధించాలన్నారు. శిక్షణ తరగతులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు, సి ఆర్ పి లు, ప్రకాశం జిల్లా డిఆర్పి చక్రధరావు ,నెల్లూరు జిల్లా డిఆర్పి టి శ్రీనివాసులు, కాకినాడ ఎఫ్ టి సి కెఎల్ ఎస్ గణేష్, పంచాయతీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అడాకులలో రూ.4 లక్షలతో కల్వర్ట్ నిర్మాణానికి వైస్ ఎంపీపీ శంకుస్థాపన



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం అడాకుల గ్రామంలో రూ.4 లక్షల ఎంపీపీ నిధులతో ప్రధాన రోడ్డు కల్వర్టు నిర్మాణం చెప్పుతున్నట్టు మండల వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు అడాకులలో బుధవారం స్థానిక సర్పంచ్ కురుపల్లి అప్పారావు, గ్రామ పెద్దలు బాలేపల్లి వెంకటరమణ, అప్పన గజ్జియ్యదొర, విప్పల అప్పారావు ల ఆధ్వర్యంలో ఇక్కడ కల్వర్టు నిర్మాణానికి వైస్ ఎంపీపీ వెంకటరమణ శంకుస్థాపన చేశారు. కొంతకాలంగా ఇక్కడ రోడ్డు మార్గం నకు కల్వర్టు అవసరమై ఉన్నందున నిధులు మంజూరు చేయటంతో ఈ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నిర్ణయం చేసినట్టు వైస్ ఎంపీపీ వెంకటరమణ తెలిపారు. ఇక్కడ రోడ్డు కల్వర్టు నిర్మాణం చేపట్టడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముత్యాల లోవరాజు, విప్పల అప్పారావు, బాల శంకరరావు, కాపారపు నూకరాజు, కూనిశెట్టి సత్తిబాబు, అప్పలదాసు , పళ్ళ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు.



**కొయ్యూరు, అల్లూరు జిల్లా జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** మారుతున్న కాలంలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ విద్య పట్ల శ్రద్ధ తీసుకుని ఉన్నత చదువులతో బంగారు భవిష్యత్ ఏర్పాటు చేసుకోవాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ లు సూచించారు. కొయ్యూరు ఏపిఅర్ స్కూల్ ను బుధవారం సందర్శించి విద్యార్థులకు మరియూ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ విధ్యార్థులకు ఆత్మ నియంత్రణ, మొబైల్ ఫోన్లను అధికంగా వినియోగించటం వల్ల కలిగే దుష్పరిణమాలు, వృతి మార్గదర్శకత్వం, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక వంటి వాటిపై అవగాహన కల్పించారు. పాఠశాల స్థాయిలో క్రీడల ప్రాముఖ్యత పై వివరించారు.అదనంగా , పాఠశాల సిబ్బందికి రోడ్డు భద్రతా నియమాలు మరియు మహిళలపై జరిగే నేరాల నివారణ అంశాలపై అవగాహన కల్పించారు.విధ్యార్థులు , సిబ్బంది సానుకూలంగా స్పందించి సురక్షితమైన క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అనుసరించాలని సి ఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ లు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహమూర్తి మరియూ సిబ్బంది పాల్గొన్నారు..

# పశుపోషకులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

పశువైద్యాధికారి రాజేష్



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని మారుమూల గ్రామాల్లో సైతం గిరి రైతులు పశు సంపద పెంచటం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వైద్యాధికారి కే రాజేష్ అన్నారు. కొయ్యూరు మండలం పేదమాకవరం లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉచిత పశు వైద్య శిబిరాన్ని డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇక్కడ శిబిరానికి వచ్చిన పశువులు, కోళ్ళు, గొర్రెలు మేకలకు వ్యాక్సిన్ మందు ఇంజక్షన్స్ చేసి పలు సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. అనంతరం 98 పశువులకు వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించారు.20పశువులకు చూలు తనిఖీలు నిర్వహించి, చూలు కట్టని వాటిల్లో వ్యాధిని గుర్తించి మందులను పంపిణీ చేశారు.45 దూడలకు ,260 జీవాలకు నట్టల నివారణ మందులు అందించగా,183 కోళ్ళకు టీకాలు వేసినట్టు తెలిపారు. అనంతరం రైతులు,గ్రామస్తులతో డాక్టర్ మాట్లాడుతూ పశు పోషణ మరియూ శాస్త్రియ యాజమాన్యంలో నీ మెలకువలు గురించి రైతులకు వివరించారు. ప్రస్తుతం 86 శాతం సబ్సిడీ తో పశు బీమా పథకం అమలులో ఉందని రైతులు తమ పృవులని భీమ చేయించుకోవాలని సూచించారు. రైతు కేవలం 144 రూపాయిలు చెల్లిస్తే చాలు అన్నారు.గేదెలకు 30 288 రూపాయిలు,గరిష్ఠంగా ఒక రైతు 10అవులు లేదా 100 గొర్రెలు లేదా మేకలు,50 పందుల వరకు బీమా చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ రాయితీ నీ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రాజేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది డాక్టర్ ప్రసన్న కుమార్, సర్పంచ్ నూకాలమ్మ , వైస్ సర్పంచ్ సాత మనోహర్, పిసా కమిటీ సభ్యులు జుర్ర సురేష్, జి వి ఓ ఆశా జ్యోతి, శ్రీనివాస్ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం అఖండ భూమి న్యూస్ జనవరి 21లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ప్రాంతీయ పరిపాలన అధికారి ఐ.ఎ.ఎస్ ఉత్తర్వులను లెక్కచేయని

శ్రీశర్వాణి ట్రావెల్స్ మరియు అగ్రికల్చరల్ అధికారి.




**యానం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజకవర్గంలో ఉన్న శ్రీశర్వాణి ట్రావెల్స్ పలు ప్రభుత్వకార్యాల యాలకు పలుకార్లను అద్దెకు తిప్పుటకు గతంలో ఒప్పందం (కాంట్రాక్టు) దక్కించుకోవడం జరిగినది...అయితే ప్రభుత్వానికి అద్దెకు కార్లను తిప్పాలంటే మోటారు వాహనాల చట్టంప్రకారం వాహనాలకు పసుపు రంగు నెంబరుగల వాహనాల బోర్డు కలిగిఉండాలి కానీ దీనికి భిన్నంగా తెలుపురంగు నెంబరు బోర్డు ప్రైవేట్ (స్వంత)నంబరు ప్లేట్లతో కలిగిఉన్న వాహనాలు అద్దెకు తిప్పుతున్నారని గతంలో పలువురు యానం ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ కు ఫిర్యాదు చేయగా ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన ప్రాంతీయ పరిపాలన అధికారి ప్రభుత్వ కార్యాల యాలకు అద్దెకు తిప్పుతున్న శ్రీశర్వాణి ట్రావెల్స్ యజమానురాలికి మరియు సంబంధిత కార్యాలయ అధికారులకు ఒక నెలరోజుల క్రితమే మోటారు వాహనాల చట్టంప్రకారం ప్రభుత్వ కార్యాలయాల కోసం అద్దెకుతీసుకునే అన్ని వాహనాలు తప్పని సరిగా ప్రభుత్వ నిబంధనలు మోటారు వాహనాల చట్టంకు అనుగుణంగా ఉండాలని మరియు ప్రభుత్వం అనుమతించిన నంబరు ప్లేటులనే ఉపయోగించాలని అధికారిక ఉత్తర్వులు జారీచేశారు...అయినా ప్రాంతీయ పరిపాలన అధికారి ఐ.ఎ.ఎస్ ఇచ్చిన ఉత్తర్వులను శ్రీ శర్వాణి ట్రావెల్స్ వారు మరియు యానం అగ్రికల్చరల్ కార్యాలయముకు అద్దెకు తిరుగుతున్న వాహనం పి.వై 04 బి 7989 కారు తెలుపు రంగు(సొంత)నంబరు ప్లేటు కలిగి ఉన్న వాహనం ఉండడం, యానం అగ్రికల్చరల్ అధికారి ప్రాంతీయ పరిపాలన అధికారి జారీచేసిన స్పష్టమైన ఆదేశాలను లెక్కచేయకుండా ఉల్లంఘించిన వైనం.. తెలుపురంగు నెంబరు బోర్డులు ప్రైవేట్ (స్వంత)నంబరు ప్లేట్లతో యానాం నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలకు అద్దెకు తిప్పుతూ నెలకు వేలల్లో డబ్బులు తీసుకుంటూ ప్రభుత్వాన్ని మరియు ప్రభుత్వాధికారులను మోసం చేస్తున్న కాంట్రాక్టుదారుని శ్రీశర్వాణి ట్రావెల్స్ పైన మరియు ఈవిధంగా తెలుపురంగు నెంబరు ప్లేట్ల వాహనాలను యానం అగ్రికల్చరల్ కార్యాలయముకు తిప్పుతున్నాసరే చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అగ్రికల్చరల్ అధికారి పైన తక్షణమే ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ ఎస్ నిబంధనల ఉల్లంఘనకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అలాగే ఓన్(ప్రైవేట్)నెంబరు ప్లేట్లతో కార్లను ప్రభుత్వ కార్యాలయాలకు అద్దెకు తిప్పుతున్న శ్రీ శర్వాణి ట్రావెల్స్ పై ప్రభుత్వనిబంధనల ప్రకారం మోటారు వాహనచట్టం 1988 ప్రకారం సెక్షన్ 66 ఉల్లంఘనపై వాహనం సీజ్ లేదా ప్రభుత్వ కాంట్రాక్టు తీసుకున్నచెల్లుబాటు కాంట్రాక్టు రద్దుచేయాలని లేదా శ్రీ శర్వాణి ట్రావెల్స్ కాంట్రాక్ట్ దారునిని బ్లాక్?లిస్ట్ చేయడం లేదా చెల్లింపులు నిలిపివేయాలని పలువురు ప్రజలు ప్రాంతీయ పరిపాలన అధికారి ఐ.ఎ.ఎస్ ని కోరుతున్నారు..

# బడుగు బలహీన మైనారిటీ వర్గాల నుంచి ఎక్కువగా బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు





బిజెపి సైనికుడిగా క్రమశిక్షణ కలిగి పని చేస్తాను,

చెరుకూరి రామ్ కుమార్ నేను చేస్తున్న సేవలు చూసి నన్ను ప్రశంసిస్తూ బిజెపిలోకి ఆహ్వానించారు,

5నియోజక వర్గాల్లో సేవలు అందిస్తున్నాను

మోదీ యాప్ లో నెం.1 కావాలన్నదే నా లక్ష్యం

బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ కు అభినందన విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు. బిజెపి నేత కంబాల శ్రీనివాసరావు

**రాజమహేంద్రవరం, జనవరి 21: అఖండ భూమి;** హైందవ ధర్మ రక్షణకు పనిచేయాలన్న లక్ష్యంతో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సంస్థను ఏర్పాటు చేసి తాను రాజానగరం, జగ్గంపేట, రంపచోడవరంతో పాటు రాజమండ్రి, కాకినాడ నియోజవర్గాలలో అనేక మందికి సేవలు అందిస్తున్నానని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నేత కంబాల శ్రీనివాసరావు తెలిపారు. నా సేవలను గుర్తించడం వల్లే తనను బిజెపిలోకి చేర్చుకున్నారని, పార్టీలో చేరిన నాటి నుండి పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నానని స్థానిక మంజీర హోటల్లో బుధవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ, భారతీయ జనతాపార్టీ పట్ల విపరీతమైన ప్రేమ, అభిమానంతోనే తాను ఈ పార్టీలో చేరానని. చివరి వరకు ఆ పార్టీలోనే కొనసాగుతానన్నారు. బిజెపిలోకి రావడానికి రెండేళ్ళ ముందే తాను విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సంస్థను ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ, బిసి బడుగు, బలహీనవర్గాలకు 18 రకాలైన సేవలను నిర్వహిస్తూ వస్తున్నాన్నారు. ప్రధాని మోదీ స్ఫూర్తితోనే తాను సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. తాను చేస్తున్న సేవలకు ఐదు నియోజకవర్గాలలోనూ మంచి గుర్తింపు వస్తుందన్నారు. అయితే తనకు వస్తున్న గుర్తింపును ఓర్వలేక కొంతమంది తనపై దుష్ప్రచారం చేయాలని, బురద జల్లే కుట్రలకు పాల్పడుతున్నట్లు గతంలో ఇదేవిధంగా తనకు వచ్చిన సమాచారం వాస్తవం అయ్యిందన్నారు. ఎవరైనా తనపై బురద చల్లినా. దుష్ప్రచారానికి పాల్పడినా తన అభిమానులు, కార్యకర్తలు ఏవిధంగా స్పదించవద్దని కోరారు. ప్రజలకు సేవ చేయాలన్నదే తన అభిమతమని, అదే పంథాలో తన ప్రయానం సాగుతుందన్నారు. ఎవరో దుష్ప్రచారం చేసినంత మాత్రాన, వారి దుష్ప్రచారాన్ని తాను పట్టించుకోనని, సేవా మార్గంలో తన ప్రయాణం ఆగదన్నారు. తాను చేస్తున్న సేవలను మెచ్చి అనేక మంది ఐదు నియోజకవర్గాలోని ప్రతి గ్రామం నుండి బిజేపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. 30వేల సభ్య త్వాలు, 100 క్రియాశీలక సభ్యత్వాలను నమోదు చేయించి ప్రధాని నరేంద్రమోదీ యాప్లో 4,20,000 పాయింట్లు సాధించానని తెలిపారు. పార్టీకి మరింతగా సేవలు అందించి కోటి పాయింట్లు నరేంద్రమోదీ యాప్ ప్రథమ స్థానంలో నిలవాలన్నదే తన లక్ష్యం అన్నారు. తాను హైందవ ధర్మ పరిరక్షణా పాటు, మత సామరస్యానికి కట్టుబడి సేవలు అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులకు ప్రతి నెల బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులను అందించడం జరుగుతుందన్నా వైద్య శిబిరాలు నిర్వహణతో పాటు వ్యక్తిగతంగా ఆరోగ్య అవసరాలకు ఆర్థిక సహాయం చేయడా జరుగుతుందన్నారు. ఈ విధంగా ప్రతి రోజు రూ.10వేల రూపాయలను ఆరోగ్య అవసరాలకు అందించబ జరుగుతుందన్నారు. కొద్ది మందికి లక్షల్లో కూడా సాయం చేయడం జరిగిందన్నారు. అనేక దేవాలయాలకు ?వ సాయం చేయడం జరుగుతుందన్నారు. దీపదూప నైవేద్యం పెట్టలేని పరిస్థితుల్లో ఉన్న అనేక దేవాలయాలు సాయం చేయడం జరిగిందన్నారు. రంపచోడవరం నియోకవర్గంలోని మారు మూల గ్రామాల్లో 30 దేవాలయా నిర్మాణానికి పూనుకున్నానన్నారు. గోకవరం దేవిచౌగ్లోని అమ్మవారికి కిరీటం తయారీకి, కోరుకొండ దేవాలయం బంగారు వేలాయుధం తయారీకి, గోకవరం మండలంలో 54 అడుగుల అంజేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు తా ఇతోధికంగా సాయం చేస్తూ వచ్చానన్నారు. వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించడానికి ఆయా కమిటీలు చేయూతనిస్తూ అనేక మండపాలకు సాయం చేశానన్నారు. వినయకచవితి ఉత్సవాల నిర్వహణకు రూ.15ల నగదుతో పాటు రూ.5లక్షలు విలువ చేసే బియ్యాన్ని అందించినట్లు తెలిపారు. అలాగే కనక దుర్గ ఆలయాప దేశంలోనే ఎక్కడ లేని విధంగా రూ.50లక్షలతో అత్యద్భుతంగా రథాన్ని తయారు చేయిస్తున్నామని చెప్పా పెద్దఎత్తున సంక్రాంతి సంబరాలు నిర్వహించి, బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ప్రజా సేవలో ఇం వేగంగా దూసుకువెళ్తున్న తనపై కుట్రలు జరుగుతున్నాయన్నారు. అయినప్పటికీ బడిచేది లేదన్నారు. కార్యకర్తల అభిమానులు తనపై జరిగే ఎటువంటి దుష్ప్రచారంపైనా స్పందిచవద్దని కోరారు. తాను చేస్తున్న సే కార్యక్రమాలను పార్టీ పరిశీలిస్తునే ఉంటుందని, అందుచేతనే తనను బిజేపిలో చేర్చుకున్నారని అన్నారు. మి హిందూ ధర్మ పరిరక్షణ రామసేన ద్వారా తాను చేస్తున్న సేవలు వేరని, పార్టీకి సంబంధించి క్రమశిక్షణ కార్యకర్తగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కష్టబడి పనిచేయడమే తన తత్వం అన్నారు. ఎటువంటి పదవులను తా ఆశించడం లేదన్నారు. పార్టీ పదవులు ఇస్తే తీసుకోవడానికి సిద్ధంగా ఉంటామన్నారు. బిజేపిలో సుదీర్ఘకాలం పా సేవలు అందించిన వారికి గుర్తింపు దక్కుతుందన్నారు. పార్టీలో పదవులు కాలేదన్న అసంతృప్తి ఏమాత్రం తను ఉండదన్నారు. పార్టీని విడిచి ఎక్కడికి వెళ్ళే ప్రసక్తే ఉండదన్నారు. అవకాశం వస్తే రాష్ట్ర వ్యాప్తంగా విశ్వ హిందూ ర పరిరక్షణ రామసేన ద్వారా ప్రజలకు సేవలు అందించేందుకు తాను సిద్ధమన్నారు. బిజేపిలో తనను ప్రోత్సహిస్తు రాష్ట్ర అధ్యక్షులు మారన్, ఎంపి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్రలు ధన్యవాదాలు తెలిపారు. తనకు బిజేపిలో ఎటువంటి అధికార ప్రతినిధి పదవీ లేదని, కేవలం తన వ్యక్తి గె అభిప్రాయాలను మాత్రమే మీడియాతో పంచుకుంటున్నానని వెల్లడించారు. భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షునిగా అతి చిన్న వయస్సులోనే పగ్గాలు చేపట్టిన నితిన్ నబీను వె హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజేపి నేత కంబాల శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశా తండ్రి మరణంతో 2005లో బిజేపిలో చేరి 2006లో బీహార్లోని బంతేపూర నుండి ఎమ్మెల్యేగా గెలిచి, ఐదు సార్లూ ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేయడంతో పాటు, పార్టీ ఇచ్చిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించడం జాతీయ అధ్యక్షుని స్థాయికి ఎదిగారని తెలిపారు. ఏడాది పాటు బిజేపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచే పార్టీని సిక్కిం, జార్ఖండ్లో గెలిపించి తన సత్తా చాటి, మోదీ నుండి ప్రశంసలు అందుకున్నారన్నారు. నితిన్ నజీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీంగా ఎన్నిక కావడం పట్ల అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతరంగా, శక్తివంతంగా తీర్చిదిద్దడానికి అంకితభావంతో పనిచేస్తామన్నారు.

# రాచరికపు పోకడలు ప్రచారపిచ్చితోనే సర్వేరాళ్లు, పాసు పుస్తకాలపై జగన్ తన బొమ్మలు వేయించుకున్నాడు : అనగాని







భూ సమస్యలను ప్రాధాన్యతక్రమంలో పరిష్కరిస్తున్నాం

2027 నాటికి రీసర్వే సమస్యలకు ముగింపు పలుకుతాం

రాజకీయాలపై నాకున్నఆసక్తి గమనించి ప్రత్తిపాటి నన్ను ప్రోత్సహించారు.

ప్రపంచంలో ఒంగోలు జాతికి ఎదురులేదు..

చిలకలూరిపేటలో ప్రత్తిపాటికి తిరుగులేదు

రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

రైతులు..వారి జీవనవిధానం.. వ్యవసాయమంటే ప్రత్తిపాటికి ఎంతో మక్కువ : అశోక్ రెడ్డి

ప్రత్తిపాటి వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లా రైతులకు ఎంతో మేలు చేశారు : ముళ్లపూడి బాపిరాజు

**చిలకలూరిపేట జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** రాచరికపు పోకడలతో పాటు.. తనలోని ప్రచారపిచ్చివల్లే జగన్ భూహద్దులు నిర్ణయించే సర్వే రాళ్ళు, రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలపై తన బొమ్మలేసుకున్నాడని అనగాని తెలిపారు. తవ్వకాల్లోని పురావస్తు విశేషాల్లో రాజుల చరిత్ర బయటపడినట్టు.. భవిష్యత్ లో తన గురించి ముందు తరాలు చెప్పుకోవాలన్న కాంక్షతోనే జగన్ పిచ్చిచర్యలకు పాల్పడ్డాడన్నారు. రాష్ట్రంలోని భూ సమస్యలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని, 2027 నాటికి భూముల రీసర్వే తప్పకుండా పూర్తిచేస్తామని ఆయన స్పష్టంచేశారు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో చిలకలూరిపేటలో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో భాగంగా నాలుగోరోజు సాయంత్రం పోటీలకు ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా ఆహ్వానించి మాజీమంత్రి ప్రత్తిపాటి.. ఎడ్ల పందేల నిర్వాహకులు.. పత్తిపాటి ఫౌండేషన్ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం అనగాని, ముత్తుముల, ముళ్లపూడి ఎడ్లపందేలకు విచ్చేసిన రైతులు.. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆరుగాలం శ్రమించే రైతుల కష్టాన్ని మరిపించేవి ఇలాంటి ఎడ్ల పందేలేనని, అలాంటి పోటీల నిర్వహణకు పూనుకున్న ప్రత్తిపాటి పుల్లారావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు అనగాని తెలిపారు. తాను హైదరాబాద్ లో వ్యాపారం చేసేటప్పుడు.. పుల్లారావును కలిసి, రాజకీయాలపై నాకున్న ఆసక్తిని తెలియచేస్తే, ఆయన ఎంతగానో ప్రోత్సహించారని సత్యప్రసాద్ నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులుగా 4 సార్లు, సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా, వ్యవసాయమంత్రిగా పనిచేసిన ఆయన అనుభవం..తమకెంతో ఉపయోగపడిందన్నారు. ఒంగోలు గిత్తలు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుప్రఖ్యాతులు పొందాయని, ఆ జాతికి ఎదురులేదని, అలానే చిలకలూరిపేటలో ప్రత్తిపాటికి తిరుగులేదని అనగాని స్పష్టంచేశారు.

**ప్రజలకోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల కష్టం**

ఈ క్షణం కూడా దావోస్ పర్యటనలో పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నది మనందరి కోసం, రాష్ట్రం కోసమని, గత పాలకులు రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కు తీసుకెళితే, తిరిగి అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు, లోకేశ్ లు పనిచేస్తున్నారని సత్యప్రసాద్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, వాటికి కొనసాగింపుగా ప్రత్తిపాటి జాతీయస్థాయి ఎడ్ల పందేలు నిర్వహించడం నిజంగా అభినందనీయమన్నారు.

**రైతులు.. వారి జీవన విధానమంటే ప్రత్తిపాటికి ఎంతో మక్కువ : ముత్తుమల**

రైతులు, వారి జీవన విధానమంటే ప్రత్తిపాటి పుల్లారావుకి ఎంతో మక్కువని, వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు రైతులు కోరిన యాంత్రీకరణ పరికరాలు, వివిధ రకాల పనిముట్లను వెంటనే అందచేశారని అశోక్ రెడ్డి తెలిపారు. రెవెన్యూశాఖ మంత్రి సత్యప్రసాద్ గత ప్రభుత్వం రైతులకు చేసిన అన్యాయాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలకు అనుగుణంగా సరిదిద్దుతున్నారని అశోక్ రెడ్డి చెప్పారు.

**ప్రత్తిపాటి మంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లా రైతులకు మేలు చేశారు : ముళ్లపూడి**

తనకు గురు సమానులైన ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల పందేలను కళ్లారా చూడటం నిజంగా చెప్పలేని ఆనందాన్ని కలిగించిందని ముళ్లపూడి బాపిరాజు తెలిపారు. ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లా రైతుల పక్షాన ఏమికోరినా కాదనకుండా చేశారని బాపిరాజు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలల్లో మద్యంపానం సేవిస్తే కఠిన చర్యలు.

ఎస్.పి చౌడయ్య.



**యర్రగొండపాలెం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం, మత్తు పదార్థాలు,గంజాయి లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్సైపి చౌడయ్య హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ ఉన్నతధికారుల ఆదేశాలతో బుధవారం మండల కేంద్రంలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న పలువురిని గుర్తించి వారి చేత ఆ ప్రదేశంలో శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా ఎస? పి చౌడయ్య మాట్లాడుతూ బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పత్తికొండ పట్టణంలో నాయకులకు ప్రజలకు అం దుబాటులో ఉంటారు

మండల కన్వీనర్ కారం నాగరాజు



**పత్తికొండ జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవ మ్మ వైసీపీ నాయకులకు కార్యకర్తలు కు మూడు రోజుల పాటు పత్తికొండ పట్ట ణంలో వైయస్సార్ పార్టీ కార్యాలయం లో అందుబాటులో ఉంటారని వైసిపి మండల కన్వీనర్ కారం నాగరాజు విలే కరులకు బుధవారం పత్రిక ప్రకటన ద్వా రా తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఎలాంటి స మస్యలు ఉన్న మాజీ ఎమ్మెల్యే స్వగృ హం నందు కలిసి తమ సమస్యలను వెలిపుచ్చుకోవచ్చని పిలుపునిచ్చారు

## ఉపాధి నిధులతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



**దేవనకొండ, జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** తెర్నేకల్ గ్రామంలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా ఉపాధి హామీ నిధుల ద్వారా రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామంలోని రామమ్మ పేటలో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్, దేవనకొండ మండల వైసీపీ అధ్యక్షులు దాసరి లుముంబ కలిసి శాస్త్రోక్తంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా గ్రామాల్లో శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు పూర్తయితే రామమ్మ పేటలో నివసిస్తున్న ప్రజలకు మురుగు సమస్య తొలగి, రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నామాల శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి కురువ ఈరన్న, వాల్మీకి రాఘవేంద్ర, సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ అశోక్ పాల్గొని పనుల వివరాలను వివరించారు. అలాగే వైసీపీ నాయకులు రామనాయుడు, వెంకటరాముడు, చెరువు దొడ్డెప్ప, చేకలి బడేసాబ్, మాల పెద్దయ్య, లింగన్న, యేసేపు, వాల్మీకి చెన్ను తదితరులు పాల్గొని గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తున్న ప్రజాప్రతినిధులను అభినందించారు. గ్రామంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతులు మెరుగుపడేలా కృషి చేస్తామని, చేపట్టిన పనులు నాణ్యతతో, గడువులోపు పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు.

## దేవర మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ

కోటకొండ మారెమ్మ అవ్వ దేవర మహోత్సవం ఘనంగా నిర్వహణ



**దేవనకొండ, జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండలం కోటకొండ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అవ్వ దేవర మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు ఆహ్వానం మేరకు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి గారు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా మారెమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులతో కలిసి దేవర విందులో పాల్గొన్నారు. గ్రామ దేవత మహోత్సవాలు సామాజిక ఐక్యతను పెంపొందించడంతో పాటు సంప్రదాయాలను కాపాడే వేదికలుగా నిలుస్తున్నాయని చైర్మన్ బొజ్జమ్మ గారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు తరతరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందిస్తాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్రనాయుడు, వైకుంఠం శివప్రసాద్, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిలేకల్ వెంకటేష్, మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప, హెబ్బటం విష్ణువర్ధన్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, బడే మియా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, టీడీపీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని విజయవంతం చేశారు. మారెమ్మ అవ్వ దేవర మహోత్సవం సందర్భంగా గ్రామం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. ఆలయ పరిసరాలు పండుగ వాతావరణంతో కళకళలాడగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కోటకొండ గ్రామంలో మరింత వైభవంగా కొనసాగడం విశేషంగా నిలిచింది.

## చరిత ఆర్గానిక్ కల్టివేషన్ కేంద్రాన్ని సందర్శించిన వాణిజ్య విభాగం

ఆర్గానిక్ ఉత్పత్తుల్లో వ్యాపార అవకాశాలపై అవగాహన!



**పాల్వంచ, జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటానమస్) వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో బుధవారం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి పేట చెరువు గ్రామంలో ఉన్నటువంటి చరిత ఆర్గానిక్ కల్టివేషన్ అండ్ సోలార్ డ్రైయర్స్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆర్గానిక్ సాగు విధానాలు, రసాయన రహిత వ్యవసాయం, బయో ఎరువుల వినియోగం, అలాగే సోలార్ డ్రైయింగ్ పద్ధతుల ద్వారా విలువ జోడింపు ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఆర్గానిక్ కూరగాయలు,పండ్లు,పౌడర్లు, ఇతర ఆహార ఉత్పత్తులను ప్రాసెస్ చేసి మార్కెట్?కు ఎలా సిద్ధం చేస్తారో నిర్వాహకులు డి భీమన్న విద్యార్థులకు వివరించారు. ఈ సందర్శనలో ముఖ్యంగా ఆర్గానిక్ ఉత్పత్తుల్లో ఉన్న వ్యాపార అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆర్గానిక్ సాగు ద్వారా కేవలం పంటల ఉత్పత్తి మాత్రమే కాకుండా ప్రాసెసింగ్,ప్యాకేజింగ్,బ్రాండింగ్, మార్కెటింగ్,డిజిటల్ ప్లాట్?ఫార్మ్?ల ద్వారా విక్రయం వంటి రంగాలలో విస్తృతమైన ఉపాధి మరియు వ్యాపార అవకాశాలు ఉన్నాయని వాణిజ్యశాస్త్ర విభాగధిపతి పారెల్లి శ్రీనివాస్ తెలిపారు.సోలార్ డ్రైయర్స్,ఆర్గానిక్ పౌడర్లు,పికిల్స్, బయో ఎరువుల తయారీ వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత మరియు మహిళలకు స్వయం ఉపాధి మార్గాలుగా మారుతున్నాయని పేర్కొన్నారుఈ అధ్యయన పర్యటన ద్వారా విద్యార్థుల్లో వ్యవసాయ ఆధారిత వ్యాపారాలు స్థిరమైన అభివృద్ధి, గ్రామీణ ఆర్థికాభివృద్ధి పట్ల ఆసక్తి పెరిగిందని వాణిజ్య విభాగ అధ్యాపకులు తెలిపారు.ఇటువంటి క్షేత్రస్థాయి సందర్శనలు విద్యార్థులకు ప్రాయోగిక జ్ఞానం అందించి,భవిష్యత్తులో స్వయం ఉపాధి దిశగా ముందుకు నడిపిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ అధ్యాపకులు బి రమేష్,దివ్య తేజ మరియు విద్యార్థులు పాల్గొని చరిత ఆర్గానిక్ కల్టివేషన్ నిర్వాహకులను అభినందించారు.

## ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు

జిల్లా సహకార అధికారి డి, కృష్ణ





**మహబూబ్ నగర్. జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట జనవరి 21చిన్న చింతకుంట మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో బుధవారం మహబూబ్ నగర్ జిల్లా సహకార అధికారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము అప్పంపల్లి సందర్శించారు. ఈ సందర్భంగా అధికారి డి కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతము రైతులకు సాగుకు కావలసిన రసాయన ఎరువులు యూరియా మరియు గ్రోమోర్ సరిపడంత ఉన్నదా అని పి ఎ సి ఎస్ సెక్రటరీ బషీర్ కి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎరువులు తక్కువ పడకుండా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. తెలంగాణ సహకార కమిషనర్ ఆదేశాల మేరకు పి ఏ సి ఎస్ అప్పంపల్లి పరిధిలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు రైతులకు అవగాహన కార్యక్రమము ఏర్పాటుచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో జాయింట్ రిజిస్ట్రార్ / జిల్లా సహకార అధికారి డి. కృష్ణ, ఉద్యానవన శాఖ హెచ్ ఓ,శ్రుతి, అగ్రికల్చర్ ఏవో రాజేష్ ఖన్నా, దేవరకద్ర వ్యవసాయ సంఘం అధ్యక్షులు కథలప్పరైతులకు ఆయిల్ ఫామ్ సాగు కు సబ్సిడీ, డ్రిప్పు సబ్సిడీ విషయములో రైతుల సందేశాలను నివృత్తి చేయడము జరిగింది.ఇట్టి కార్యక్రమములో ఓ పి ఐ సి, సి .నారాయణరెడ్డి పి ఏ సి ఎస్ అప్పంపల్లి సీనియర్ ఇన్స్పెక్టర్ ఓ.శ్రీనివాసులు, పి ఎ సి ఎస్ పరిధిలోని రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్







**మూటకొండూరు జనవరి 21.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండల కేంద్రంలో బుధవారం నాడు గ్రామ పంచాయతీ పరిధిలోని 3వ వార్డులో అంగన్వాడి శాశ్వత భవన నిర్మాణ పనులకు సర్పంచ్ బుమాండ్ల జయమ్మ శ్రీనివాస్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనంలోనే విద్యా బుద్దులు నేర్పించే జ్ఞన మందిరాన్ని ప్రారంభించే అవకాశం రావడం అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్

పేద విద్యార్థులకు సహాయం చేసిన రాజా స్మైల్ దంతవైద్యశాల డాక్టర్ రాజశేఖర్ .



**పత్తికొండ జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతు న్న70 మంది విద్యార్థులకు ఎస్ టియు. ఆధ్వర్యంలో ప్రచురించిన స్టడీమెటీరి యల్ ను స్థానిక రాజా స్మైల్ దంత వైద్య శాల డెంటల్ డాక్టర్ రాజశేఖర్ తన సొం త ఖర్చులతో కొనుగోలు చేసి బుధవా రం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. శ్రీదేవి ఆద్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని విద్యార్థులు పట్టు దలతో చదివి మంచి మార్కులతో ఉత్తీ ర్ణతను సాధించాలని తెలిపారు.ఉచి తంగా పుస్తకాలను పంపిణీ చేసిన డాక్ట ర్ రాజశేఖర్ దాతృత్వ గుణాన్ని అభి నందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ముగింపు దశలో ఉందని సమ యాన్ని వృధా చేయకుండా సద్వినియో గం చేసుకొని అందరూ ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని కోరారు.ఈ కార్య క్రమంలో ఎస్టియు సీనియర్ నాయకు లు కొత్తపల్లి సత్యనారాయణ,వెంకటే శ్వర రెడ్డి,ఇక్బాలు హుస్సేన్,ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్,జిల్లా కౌన్సిల ర్ బలరాముడు మండల అధ్యక్ష ప్రధా న కార్యదర్శులు నాగరాజు,మారుతి, వెంకటేశ్వర్లు,సరస్వతి తదితరులు పా ల్గొన్నారు.

## సుండిపెంట గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు లకు గ్రహణం వీడినట్లే



**సుండిపెంట శ్రీశైలం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా శ్రీశైలం సుండి పెంట గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు లకు గ్రహణం! వీడినట్లు అయింది తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, అభివృద్ధి ధ్యేయంగా! ముందుకు వెళుతున్న సందర్భంలో, సుండి పెంట గ్రామానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఐదు కోట్ల,రూపాయలు వెచ్చించి రోడ్లు కు గ్రాండ్ తీసుకురాగా రోడ్లు 15 మీటర్ల విస్తీర్ణం,చేసేందుకు ముందుకు వెళుతున్న సందర్భంలో! కొంతమంది, ఓర్వలేక అడుగడుగునా ఈ రోడ్లకు అడ్డుకట్టలు వేసుకుంటూ రావడం జరిగింది, ఇది ఆలోచించిన బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లి ఈరోజు రోడ్లు విస్తీర్ణానికి, శ్రీకారం చుట్టడం జరిగింది, ఈరోజు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో, పూజ నిర్వహించి అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండు పూర్ణానంద ఆశ్రమం బస్టాండ్ నుండి రింగ్పార్క్ వెస్టన్ కాలనీ ఎన్టీఆర్ విగ్రహం, నుండి పాలిటెక్నిక్ కాలేజ్వరకు, ఐదు కోట్ల రూపాయలతో రోడ్డు విస్తీర్ణ పనులు ఎట్టకేలకు ప్రారంభించారు కొన్ని దశాబ్దాల దరిద్రం సుండిపెంట గ్రామాన్ని విడిచేలా రోడ్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు అయితే కొంతమంది రోడ్డు విస్తరణ పనుల్లో దుకాణాలు పోతాయి కొంతమంది కోర్టుకు వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎవరికి రాజీ పడకుండా సుండిపెంట గ్రామాన్ని అభివృద్ధి ఏ,మా ప్రభుత్వ లక్ష్యమని అతకి ఓటు వేసినా వేయకపోయినా సుండి పెంట గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని ఇది రాబోయే రోజుల్లో ఎంతో మేలైనదిగా ఉంటుందని ఆరోజు బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేసిన పని ఏంటో అందరికీ అర్థమయ్యేలా ఉంటుందని రోడ్డు విస్తీర్ణ నానికి శ్రీకారం, చుట్టారు అయితే కొంతమంది దుకాణదారులు, అసంతృప్తి వ్యక్తం చేస్తున్న అప్పటికి,ప్రజలు రాజకీయ కుల సంఘాల,,నాయకులు మాత్రం ఈ పనులపై హర్షం వ్యక్తం చేస్తున్నారు,,,,

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా ఎస్.కె. ఎన్. కళాక్షేత్రం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించ బడుతున్నది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, శివోహం, కాలభైరవాష్టకం, శివతాండవం, హిమగిరితనయ, శివాష్టకం, అర్ధనారీశ్వరస్తోత్రం తదితర గీతాలకు సంవేదశ్రీ, మేఘనశ్రీ, కృత్తిక, నిత్యశ్రీ, ధరణిప్రియారెడ్డి, తేజశ్రీ, వరుణ్య, పునర్వీక, కోమలి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



**శ్రీశైలం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానంఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి జ్వాలావీరభద్రస్వామివారికి విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## నందికొట్కూరు పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ

ముఖ్య అతిథిగా.. వైఎస?ర్సిపి పార్టీ నందికొట్కూరు ఇంచార్జ్. డాక్టర్ దార. సుధీర్...




**నందికొట్కూరు జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం పగిడ్యాల రోడ్డులో సంక్రాంతి పండగ సందర్భంగా పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్? నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైయస్సార్సీపి పార్టీ నందికొట్కూరు ఇంచార్జ్. డాక్టర్ ధారా.సుధీర్ హాజరయ్యారు. ఈటోర్నమెంట్?లో విజయం సాధించిన క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలియ చేశారు. అనంతరం, గెలుపొందిన విజేతలకు ప్రైజ్ మనీ ట్రోఫీని అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి మరింత పెరగాలనే ఉద్దేశంతో క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడాను. యువత క్రీడల్లో ముందుకు సాగితేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది. యువత, క్రీడలు, సామాజిక అభివృద్ధి పట్ల వైసిపి పార్టీకి ఉన్న నిబద్ధతకు ఇలాంటి కార్యక్రమాలు నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,క్రీడాకారులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# బిఆర స్ హాయంలో 5వేల కోట్ల తో అభివృద్ధి చేశా

-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు-420 హామీలు ఎక్కడ..

-మేం కట్టించిన గోడలకు సున్నాలు వేస్తున్నారు..

-చేతనైతే అభివృద్ధికి నిధులు తీసుకురండి..

-మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపిలకు ప్రజలే బుద్ది చెబుతారు..

-ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర?స్ జెండా ఎగరేస్తాం..

-ఎన్నికల శంఖారావం పూరించిన జీవన్ రెడ్డి ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్? లో బుధవారం బీఆర్?ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఆర్మూర్ మాజీ శాసనసభ్యులు, బీఆర్?ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి ఈ సమావేశాన్ని నిర్వహించి, రాబోయే మున్సిపల్ ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.?ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పాలన, ఆయన ప్రవేశపెట్టిన ప్రజాపథకాలే బీఆర్?ఎస్ పార్టీకి ప్రధాన బలమని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, దళిత బంధు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, 24 గంటల ఉచిత విద్యుత్, కెసిఆర్ కిట్టు, అలాగే వృద్ధులకు 2000 రూపాయలు, వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ వంటి చారిత్రాత్మక పథకాలు ప్రజల జీవితాల్లో పెను మార్పులు తీసుకువచ్చాయని ఆయన గుర్తు చేశారు. ?బీఆర్?ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకాలు నేటికీ ప్రజల మనసుల్లో చెరగని నమ్మకంగా నిలిచాయని, అదే నమ్మకంతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్?ఎస్?కే ఓటు వేయనున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు అందరూ ఐక్యతతో పనిచేసి, కేసీఆర్ గారి పాలనలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఆర్మూర్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.?ఈ సమావేశంలో రాజ్యసభ ఎంపి కే.ఆర్ సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, షకీల్ అమీర్, మాజీ ఎమ్మెల్సీ వి.జి గౌడ్, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరెంధర్, సీనియర్ నాయకులు పోల సుధాకర్, సంతోష్, సుజీత్ సింగ్ ఠాగూర్, సత్య ప్రకాష్, చిన్నారెడ్డి, గంగాధర్, మోయిన్, ఇమ్రాన్, మాలిక్ బాబా, అంజద్, రహమాన్, షాకీర్, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశ్రమలపై ప్రత్యక్ష అవగాహన

వెన్నచేడ్ పీఎం పాఠశాల ఇండస్ట్రియల్ టూర్ విజయవంతం



**గండీడ్ జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండలం వెన్నచేడ్ పీఎం పాఠశాల విద్యా కార్యక్రమాలలో భాగంగా బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఇండస్ట్రియల్ టూర్ విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల్లో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ పర్యటనను నిర్వహించారు. ఈ టూర్?లో భాగంగా ముందుగా దివిటిపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఐటీ పార్క్?ను విద్యార్థులు సందర్శించారు. ఐటీ పార్క్ ఇన్?చార్జీలు మధు చౌదరి, ఆనంద్?కుమార్?లు ఐటీ రంగం ప్రాధాన్యం, పార్క్ ప్రత్యేకతలు, భవిష్యత్తులో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలపై వివరించారు. ఐటీ రంగంలో ఉన్న అవకాశాలను తెలుసుకోవడం విద్యార్థులకు ఆసక్తికరంగా మారింది. తదుపరి పోలేపల్లి ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)కి వెళ్లిన విద్యార్థులు సుప్రీమ్ ప్లాస్టిక్ కంపెనీని సందర్శించారు. అక్కడ ప్లాస్టిక్ కుర్చీలు, పైపులు, వాటర్ ట్యాంకర్ల తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముడి పదార్థాల నుంచి తుది ఉత్పత్తి వరకు జరిగే ప్రక్రియను చూసి విద్యార్థులు ఉత్సాహం వ్యక్తం చేశారు. ఈ ఇండస్ట్రియల్ టూర్?కు ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు ముకుంద రెడ్డి, హనుమంతు, కొండయ్య, పుష్పలత, చంద్రమౌళి విద్యార్థులతో పాటు పాల్గొన్నారు. తరగతి గదికి పరిమితం కాకుండా ఇలాంటి విద్యా పర్యటనలు విద్యార్థుల విజ్ఞాన విస్తరణకు ఎంతో దోహదపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## భారత్?తో 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్..'!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై యూరోపియన్? యూనియన్? (ఈయూ), భారత్? మధ్య చర్చలు కీలక దశకు చేరుకున్నాయి. రెండు వైపులా ప్రతినిధులు సాగిస్తున్న చర్చల్లో పురోగతి ఉందని, చరిత్రాత్మక ఒప్పందానికి ఈయూ–భారత్? అతి దగ్గరలో ఉన్నాయని యూరోపియన్? కమిషన్? ప్రెసిడెంట్? ఉర్సులా వాన్?డెర్? లెయాన్? అన్నారు. దావోస్? ఆర్థిక సదస్సుకు హాజరైన ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. 'భారత్?తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నాం. దీనిని 'మదర్? ఆఫ్? ఆల్? డీల్స్?'గా కొంతమంది పేర్కొంటున్నారు. ఒప్పందంపై కసరత్తు ఇంకా కొనసాగుతున్నది. ఒప్పం దం కుదిరితే.. లిదాదాపు 200 కోట్ల మందితో కూడిన మార్కెట్?ను ఈ ఒప్పందం సృష్టిస్తుంది' ఆమె అని అన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## ఫరీద్ పేట్ లో ఘనంగా మార్కండేయ జయంతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణోత్సవంలో భక్తులు పాల్గొని తిలకించారు. ఆలయంలో తీర్థ ప్రసాద వినియోగం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ కోల బాలా గౌడ్, మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షులు ఐ .నరహరి, వార్డు సభ్యులు , పద్మశాలి సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా మార్కండేయ జయంతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పల్వంచ మండల కేంద్రంలో స్థానిక మార్కండేయ మందిరంలో బుధవారం మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తుల సందడితో ఆలయం కిటకిటలాడింది. ఆలయంలో భక్తులు అర్చన, హారతి, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. అనంతరం ఆలయం కు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 10000 ఎం ఏ హెచ్ బ్యాటరీ మొబైల్ లాంచ్ డేట్ ఇదే..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** పదివేల ఎం ఏ హెచ్ బ్యాటరీతో మొబైల్? తీసుకొస్తామంటూ రియల్?మీ చాలా రోజులుగా చెబుతూ వస్తోంది. ఎట్టకేలకు ఆ మొబైల్? లాంచ్? డేట్?ని ప్రకటించింది. 10,001 ఎంఏహెచ్? బ్యాటరీతో సిద్ధమైన రియల్?మీ పీ4 పవర్? మొబైల్?ను జనవరి 29న భారత మార్కెట్?లోకి తీసుకురానున్నారు. ఇందులో 6.78 అంగుళాల 4 డి కర్వ్? ఆమోలెడ్? డిస్?ప్లే ఉంటుంది. 80 వాట్ ఫాస్ట్? ఛార్జింగ్?కి సపోర్టు చేస్తుంది. మొబైల్? బరువు సుమారు 220 గ్రాములు ఉంటుందని అంచనా.

## ఈ నెల 28 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** బడ్జెట్ సమావేశాల దృష్ట్యా అఖిలపక్ష భేటీ నిర్వహించనున్న కేంద్రం. ఈ నెల 27న అఖిలపక్ష భేటీకి హాజరుకావాలని, లోక్?సభలో ప్రాతినిధ్యం ఉన్న అన్ని పార్టీలకు లేఖలు పంపిన కేంద్ర ప్రభుత్వం. పార్లమెంట్ సమావేశాల నిర్వహణకు సహకరించాలని కోరనున్న కేంద్రం. పార్లమెంట్ సమావేశాల్లో చర్చించే బిల్లుల వివరాలు విపక్షాలకు ఇవ్వనున్న కేంద్రం.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన : కాసాల జనార్దన్ రెడ్డి...!

ప్రతినిధి కురుపాటి గణేష్



**చండూరు మండలం జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన నక్క యాదయ్య శనివారం మృతి చెందారు.. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్దన్ రెడ్డి వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి. 10,000 వేల రూపాయలు వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు వందనపు నరేందర్, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు తీగల చంద్రశేఖర్, కట్కూరి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుపాటి నరేష్, ఏఐఎస?ఫ్ చండూరు మండల ప్రధాన కార్యదర్శి కురుపాటి పరమేష్, ఎలవర్తి శ్రీను, కురుపాటి పెద్ద బిక్షమయ్య, ముచ్చబోతుల శ్రీరాములు, అనిమల్ల యాదయ్య,ముచ్చపోతుల చరణ్,కురుపాటి శివ, ఎలవర్తి ప్రవీణ్, ఎలవర్తి కృష్ణయ్య, ఎవరిది సైదులు, బొల్లం వెంకన్న, ఎలవర్తి సిద్ధు,కురుపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో లిగాంధారి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి 58 లక్షల రూపాయల నిధులు మంజూరు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నిరంతర కృషి ఫలితంగా, గాంధారి వ్యవసాయ మార్కెట్ యార్డ్?లో నూతన లికాంపౌండ్ వాల్ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ. 58 లక్షల నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీ ఓ విడుదల చేసింది. ఈ నిధుల మంజూరుతో గాంధారి మార్కెట్ యార్డ్ మౌలిక సదుపాయాలు మెరుగుపడి, రైతులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడనుంది. రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యే మదన్ మోహన్ చేపట్టిన ప్రయత్నాలకు ఇది మరో నిదర్శనంగా నిలుస్తోంది. గాంధారి ప్రాంత రైతులు, వ్యాపారులు ఈ నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మదన్ మోహన్ కి , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## పి ఆర్ టి యు దోమకొండ మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** పి ఆర్ టి యు దోమకొండ మండల శాఖ పక్షాన,మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల్ గౌడ్ చేతుల మీదుగాని పి ఆర్ టి యు టి ఎస్ అసోసియేట్ మండల శాఖ అధ్యక్షులు క్యాలెండర్ ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడారు. పి ఆర్ టి యు కేవలం ఉపాధ్యాయుల హక్కుల కోసమే కాకుండా విద్యార్థులకు మంచి విద్యను అందించడంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ మండల శాఖ అధ్యక్షుడు పన్యాల శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి సంఘ క్యాలెండర్ ,డైరీని అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పి ఆర్ టి యు టి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర పి ఆర్ టి యు టి ఎస్ అసోసియేట్ అధ్యక్షులు, పలుగుగడ్డ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జస్వంత్ రావు పాల్గొన్నారు.

# అమెరికా ఆధిపత్యం ముగిసింది.. దావోస్ లో కెనడా ప్రధాని సంచలన వ్యాఖ్యలు..!

నిబంధనల ఆధారిత ప్రపంచ వ్యవస్థ ముగిసిపోయిందన్న మార్క్ కార్నీ..

పెద్ద దేశాలు వాణిజ్యాన్ని ఆయుధంగా వాడుకుంటున్నాయని ఆరోపణ..

చిన్న దేశాలు కొత్త కూటములు కట్టాలని, లేదంటే నష్టపోతాయని హెచ్చరిక

పాత వ్యవస్థ మళ్లీ రాదని, గతాన్ని తలుచుకోవడం వ్యూహం కాదని స్పష్టీకరణ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూ ఈ ఎఫ్) వేదికగా కెనడా నూతన ప్రధాని మార్క్ కార్నీ సంచలన ప్రసంగం చేశారు. దశాబ్దాలుగా అమెరికా నేతృత్వంలో కొనసాగుతున్న అంతర్జాతీయ వ్యవస్థ ఇక అంతమైందని ఆయన ప్రకటించారు. అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో సామాన్య దేశాలు 'బలిపశువులు' కాకుండా తమను తాము రక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన హెచ్చరించారు. "మనం ఇన్నాళ్లూ అంతర్జాతీయ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నామని చెప్పుకున్నాం.. కానీ అది పాక్షికంగా ఒక అబద్ధం" అని కార్నీ పేర్కొన్నారు. శక్తివంతులు తమకు నచ్చినప్పుడు నిబంధనల నుంచి మినహాయింపు పొందడం, బలహీనులపై వాటిని రుద్దడం వంటి 'అసమానతల'పై ఆయన నేరుగా విమర్శలు గుప్పించారు. ఇన్నాళ్లూ అమెరికా ఆధిపత్యం వల్ల కలిగిన ప్రయోజనాలు ఇప్పుడు కనుమరుగయ్యాయని, పాత వ్యవస్థ మళ్ళీ తిరిగి రాదని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రపంచంలో 'ఆర్థిక అనుసంధానం' అనేది అభివృద్ధికి మార్గం కాకుండా, ఒకరిని ఒకరు లొంగదీసుకునే 'ఆయుధం'గా మారిందని కార్నీ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సుంకాలు, సరఫరా గొలుసులను అడ్డుపెట్టుకుని పెద్ద దేశాలు చిన్న దేశాలను బ్లాక్ మెయిల్ చేస్తున్నాయని దుయ్యబట్టారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్లాండ్ అంశంలో ఇతర దేశాలపై టారిఫ్ యుద్ధాన్ని ప్రకటించిన నేపథ్యంలో కార్నీ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కెనడా తన వ్యూహాలను మార్చుకుంటోందని కార్నీ వెల్లడించారు. ఇటీవల చైనాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం, యూరోపియన్ యూనియన్, భారత్ వంటి దేశాలతో పెంచుకుంటున్న బంధం ఇందులో భాగమేనని తెలిపారు. "మనం చర్చల బల్ల దగ్గర లేకపోతే, మనం ఇతరులకు భోజనంగా (వనరులుగా) మారిపోయే ప్రమాదం ఉంది" అంటూ మధ్యేమార్గ దేశాలను ఐక్యం కావాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తాం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** రాబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడారు. జిల్లాలోని నాలుగు మున్సిపల్ లో కామారెడ్డి మున్సిపల్ పరిధిలో వార్డులు 49, బిచ్కుంద మున్సిపల్ పరిధిలో 12 వార్డులు, బాన్సువాడ మున్సిపల్ పరిధిలో 19 వార్డులు, ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో 12 వార్డులలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు కామారెడ్డి 152, ఎల్లారెడ్డి 24, బాన్సువాడ 39, బిచ్కుంద 24 కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరా లను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. డి ఎన్ ఎస్163 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి కామారెడ్డి , ఖమ్మం, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎన్నికల అధికారులు/కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలోనే అతి పెద్ద బొగ్గు కుంబకోణం

బీ ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కొమ్మెర లక్షణ్



**బెల్లంపల్లి జనవరి 21(అఖండ భూమి న్యూస్):** ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సైట్ విజిట్ సర్టిఫికెట్ క్లాజ్ దందా దేశంలోనే అతిపెద్ద కుంభకోణం గా చెప్పవచ్చు.నిబంధన పేరుతో తన అనుచరగనానికి అప్పచెప్పడానికి ఆడిన డ్రామాగా చెప్పక తప్పదు.తన అనునాయులకోసం వేసిన స్కెచ్ అండ్ మాస్టర్ ప్లాన్ మాత్రమేఇది.సాధారణంగా బొగ్గు గనుల్లో ముఖ్యంగా ఓపెన్ కాస్ట్ లో మట్టి తొలగింపు(ఓబీ)పనులకు టెండర్ల ద్వారా పిలవాలి.వీటిలో నైపుణ్యము, సాంకేతిక,ఆర్థిక అర్హతలే ప్రామాణికతగా ఉంటాయి.కానీ వీటికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కి సైట్ విజిట్ అనే దాన్ని తెరమీదికి తెచ్చిరామగుండం నుండి నైని ఓపెన్ కాస్ట్ మట్టి తీయుడానికి ముడుపులు ఇచ్చిన వారికి టెండర్ల ను కట్టబెట్టే ప్రయత్నం చేస్తుంది.సైట్ విజిట్ గేట్ పాస్ ద్వారా తనకు నచ్చిన వారికి మట్టి టెండర్లు ఇవ్వడం కంచె చేను మేసిన చందంగా చెప్పక తప్పదు.మట్టి తీసే ఎన్నో అనుభవం వున్న హేమహేమీలకు చెందినవేమిరెడ్డి మహేందర్ రెడ్డి వి.పి.ఆర్ అలాగే ఎం.పి.డి.ఆర్ కంపెనీలు వున్నప్పటికి సైట్ విజిట్ అనే పాస్ ద్వారా ఎలాంటి అనుభవం లేని వారికి మట్టి టెండర్లు ఇవ్వడమేంటి.. ఇందులో వున్న మతలబు ఏంటో అందరికి తెలిసిందే..? సింగరేణి అంటే బంగారు బాతు గుడ్డు అని గతం లో కొందరు కాంగ్రెస్ నాయకులు ఎందుకు అన్నారో ఇప్పుడు అర్థం అవుతుంది. ఒడిస్సా లోని నైని బొగ్గు గని టెండర్ వ్యవహారం విషయంలో తలెత్తిన వివాదం కాంగ్రెస్ లోని గ్రూపులో చిలికి, చిలికి గాలివానై సింగరేణి కార్మికులకు శాపంగా మారింది.సింగరేణి లో ఒక వర్గం వారు చక్రం తిప్పాలని వాటా, ముడుపులు దక్కని మరో వర్గం వారు ఈ స్కాంను లీక్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పై ఎలా కపట ప్రేమను చూపుతుందో అర్థం అవుతుంది.సింగరేణి లో ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరిగితే గెలిచిన సంఘాలు నోరు మెదపటం లేదు..ఇంత భారీ కుంభకోణం జరిగితే బీజేపీ పార్టీ కనీసం ఎందుకు అడగటం లేదో ప్రజలు ఆలోచించాలి..సింగరేణి లోరామగు ఒడం నుండి మణుగూరు వరకు జరిగిన టెండర్ల లో ఎవరెవరికి సైట్ విజిట్ సర్టిఫికెట్ లు ఇచ్చారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి,సింగరేణి చరిత్ర లోనే జరిగిన అతి పెద్ద కుంబకోణం పైన సిబిఐ విచారణ జరిపి దీని వెనుక వున్న సూత్రదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర?స్ పార్టీ డిమాండ్ చేస్తుంది...

## మహిళా సర్పంచులు స్వతంత్రంగా పనిచేయాలి , గ్రామ బడ్జెట్ ను సమర్థంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిలి






**మహబూబ్ నగర్. జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** మహిళా సర్పంచులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, గ్రామ బడ్జెట్?ను పారదర్శకంగా, సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం బండమిదిపల్లి దుర్గాబాయి మహిళాశిశు వికాస కేంద్రము లో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ ల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులకు ఉద్దేశించి అన్నారు.మహమ్మదాబాద్, గండీడ్ , హన్వాడ , మహబూబ్ నగర్ రూరల్ మండలాలకు చెందిన నూతన సర్పంచులకు జనవరి 19 నుంచి 23 వరకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది.సర్పంచుల విధులు, బాధ్యతలపై కలెక్టర్ వివరంగా చర్చిస్తూ, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని గ్రామాల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన పొందాలని సూచించారు.ఈ శిక్షణలో పంచాయతీ రాజ్ చట్టం--1993, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా సర్పంచులకు కల్పించిన అధికారాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అందుకే సర్పంచులకు అందించిన మార్గదర్శక పుస్తకం, నియమావళిని తప్పనిసరిగా చదివి చట్టాలు, నిబంధనలు, విధానాలపై స్పష్టత తెచ్చుకోవాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీలో గ్రామ సభ అత్యంత ముఖ్యమైన వ్యవస్థ అని పేర్కొంటూ, ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహించి ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించాలన్నారు. గ్రామ సభల్లో పేదలు, వికలాంగులు, వృద్ధులు, మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు.గ్రామాభివృద్ధిలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని సర్పంచులకు సూచించారు. పారిశుధ్యం, తాగునీరు, హరితహారం అంశాలతో పాటు ఉపాధి హామీ పథకం కింద పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.ఉపాధి హామీ పథకం కింద గ్రామ సంఘాల భవనాలు (ఫూ భవనాలు), అంగన్?వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు గ్రామంలోని ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత సర్పంచులదేనని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులతో సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ విధానాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని, గ్రామ సభ అనుమతి లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకూడదని కలెక్టర్ హెచ్చరించారు. మహిళా సర్పంచులు ధైర్యంగా, స్వతంత్రంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని, బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా చేసి ఆదాయం--వ్యయాల మధ్య సమతుల్యత పాటించాలని సూచించారు.ప్రతి సర్పంచ్ తమ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి పి ఓ వెంకట రెడ్డి, ట్రైనీ డి పి ఓ నిఖిల, డి ఎల్ పి ఓ రామ్ మోహన్, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## థాయ్ బజార్ డబ్బులు చెల్లించిన ఎస?ర్ రమేష్

-బకాయిలు లేవు నో డ్యూ సర్టిఫికెట్ ఇస్తాము..

-మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ శేఖర్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, 2023-2024-25 తైబజార్ కు సంబంధించిన బకాయి డబ్బులు 1,63 వేల 350 రూపాయలను ఎస?ర్ రమేష్ ఆర్మూర్ మున్సిపల్ ఆర్వో ఉమాదేవి, సీనియర్ అసిస్టెంట్ శేఖర్లకు చెల్లించారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ శేఖర్ మాట్లాడుతూ 2023-2024 సంవత్సరంకు సంబంధించిన 25 లక్షల 30వేలు,2024-2025 మూడు నెలల కు సంబంధించిన 5 లక్షల 83 వేల 350 తైబజార్ కు సంబంధించిన డబ్బులు కాగా బకాయి డబ్బులు 1,63,350 బుధవారం ఎస్ ఆర్ రమేష్ చెల్లించారని, మున్సిపల్ నుండి నోడ్యూ సర్టిఫికెట్ ఇచ్చామన్నారు. మున్సిపాలిటీకి ఎస్ ఆర్ రమేష్ ఎలాంటి బకాయిలు లేవని అన్నారు.

## అతివేగం-ప్రమాదకరం



-జీవించి ఉంటే ఏదైనా సాధించవచ్చు..

-మత్తు పదార్థాలపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు..

-ఇన్చార్జి మంత్రి సీతక్క..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ పట్టణం అంగడి బజార్ వద్ద పంచాయతీరాజ్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పట్టణంలో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు టియుఎఫ్ ఐడిసి నిధులు 19 కోట్ల 62 లక్షలతో శంకుస్థాపన చేశారు. రోడ్డు భద్రత కోసం తెలంగాణ పోలీసులు నిర్వహిస్తున్న ఏ రైట్ -ఏ లైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని, బ్రతికి ఉంటే ఏదైనా సాధించవచ్చని ఇంచార్జ్ మంత్రి సీతక్క అవగాహన కల్పించి హెల్మెట్లను అందజేశారు. తెలంగాణ పోలీసులు మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపుతున్నారని పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, సబ్ కలెక్టర్ అభి గ్యాన్ మాల్వియా,తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఏసీపి వెంకటేశ్వర్ రెడ్డి, సిఐ సత్యనారాయణ గౌడ్, ఎస? రంజిత్, విలేకరులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి

చేనేత రుణమాఫీని వెంటనే అమలు చేయాలి.....

చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డిమాండ్....

**ఆత్మకూర్ ఎం జనవరి 21.(అఖండభూమి న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన చేనేత రుణ మాఫీని అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి, చేనేత రుణమాఫీని మున్సిపల్ ఎన్నికలకు ముందే చేనేత కార్మికుల ఖాతాలలో నగదు జమ చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట నర్సు డిమాండ్ చేశారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని రాఘవపురం గ్రామంలో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత రుణమాఫీని ప్రకటించి రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వం అమలు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా అర్థం అవుతుందని చెప్పారు. చేనేత కార్మికులు చేసిన అనేక ఉద్యమాల ఫలితంగానే ప్రభుత్వం 33 కోట్ల రూపాయలను విడుదల చేసిందని గుర్తు



చేశారు. జిల్లా చేనేత అధికారులు చేనేత రుణమాఫీకి సంబంధించిన వ్యవహారంపై అధికారులు చేసిన ప్రకటనను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. మున్సిపల్ ఎన్నికలకు ముందే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత పంచాయతీ ఎన్నికల నిబంధనలు అడ్డు రావడంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో జాప్యం జరిగిందని తెలిపారు. అనంతరం చేనేత రుణమాఫీ అమలు కాక పోవడం, పూర్తి నిధులు విడుదల చేస్తేనే రుణమాఫీ అమలు అవుతుందని అధికారులు ప్రకటించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు ఆందోళన బాటపట్టి భూదాన్ పోచంపల్లి లాంటి ప్రాంతాలలో కార్మికులు దీక్షలు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. చేనేత కార్మికుల పోరాటాలకు దిగివచ్చిన ప్రభుత్వం 16, 27కోట్ల రూపాయలను విడుదల చేస్తూ జీవో ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నేటి వరకు చేనేత రుణమాఫీ అమలు కాకపోవడం బాధాకరమని అన్నారు. బ్యాంక్ అధికారులు రుణాలు చెల్లించాలని చేనేతకార్మికులను వేధిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయితే మళ్ళీ జాప్యం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. వెంటనే చేనేత రుణమాఫీకి సంబంధించిన నిధులను కార్మికుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కార్యదర్శి ముషం సత్యనారాయణ, చేనేత కార్మిక సంఘం నాయకులు శ్రీనివాస్, చింతకింది సోమరాజు, ముషం స్వామి, వెంకటయ్య, కూరపాటి బిక్షపతి, ఎలగందుల అంబదాస్, గుండు ఆనంద్, ముషం కవిత, తదితరులు పాల్గొన్నారు....

# ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణపై చేతులెత్తేసిన కాంగ్రెస్ సర్కార్..?

నిధుల కొరతతో కుప్పకూలుతున్న వైద్య సేవలు

**మహబూబ్ నగర్. జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్?నగర్ జిల్లా -- దేవరకద్ర నియోజవర్గం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ విషయంలో పూర్తిగా విఫలమైందని బీఆర్?ఎస్? నాయకులు బసిరెడ్డి సంతోష్?రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీల వరకు పాలమూరు జిల్లాలో అధికార పార్టీ కాంగ్రెస్ నేతలే ఉన్నప్పటికీ, ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితిపై ఎలాంటి శ్రద్ధ లేదని మండిపడ్డారు. ప్రజా పాలనలో భాగంగా పేదలకు మేలు చేయాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులపై నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆరోపించారు. పేరుకే ఆరోగ్య శాఖ మంత్రి ఉన్నారని, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్?చార్జి మంత్రిగా వ్యవహరిస్తూ ప్రచారాలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. ప్రమాదం జరిగితే అక్కడికి వెళ్లి రీల్స్ చేసి సోషల్ మీడియాలో పెట్టే నేతలు, ఒక్కసారైనా ప్రభుత్వ ఆసుపత్రుల స్థితిగతులను పరిశీలించాలన్నారు. చిన్నచింతకుంట మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి గత రెండు సంవత్సరాలుగా నిర్వహణ నిధులే లేని దుస్థితి నెలకొందని తెలిపారు. పేదలకు ఉపయోగపడే ఆసుపత్రులకు నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. 100 పడకల ఆసుపత్రులకు శంకుస్థాపనలు, పనులు మొదలయ్యాయని చెబుతున్న ఎమ్మెల్యేలకు, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ నిధులు ఇవ్వాల్సిన అవసరం రెండేళ్లుగా గుర్తుకు రాలేదా? అని దేవరకద్ర ఎమ్మెల్యేను ప్రశ్నించారు. వైద్యులు తమ జీతాల నుంచే ఖర్చులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని, పేదల ఆరోగ్యంపై ఈ స్థాయి నిర్లక్ష్యం ఎందుకని నిలదీశారు. కార్పొరేట్ ఆసుపత్రుల పట్ల ప్రభుత్వం మక్కువ చూపుతోందా? అని సందేహం వ్యక్తం చేశారు.అంబులెన్స్ డ్రైవర్లు, ల్యాబ్ టెక్నీషియన్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఆసుపత్రుల్లో ఫ్యాన్లు, వాటర్ సప్లై వంటి మౌలిక వసతులు కూడా నిర్వహణ లోపంతో పనిచేయడం లేదని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, ఆసుపత్రుల నిర్వహణపై ఒక్కసారైనా సమీక్ష సమావేశాలు నిర్వహించారా? అని ప్రశ్నించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో శానిటైజేషన్?కు కూడా నిధులు కేటాయించకపోతే, రోగుల భద్రత ఎక్కడిదని ప్రశ్నిస్తూ, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని





వెంటనే నిర్వహణ నిధులు విడుదల చేయాలని బసిరెడ్డి సంతోష్?రెడ్డి డిమాండ్ చేశారు.

# మీరు బెదిరిస్తే భయపడేది లేదు అంటూనా గోవిందు..??

చేతనైతే అభివృద్ధి చేసి చూపించు ...? ఎమ్మెల్యే?

స్థాయి మీరీ మాట్లాడితే ఊరుకునేది

లేదు అంటున్న గోవింద్...?

సోషల్ మీడియాలో విమర్శలు పుట్టిస్తూ మా

నాయకుల్ని తక్కువ చేసి మాట్లాడితే

సహించేది లేదు?

ప్రెస్ మీట్ మాటలతోనే వేడెక్కిన

ఎరగొండపాలెం నియోజకవర్గ

టిడిపి ? వైసిపి? పార్టీ వారు తగ్గేదే

లేదంటున్న నాయకులు

ఒకళ్ళ తర్వాత ఒకళ్ళు ప్రెస్ మీట్ పెడుతున్న

నియోజకవర్గ నాయకులు

**పుల్లల చెరువు జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో రాజకీయ వారు మాటల పోరాటంతో సాగుతుంది? ఆదివారం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ ని ఐదు మండలాల టిడిపి అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు విమర్శించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ స్థానిక వైఎస?ర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐదు మండలాల అధ్యక్షులతో సీనియర్ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.? ఈ ప్రెస్ మీట్ పుల్లల చెరువు మండలానికి చెందిన టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందు పై వైసీపీ నేతలు అధ్యక్షులు విమర్శల పోరాటం జరిపారు.? ఈ ఘటనపై బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలోని పుల్లల చెరువు మండలం టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందు మాట్లాడుతూ ఆదివారం జరిగిన ప్రెస్ మీట్ లో స్థాయిని గురించి మాట్లాడానని ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ అన్ని మండలాల వైసిపి నాయకులతో మా మీద విమర్శలకు ప్రెస్ మీట్ పెట్టించారు.. అసలు స్థాయి గురించి మాట్లాడాలంటే మీరు ఎప్పుడైతే మా నాయకులని నారా చంద్రబాబునాయుడు ని, నారా లోకేష్ ని, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ని, గూడూరి ఎరీక్షన్ బాబునీ,మీరు వారి స్థాయిని తగ్గించి మాట్లాడారు. మీ స్థాయి అది కాదు కాబట్టి నేను ఇక్కడ స్థాయి గురించి మాట్లాడేది ? మీరు మర్యాద ఇస్తే మేము మర్యాద ఇస్తాము? మీరు మర్యాద ఇవ్వకపోతే మేము మర్యాద ఇవ్వము ? అంటూ ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్కు సవాల్ విసిరారు. అలాగే నేను తప్పు మాట్లాడాను అంటున్నారు. ఏం తప్పు మాట్లాడాను మీరు అబద్ధపు మాటలు మాట్లాడితేనే కదా నేను ఇక్కడ నిజాలు మాట్లాడాను మీరు నోరు అదుపులో పెట్టుకుంటే మేము మాట్లాడటం మనుకుంటాము ? లేదంటే ఊరుకునేది లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ? లేస్తే దమ్ము దమ్మని మాట్లాడుతున్నారు ఏం దమ్ము మీది మదము ముందు మీ దమ్ము ఎంత ! ఏంటి మీ దమ్ము అసలకి దొంగ సారాయి డబ్బుతో గెలిచినటువంటి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జైలుకి వెళ్లి కలిసి వచ్చావు అక్కడ మీరేం మాట్లాడుకున్నారు అన్ని తెలుసు త్వరలోనే మీ గుట్టు మప్రభుత్వం బయట పెడతాము! అప్పుడు చూద్దాం మీ దమ్ము




ఎంతో అంటూ వైసిపి నాయకులపై ఉగ్రోషం వ్యక్తం చేశారు.. వాళ్ళని వీళ్ళని కలవడం కాదు త్వరలోనే నీ బండారం కూడా మా ప్రభుత్వం బయటపడుతుంది అప్పుడు నువ్వు కూడా జైల్లో ఊసలు లెక్క పెడుతూ కూర్చుంటావు అప్పుడు కనపడుతుంది మీ దమ్ము ఎంతో! అంటూ మండిపడ్డారు... అసలు ఇక్కడ నువ్వు నిజాయితీగా ఎమ్మెల్యేగా గెలిచావ దొంగ మద్యం డబ్బుతో గెలిచావు అదే ఆ దొంగ మద్యం డబ్బు గాని లేకపోతే ఇక్కడ నీ పేరు తలుచుకునే నాథుడు కూడా ఉండేవారు కాదు ఎమ్మెల్యేగా గెలిచిన నువ్వు అసెంబ్లీకి వెళ్లకుండా ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అంటూ దొంగ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నావు: అసలైన అభివృద్ధి చేస్తున్న మా నాయకుడైన గూడూరీ ఎరీక్షన్ బాబు ని విమర్శించే హక్కు నీకు లేదు అంటూ మండిపడ్డారు... అసలు నీకు చేతనైతే అసెంబ్లీకి వెళ్ళు ప్రజలకు మంచి చెయ్యి అంతేకానీ ఇలా నాయకులందరినీ పోగేసి వారికి లేనిపోని మాటలు చెప్పి మాపై విమర్శలకు దూకేలా చేయమాకు? నీకు గాని సరైన దమ్ము ధైర్యం ఉంటే అసెంబ్లీకి వెళ్ళు ప్రజలకు మంచి చెయ్ ఎర్రగొండపాలెం నియోజకవర్గంనీ అభివృద్ధికి తీసుకురా అంటూ ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ పై టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందు మాటలతోటాలు పేల్చారు... మా పార్టీలో వర్గాలు పడ్డాయని అంటున్నారు మా పార్టీ నాయకులతో కలిసి అభివృద్ధి చేసుకుంటూ పోతున్నాము నియోజకవర్గ మీద మండలాల నాయకులు ఇంకొక చోట ఒక్క పదవికి ఇద్దరు పోటీ పడతారు అది పెద్ద బ్రహ్మహిద్యమేమి కాదు మీ పార్టీలో ఉంది వర్గాలు పడి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండలానికి చెందిన ఒక సీనియర్ వైఎస?ర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన కాంచి జెండా పట్టుకుని ఉండ ఓ నాయకుడిని ఇప్పుడు మీ పక్కకి కూడా రానివ్వట్లేదు అసలు వారికి ఇచ్చే మర్యాద కూడా ఇవ్వట్లేదు అది కాదు వర్గ పోరాటం అంటే ఆ నాయకుడు ఏం తప్పు చేశాడని నీ పక్కకి కూడా రానివ్వట్లేదు నిజాలు మాట్లాడితే నాయకుల తప్ప ? ముందు మీ పార్టీని సరిచేసుకోండి ఆ తర్వాత మాకు నీతులు చెబుతురు గాని.; ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఒక కమ్యూనిటీగా పార్టీని సక్రమంగా నడపాల్సినటువంటి మీరు అది చేతకాక మా పార్టీ మీనికి మా నాయకుడి మీదకి నాయకులని ఉసికొలుపుతావా ముందు మీరు పార్టీని జాగ్రత్తగా నడపండి అంటూ వైసిపి నాయకులకి సవాల్ విసిరారు. .. అలాగే ఒక బీసీ నాయకుడిని కూడా నువ్వు దూరం పెట్టావు జిల్లా చైర్మన్గా చేసినటువంటి బీసీ నాయకుడు ఈరోజు ఏమయ్యాడు అది కాదా గ్రూపులో పోరాటం అంటే ఈరోజు ఏమయ్యారు ఆ సీనియర్ నాయకులు ఎటుపోయారు. ఇలాంటివి చాలా నువ్వు చేసినటువంటి అరాచకాలన్నీ నా దగ్గర చాలా ఉన్నాయి త్వరలోనే బయట పెడతాము అప్పుడు చూపిద్దువు గాని అప్పుడు కనపడతాయి నీ దమ్ము ధైర్యం ఏంటో తెలుసాఇ లేనిపోని మాటలతో మండల నాయకులని సీనియర్ నాయకులని వైసీపీ నేతలని టిడిపి నాయకుల మీదకి ఉసి కుల్పీ మా మీదకి విమర్శల పోరాటానికి పంపిస్తే ఊరుకునేది లేదు వాళ్ళు ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నానుఅని చెప్పారు... నీకు ఓట్లేసి గెలిపించిన వైసిపి నాయకులను పట్టించుకోవటం లేదు అలాంటి నువ్వు ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధికి తీసుకు వస్తావా పార్టీ పుట్టిన కానుంచి జెండా పట్టుకొని మీ పార్టీని నమ్ముకొని ఉన్న నాయకులకే నువ్వు న్యాయం చేయలేకపోయావు అలాంటి నువ్వు అభివృద్ధి చేస్తావంటే ప్రజలకి ఎట్లా నమ్మకం కలుగుతుంది.. మీ నాయకులు మీరు చేసినటువంటి అన్యాయాలు మోసలు మా నాయకుడు మాకు ఎప్పుడూ చేయలేదు అలాంటి మాకు ఎందుకు పడతాయి వర్గ పోరాటాలు అంటూ వైసీపీ నాయకుల మీద మండిపడ్డారు... అడ్డు అదుపు లేకుండా ఇలాంటి దొంగ మాటలతో ప్రెస్ మీట్ లు పెడితే ఊరుకునేది లేదు అంటూ గట్టిగా విమర్శించారు.. సంక్రాంతిల సంబరాలు ఎద్దులు బల ప్రదర్శన పోటీలు పెట్టారన్నారు. నీ సొంత డబ్బుతో పెట్టావా ఏ ఏ నాయకులు దగ్గర ఎంత అంత తీసుకున్నావో నా దగ్గర అంతా లెక్క ఉంది . ఆ డబ్బులో నువ్వు ఎంత సైడ్ చేశావో కూడా నా దగ్గర లెక్క ఉంది మీ పార్టీ నాయకులకు తెలియట్ల నాయకుల డబ్బు చూసుకుంటున్న ఒక ఎమ్మెల్యేవీ నువు కళ్ళు మూసుకొని ఎమ్మెల్యే గారు అడిగారు మండల నాయకులు మనము డబ్బు ఇవ్వాలా అంటూ వాళ్ళు దోచుకున్న డబ్బు అంతా తీసుకొచ్చి నీ చేతిలో పెడుతున్నారు.... నువ్వు ముసుకు సాటున ఉండి ఆ డబ్బంతా ఏం చేస్తున్నావు నాకు తెలియదా అంటూ విమర్శించారు ... నీ ముసుకు సాటు గుట్టు బయటపెట్టిన రోజు నీ దగ్గర ఒక్క నాయకుడు కూడా ఉన్నాడు. అలాగే ఐదు మండలాల నాయకులు నా దగ్గర మాట్లాడ్డానికి స్థాయి లేదంటున్నారు. నేను డబ్బు ఇచ్చి పదవి తెచ్చుకున్నాను అంటున్నారు. మీలాగా అవినీతికి పాలు పడ్డ సొమ్ముతో దొంగ సారా అమ్మిన డబ్బుతో ఇక్కడ పదవి సంపాదిలా మా నాన్న కానుంచి వస్తున్నా పదవిని నిలబెట్టుకుంటూ వస్తున్నాము. నేను మండల తెలుగు యువత అధ్యక్షుడిగా చేశాను పుల్లల చెరువు మండలం ఐటివరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడిగా చేశాను అలాగే ఇప్పుడు ఎంపీటీసీలు అందరూ కలిసి ఎన్నుకున్న మండల నాయకుడిగా చేస్తున్నాను అలాంటి నన్ను డబ్బులు ఇచ్చి పదవి కొన్నాను అంటున్నారు. అసలు నేను మాట్లాడిన మాటలకి సమాధానం చెప్పేది దమ్ము మీకు లేక ఐదు మండలాల నాయకులని నా మీదికి ఉసికొలుపుతావా ఇది నీకు న్యాయమేనా అంటూ గోవిందు విమర్శించారు.. మీరు మండలాల నాయకులను తెచ్చుకొని బెదిరిస్తే భయపడతామని అనుకో మాకు ఇలాంటి చిల్లర బెదిరింపులకు భయపడే స్థాయి నాది కాదు.. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిది అని గోవిందు గట్టి వార్నింగ్ ఇచ్చారు... ఎమ్మెల్యే పదవి పోతే నీ నివాసానికి వెళ్లిపోవాలనిపిస్తుంది కానీ నిన్ను లోకల్ ఎక్కడికి పోవాల్సిన అవసరం లేదు ఇలాంటి చిల్లర చిల్లర బెదిరింపులకు భయపడే స్థితిలో నేను లేను నువ్వు అబద్ధపు మాటలు మాట్లాడినంత సేపు నేను నిజాలు మాట్లాడతాను మీరు సోషల్ మీడియాలో రెచ్చిపోతే మా పార్టీ అభివృద్ధి చేయటంలో రెచ్చిపోతుంది. సోషల్ మీడియా ఉంది కదా అని ఎట్లా పడితే అట్లా మాట్లాడితే ఊరుకునేది లేదు అంటే గోవింద మండిపడ్డారు...

# అత్యధిక నిధులు తీసుకొచ్చి జిల్లాను అభివృద్ధి చేస్తా

-ఉపాధి హామీ పనులను కేంద్ర ప్రభుత్వం 100 రోజులు కొనసాగించాలి..

-వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఇన్చార్జి మంత్రి సీతక్క.

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లాకు అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని పంచాయతీరాజ్ శాఖ, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. పట్టణంలోని అంగడి బజార్ వద్ద 36 వార్డులకు టియుఎఫ్ ఐడిసి నిధులు 19 కోట్ల 62 లక్షలతో సీసీ డ్రైన్, సీసీ రోడ్డు, బిటి రోడ్డు, సెంట్రల్ లైటింగ్, వైకుంఠధామాలు, బ్రిడ్జ్, అమృత్ నిధులు 43 కోట్లతో మిషన్ భగీరథ అమృత్ 2.0 అభివృద్ధి పనులకు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తో కలిసి సీతక్క




శంకుస్థాపన చేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, అభివృద్ధికి కోసం కేంద్రం నుండి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నిధులు తీసుకొస్తే, తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం నిధులు తీసుకొచ్చేవారు ఒకరన్నారని అన్నారు. ఉపాధి హామీ 100 రోజుల పనిని కేంద్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. సమ్మక్క సారలమ్మ జాతర పనులు వేగంగా జరుగుతున్నాయని, నాలుగు రోజుల పాటు జాతర జరుగుతుందని అన్నారు. నీ జాతరకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు, పుష్కర స్నానాల కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటినుండే ద్యాముల అభివృద్ధి చేసేందుకు సన్నద్ధమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సమస్త చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, సిఐ సత్యనారాయణ గౌడ్, ఎస్సై రంజిత్ కుమార్, ట్రాఫిక్ ఎస? రఘుపతి, కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలరాముని ప్రాణ ప్రతిష్ట ద్వితీయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**మహబూబ్ నగర్. జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ నగరం గడియారం చౌరస్తా వద్ద హైందవ శక్తి సేవా సంస్థ--పాలమూరు ఆధ్వర్యంలో నిర్వహించనున్న అయోధ్య బాలరాముని ప్రాణ ప్రతిష్ట ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వాహకులు మహబూబ్?నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సందర్భంగా నిర్వాహకులు కార్యక్రమ వివరాలను ఆయనకు తెలియజేశారు. నగరంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న ఈ వార్షికోత్సవానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హైందవ శక్తి సేవా సంస్థ ప్రతినిధులు రామకృష్ణ, శ్రీనివాస్, రమేష్, శివకుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోటలో బస్తీ దవాఖాన ప్రారంభం

సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**మహబూబ్ నగర్. జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజలకు చేరువగా మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం మానసిక వికలాంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్?హెచ్?సీ (చీఎజ) సెంటర్?ను పరిశీలించిన ఎమ్మెల్యే, అక్కడి చిన్నారులతో ఆత్మీయంగా సంభాషించి వారి ఆరోగ్యం, సంరక్షణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాల్లో పేదలు,






మధ్యతరగతి ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించడంలో బస్తీ దవాఖానలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తోందని తెలిపారు. మానసిక వికలాంగుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పట్టణ అభివృద్ధిలో మౌలిక వసతులు కీలకమని, రోడ్ల నిర్మాణంతో ప్రజల ప్రయాణ సౌకర్యం మెరుగవుతుందని చెప్పారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బలం వున్న చోట బలంగా పోటీ చేస్తుంది

జనసేన పార్టీ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 21 (అఖండ భూమి న్యూస్):** రానున్న మున్సిపల్ ఎన్నికల లక్ష్యంగా జనసేన పార్టీ బాన్సువాడ మున్సిపాలిటీలో పోటీ చేయనున్నది. జనసేనఅధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆశయ సిద్ధాంతాలను ప్రజల్లో తీసుకెళ్లడంలోనూ, ప్రజా సమస్యల పై రాజీలేని పోరాటం చేస్తూ, జనసేన పార్టీ బలం వున్న చోట బలంగా పోటీ చేస్తుంది.బలం లేని చోట భవిష్యత్తు కోసం పని చేస్తుంది అన్ని,ఈ సందర్భంగా బాన్సువాడ మున్సిపల్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నియోజకవర్గ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ అన్నారు బుధవారం నాడుబాన్సువాడ నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల యువకులు జనసేన పార్టీలో చేరారు యువకులకు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ పార్టీ పండుగ కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం పిఓసి నెంబర్ రవీందర్ చౌహన్, పాలేరు నియోజకవర్గం ౯ాజ ఎవఎ-ఎవతీ అజయ్ కృష్ణ, మరియు బాన్సువాడ నియోజకవర్గ నాయకులు జంగం సాయికృష్ణ (పింటూ) జనసైనికులు గౌతమ్,మహేష్, మంగ్రామ్, మహేందర్, శివకుమార్, ఆకాష్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం కావాలి

ఉగాది నాటికి 14 వేల ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు, జనవరి,21 (అఖండ భూమి న్యూస్) :** జిల్లాలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం కావాలని, ఉగాది నాటికి 14 వేల ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజన్ లో ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి తో కలిసి మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, ఏజెన్సీ లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటి నిర్మాణాల లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఉగాది నాటికి మొత్తం 14,400 గృహ నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్--1), ౯ామీణ్--2తో పాటు ఇప్పటికే ప్రారంభమైన అన్ని గృహ నిర్మాణాలను మార్చి నెలాఖరు నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా, ఏజెన్సీలతో సమన్వయం చేసుకుని పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి ప్రోత్సాహం, అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం ప్రతి దశకు సంబంధించిన నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నదని, ఆ సమాచారాన్ని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి ప్రజల నుండి పాజిటివ్ గా ఫీడ్?బ్యాక్ రావాలన్నారు. అలాగే గృహ నిర్మాణాలకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం పొదుపు సంఘాల ద్వారా రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి నిర్మాణం ఏ దశలో ఉందో క్షేత్రస్థాయిలో పరిశీలించి, వేగవంతమైన పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇంటి నిర్మాణాల్లో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, క్వాలిటీ తనిఖీలు నిర్వహించి మంచి ప్రమాణాలతో గృహాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని





శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన గడువులోపు గృహ నిర్మాణాల లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ... గృహ నిర్మాణాల పురోగతిని రాష్ట్ర స్థాయిలో ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తూ క్షుణ్ణంగా పర్యవేక్షణ జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో కూడా గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కడా ఆలస్యం లేకుండా పనులు ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటినుండి క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణాలను నిరంతరం పరిశీలించి, పెండింగ్?లో ఉన్న ఇళ్లను గరిష్టంగా రెండు నెలల లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆదోని రూరల్, ఆదోని అర్బన్ పరిధిలో పెండింగ్?లో ఉన్న సుమారు 2,000 గృహ నిర్మాణాలను ప్రాధాన్యతగా భావించి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరించడంతో పాటు, నిర్మాణ సామగ్రి సరఫరా, నిధుల విడుదల, సాంకేతిక సహకారం వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆదోని డివిజన్ లో ఉన్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లు, కన్స్ట్రక్షన్ ఏజెన్సీలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో సమీక్షించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ చిరంజీవి , ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, ఎంపిడిఓ లు, హౌసింగ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కన్స్ట్రక్షన్ ఏజెన్సీ ల ప్రతి నిధులు పాల్గొన్నారు.